# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 94 పేజిలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం- 06 - ఏప్రిల్ - 2025


### సెలెక్షన్ కమిటీ సమావేశానికి

## కేసీఆర్ గైర్హాజరు




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న సమాచార సెలక్షన్ కమిటీ సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గైర్హాజరయ్యారు.

ఆ మూడు కమిషన్‌ల భర్తీ కోసం కసరత్తు మొదలుపెట్టింది.


తెలంగాణలో హెచ్ఆర్సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌లు అత్యంత కీలకమైన కమిషన్‌లు.

హైదరాబాద్, ఏప్రిల్ 5: హెచ్ఆర్సీ, లోకాయుక్త, సమాచార కమిషన్ సెలెక్షన్ కమిటీ శనివారం సమావేశమైంది. మిగతా..2లో

### కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై

# రేవంత్ రెడ్డి సమీక్ష

- ఏఐ వీడియోలు సృష్టించడాన్ని తీవ్రంగా పరిగణించిన రేవంత్ రెడ్డి
- దీనిపై విచారణకు ఆదేశించేలా కోర్టును కోరాలని అధికారులకు దిశానిర్దేశం
- 25 ఏళ్లలో ఎన్నో ప్రాజెక్టులు నిర్మించినా పర్యావరణ వివాదం రాలేదన్న అధికారులు




హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఇక్కడి 400 ఎకరాల భూముల్లో చెట్లను నరికివేయడంతో వన్యప్రాణులు చెల్లాచెదుర య్యాయంటూ కొందరు కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) వీడియోలు సృష్టించడాన్ని మిగతా..2లో

### ఎంఐఎం కోటలు

## బద్దలు కొడతాం




అని రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నాయని ఆరోపించారు.

ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కొడతామని స్పష్టం

హైదరాబాద్, ఏప్రిల్ 5: హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు తమదే అని రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో కిషన్ రెడ్డి మాట్లాడుతూ... తమకు సంఖ్యా బలం లేదని అందరూ అంటున్నారని.. కానీ అభివృద్ధిని కాంక్షించే వారు బీజేపీకే ఓటు వేయబోతున్నారని చెప్పారు. మిగతా..2లో

### పోటాపోటీ నినాదాలు..

# పిఠాపురంలో మరోసారి ఉద్రిక్తత

- ★పిఠాపురంలో ఎమ్మెల్సీ నాగబాబు పర్యటన సందర్భంగా టెన్షన్ వాతావరణం నెలకొంది.
- ★టీడీపీ, జనసేన కార్యకర్తల పోటాపోటీ నినాదాలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది.
- ★టీడీపీ, జనసేన కార్యకర్తలు పోటాపోటీ బల ప్రదర్శనతో వాతావరణం వేడెక్కింది.
- ★అందరితో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జనసేన పార్టీ నేతలు వెల్లడించారు.




కాకినాడ, ఏప్రిల్ 5: పిఠాపురంలో మరోసారి ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పిఠాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు పర్యటనలో టీడీపీ, జనసేన కార్యకర్తలు పోటాపోటీ బల ప్రదర్శనతో వాతావరణం వేడెక్కింది. ఎమ్మెల్సీ నాగబాబు పర్యటనను మిగతా..2లో

### మోదీ పాలనకు ఇదే నిదర్శనం..

## వక్ఫ్ బిల్లుపై పురంధేశ్వరి కీలక వ్యాఖ్యలు

- మోదీ సారథ్యంలో ఎన్డీఏ కూటమి అసాధ్యాలను సుసాధ్యం చేసిందని
- వారి క్షేమం కోసం కృషి చేసిన ఘనత మోదీ ప్రభుత్వానిదేనని పురంధేశ్వరి ఉద్ఘాటించారు.
- వక్ఫ్ సవరణ చట్టం బిల్లును కూడా లోక్‌సభ, రాజ్యసభల్లో ఆమోదించారని



విజయవాడ: భారతదేశంలో అనేక విప్లవాత్మకమైన మార్పులను మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ తీసుకు వచ్చారని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు. ముప్పై ఏళ్లుగా ఆయన మంత్రిగా పని చేస్తూ ప్రజలకు సేవలు అందించారని అన్నారు. ఇప్పుడు ఉన్న పీడీఎస్ వ్యవస్థను జగజ్జీవన్ రామ్ ప్రారంభించారని గుర్తుచేశారు. ఇవాళ(శనివారం) బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాజీ ఉప ప్రధాని జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నేతలు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, మిగతా..2లో

### నాగార్జునసాగర్‌కు రూ.25 కోట్లు

# మంజూరు





- నాగార్జునసాగర్ ప్రాంతానికి పర్యాటక కళ
- బౌద్ధ ఉద్యానాలు, బౌద్ధ చిహ్నాల కట్టడాలు, రెస్టారెంట్లతో పెరగనున్న పర్యాటక ఆదాయం
- కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.25 కోట్లు మంజూరయ్యేలా చొరవ చూపింది.
- నాగార్జునసాగర్ అభివృద్ధి చెందితే సమీపంలోని మాచర్ల రూపురేఖలు సైతం మారిపోతాయి

అమరావతి : నాగార్జునసాగర్ గత ఐదు సంవత్సరాలలో పర్యాటకంగా వెనకబడింది. వైఎస్సార్సీపీ మిగతా..2లో

### ఈ నెల 7, 8 తేదీల్లో పలు జిల్లాల్లో

## వర్షాలు కురుస్తాయన్న వాతావరణ కేంద్రం




- ద్రోణి ప్రభావంతో తెలంగాణలో కురుస్తున్న వర్షాలు
- ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరిక

### కష్టమైనా ఇష్టంగా పని చేస్తున్నా

# అన్నీ పరిష్కరిస్తాం

## "అమరావతి నిర్మాణం జరగాలి, పోలవరం కట్టాలి.

- ముప్పాళ్లలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన
- జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్న సీఎం
- మొట్టమొదట దీపం పథకం తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశమని
- "జన్మభూమి పిలుస్తుంది రావాలంటే ఎన్నో కార్యక్రమాలు
- గ్రామానికి కావాల్సిన అవసరాలు తీర్చే బాధ్యత నాది.
- పీ-4 ద్వారా మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చంద్రబాబు వెల్లడించారు.




అమరావతి : జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నామని తెలిపారు. ఇవాళ్టి రోజుల్లో సెల్‌ఫోన్ అందరికీ అత్యవసర వస్తువుగా మారిందన్నారు. మహిళల కోసం డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చామని గుర్తు చేశారు. మొట్టమొదట దీపం పథకం తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశమని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్లలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకుముందు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి చంద్రబాబు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలతో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా ముప్పాళ్లలో వెంకట్రావమ్మ ఇంటికి ముఖ్యమంత్రి వెళ్లారు. వారి కుటుంబసభ్యుల వివరాలు తెలుసుకున్నారు. ఆలోచన విధానంలో మార్పు రావాలని సీఎం పేర్కొన్నారు. జీవన ప్రమాణాలు మెరుగుపరచాలన్నారు. జన్మభూమి పిలుపు ఇచ్చినప్పుడు అందరూ స్పందించారని గుర్తు చేశారు. మిగతా..2లో

## పోటాపోటీ నినాదాలు..
# పిఠాపురంలో మరోసారి ఉద్రిక్తత

మొదటి పేజీ తరువాయి

టీడీపీ కార్యకర్తలు అడుగడుగునా అడ్డుకుంటున్నారు. కుమారపురంలో సీసీ రోడ్లు ప్రారంభోత్సవ కార్యక్రమానికి నాగబాబు వెళ్లగా.. టీడీపీ కార్యకర్తలు జైవర్మ, జై టీడీపీ అంటూ నినాదాలు చేశారు. దానికి ప్రతిగా జై జనసేన, జై పవన్ కళ్యాణ్ అంటూ జనసేన కార్యకర్తలు ప్రతి నినాదాలు చేశారు. అంతేకాకుండా ఒకరునొకరు నెట్టుకున్న పరిస్థితి. అయితే నాగబాబు చేస్తున్న ప్రారంభోత్సవాలకు టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్మకు ఆహ్వానం లేకపోవడంతో ఈ రగడ చెలరేగినట్లు తెలుస్తోంది. గడిచిన రెండు రోజులుగా కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో జనసేన, టీడీపీ పార్టీలు పోటాపోటీగా నినాదాలు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్సీగా నాగబాబు పదవీ బాధ్యతలు చేపట్టాక నిన్న (శుక్రవారం) తొలిసారి పిఠాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ హోదాలో పర్యటించారు. అందులో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో కార్యక్రమానికి హాజరైన టీడీపీ కార్యకర్తలు జై వర్మ అంటూ నినాదాలు చేశారు. దీంతో అక్కడే ఉన్న జనసేన కార్యకర్తలందరూ జై పవన్ అంటూ నినాదాలు చేశారు. ఇరుపార్టీలు తమ నేత గురించి పొగుడుతూ నినాదాలు చేయడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. అయితే రెండో రోజు పర్యటనలో భాగంగా ఈరోజు పిఠాపురంలో సీసీ రోడ్ల శంకుస్థాపనకు భారీ బందోబస్తుతో నాగాబాబు రాగా.. అదే సమయంలో అక్కడే ఉన్న జనసేన కార్యకర్తలు, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు ఇరువురు కూడా నినాదాలు చేశారు. జై వర్మ అంటూ టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేయగా.. జై పవన్ అంటూ జనసేన కార్యకర్తలు పోటాపోటీగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో జనసేన కార్యకర్తలు కొందరు టీడీపీ శ్రేణుల దగ్గరగా వచ్చి నినాదాలు చేయడంతో ఇరు వర్గాల మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఎమ్మెల్సీగా నాగబాబు పిఠాపురంలో వచ్చిన సందర్భంలో టీడీపీ ఇన్‌చార్జ్ వర్మను ఆహ్వానించలేదని టీడీపీ శ్రేణులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు.అంతేకాకుండా ఇటీవల జరిగిన జనసేన ప్లీనరీ సమావేశంలో నాగబాబు చేసిన వ్యాఖ్యలు కొంత కలకలం సృష్టించాయి. పిఠాపురంలో పవన్ గెలుపుకు తానే కారణమని ఎవరైనా అనుకుంటే వారి ఖర్మ అంటూ నాగబాబు చేసిన వ్యాఖ్యలు అప్పట్లో పెను దుమారాన్ని రేపాయి. అయితే పిఠాపురం కార్యక్రమాలకు అందరికీ సమాచారం అందించామని.. అయితే వాళ్లు రాకపోయినా బీజేపీ, టీడీపీ నేతలు వచ్చారని జనసేన నేతలు చెబుతున్నారు. అందరితో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జనసేన పార్టీ నేతలు వెల్లడించారు.

## ఈ నెల 7, 8 తేదీల్లో పలు జిల్లాల్లో
# వర్షాలు కురుస్తాయన్న వాతావరణ కేంద్రం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ : ద్రోణి ప్రభావంతో తెలంగాణలో పలు చోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఈ నెల 7, 8 తేదీల్లో పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈరోజు, రేపు రాష్ట్రంలో పొడి వాతావరణం ఉంటుందని తెలిపింది. ఈ నెల 7న ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఈ నెల 8న ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, వికారాబాద్, సిద్దిపేట, జనగామ, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూర్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. గత 24 గంటల్లో నారాయణపేట, వరంగల్ జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయని వాతావరణ కేంద్రం తెలిపింది.

## కంచ గచ్చిబౌలి భూముల
# వ్యవహారంపై రేవంత్ రెడ్డి సమీక్ష

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి తీవ్రంగా పరిగణించారు. దీనిపై విచారణకు ఆదేశించేలా కోర్టును కోరాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. కంచ గచ్చిబౌలి భూముల్లో 25 ఏళ్లలో ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారని, ఎన్నడూ వన్యప్రాణులు, పర్యావరణానికి సంబంధించిన వివాదాలు రాలేదని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఏఐ ఫేక్ వీడియోలతో గందరగోళం సృష్టించారని అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై అధికారులను ఆదేశించింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో సైబర్ క్రైమ్ విభాగాన్ని బలోపేతం చేయాలని అన్నారు. ఏఐ ఫేక్ కంటెంట్ ను పసిగట్టే ఫోరెన్సిక్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ టూల్స్‌ను సమకూర్చుకోవాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, టీజీఐఐసీ ఎండీ, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

# సెలెక్షన్ కమిటీ సమావేశానికి కేసీఆర్ గైర్హాజరు

మొదటి పేజీ తరువాయి

సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ డుమ్మాకొట్టారు. ప్రతిపాదిత పేర్లను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు తెలంగాణ ప్రభుత్వం పంపనుంది. ఇక ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు తెలుస్తోంది. అందుకోసం సీఎస్‌గా శాంతి కుమారి రాజీనామా చేస్తారని సచివాలయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో హెచ్ఆర్సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌లు అత్యంత కీలకమైన కమిషన్‌లు. హెచ్ఆర్సీలో చైర్మన్, ముగ్గురు కమిషన్ సభ్యుల స్థానాలు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. అలాగే సమాచార కమిషన్‌కు సంబంధించి కమిషన్ చైర్మన్, ఐదుగురు కమిషనర్ల స్థానాలు కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. దాంతో పాటు లోకాయుక్త, ఉపలోకాయుక్త కూడా ఖాళీగా ఉన్నాయి. వీటన్నింటి భర్తీపై తెలంగాణ రాష్ట్ర సర్కార్ దృష్టి సారించింది. ఆ మూడు కమిషన్‌ల భర్తీ కోసం కసరత్తు మొదలుపెట్టింది. అందులో భాగంగా ఈరోజు (శనివారం) సెలెక్షన్ కమిటీ సమావేశాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్నారు. ఈ మూడింటికి సెలక్షన్ కమిటీలో ముఖ్యమంత్రి చైర్మన్‌గా ఉండటంతో పాటు పలువురు సభ్యులు ఉంటారు.

### వైసీపీ నేతల అరాచకం.. కన్నీరు పెట్టిస్తున్న వృద్ధురాలి వీడియో

ఈ మూడు కమిటీలో ముఖ్యమంత్రితో పాటు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ సభ్యులుగా ఉంటారు. ఈ సెలక్షన్ కమిటీ సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రావాల్సిందిగా ఆహ్వానం పంపారు. కానీ సెలక్షన్ కమిటీలో సభ్యులుగా ఉన్న ప్రధాన ప్రతిపక్ష నేత ఈ సమావేశానికి గైర్హాజరయ్యారు. అయినప్పటికీ ఈ సమావేశం కొనసాగుతోంది. ఇప్పటికే రెండు సెలక్షన్ కమిటీ సమావేశాలు ముగిశాయి. హెచ్ఆర్సీ, లోకాయుక్తకు సంబంధించిన సెలక్షన్ కమిటీ సమావేశం ముగిసింది. ప్రస్తుతం సమాచార కమిషన్‌కు సంబంధించిన సెలెక్షన్ కమిటీ సమావేశం కొనసాగుతోంది. ఈ సమావేశంలో ఎవరెవరిని కమిషన్ చైర్మన్‌లుగా నియమించాలి, అలాగే సభ్యులుగా ఎవరిని నియమించాలనే దానిపై చర్చ జరుగుతోంది. ఈ సమావేశంలో నిర్ణయాల మేరకు ప్రతిపాదనలను గవర్నర్‌కు పంపనున్నారు. ఆ ప్రతిపాదనల మేరకు గవర్నర్ వారిని నియమిస్తారు. కాగా.. ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. అందుకోసం సీఎస్ పదవికి రాజీనామా చేస్తారనే ఓ చర్చ కూడా నడుస్తోంది. ఈ సమాశంలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# ఎంఐఎం కోటలు బద్దలు కొడతాం

ఇక అధికారంలో ఎవరు ఉన్నా మజ్లిస్‌కు హైదరాబాద్ రాసి ఇవ్వడం అలవాటుగా మారిందన్నారు. అందులో భాగంగానే ఈసారి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఎవరు ఉంటే వాళ్లతో అంటకాగి హైదరాబాద్‌ను దోచుకోవడం ఎంఐఎంకు పరిపాటి అయిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కొడతామని స్పష్టం చేశారు. సంఖ్యా బలం ఉంటే బీజేపీనే గెలిచేదని.. సంఖ్యా బలం లేదు కాబట్టే ఓటింగ్ జరుగుతోందన్నారు. ఈ ఎన్నికల్లో 120 మంది ఓటర్లు ఆచితూచి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా దేశంలో ప్రజల మధ్య చిచ్చుపెట్టే విధంగా, హిందువులకు, హిందూ దేవుళ్లకు వ్యతిరేకంగా ఉపన్యాసాలు ఇచ్చే పార్టీ మజ్లిస్ పార్టీ అంటూ మండిపడ్డారు. గతంలో హైదరాబాద్‌లో అనేక సార్లు మతకలహాలు ప్రేరింపించిందన్నారు. అలాంటి మజ్లిస్ పార్టీ అభ్యర్థిని ఏకగ్రీవం చేసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ చేయకుండా ఉండటం రాజకీయ కుట్రే అని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ కూడా ఎంఐఎంకు బానిసత్వంతో ఉండే పార్టీలని వ్యాఖ్యలు చేశారు. మజ్లిస్ పార్టీని పెంచి పోషిస్తున్నాయని ఆరోపించారు. మజ్లిస్ పార్టీ కనుసైగలో ఈ రెండు పార్టీలు నడుస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రెండూ కూడా ఎంఐఎం పార్టీ అడుగులకు మడుగులు ఒత్తుతూ పెంచి పోషిస్తున్నాయన్నారు. మజ్లిస్‌కు ఓటేస్తే ప్రజలెవరూ కూడా క్షమించరని అన్నారు.

### కరీంనగర్‌లో టీటీడీ ఆలయం.. బీఆర్ నాయుడుకు బండి లేఖ

హైదరాబాద్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలపై ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. ఈసారి కచ్చితంగా హైదరాబాద్ నగరంలో బీజేపీ జెండా ఎగురవేస్తామని.. మేయర్ పీఠం మీద కూర్చోబోయేది భారతీయ జనతా పార్టీనే అని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోకల్ బాడీ ఎన్నికలకు, జీహెచ్ఎంసీ ఎన్నికలకు సంబంధం లేదని అన్నారు. ప్రజల ఆకాంక్షలను గౌరవించి మజ్లిస్ పార్టీని ఓడించాలని... బీజేపీ అభ్యర్థిని గెలిపించాల్సిందిగా ఓటర్లను కోరారు. పార్టీలో అంతర్గత విభేదాలు ఉండటం సహజమని చెప్పుకొచ్చారు.

# కష్టమైనా ఇష్టంగా పని చేస్తున్నా - అన్ని పరిష్కరిస్తాం


మొదటి పేజీ తరువాయి



"జన్మభూమి పిలుస్తుంది రావాలంటే ఎన్నో కార్యక్రమాలు చేశారు. ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లు సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలి. అట్టడుగున ఉన్నవారికి చేయూత అందించాలి. సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తా. నేనెప్పుడూ 20-30 సంవత్సరాలకు ముందే ఆలోచిస్తా. నా ఆలోచన దేశంలో పుట్టిన ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదు. పేదరిక నిర్మూలన జరగాలి. తలసరి ఆదాయం పెరగాలి." - చంద్రబాబు, ముఖ్యమంత్రి '2047 నాటికి ప్రపంచంలోనే భారత్ అగ్రగామిగా ఉంటుంది. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నాం. పేదలకు వైద్య సేవ కింద డబ్బులిచ్చి ఆదుకుంటున్నాం. స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చాం. ఆర్థిక వ్యవస్థ చాలా ఇబ్బందికరంగా ఉంది. గత ప్రభుత్వం మన నెత్తిన అప్పులు పెట్టి వెళ్లిపోయింది. సంపద సృష్టించాలి ఆదాయం పెంచాలి. సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే అభివృద్ధి చేయాలి' అని చంద్రబాబు పేర్కొన్నారు. "అమరావతి నిర్మాణం జరగాలి, పోలవరం కట్టాలి. సూపర్-6 కూడా అమలు చేయాలి. కష్టమైనా ఇష్టంగా పనిచేస్తున్నా అన్ని పరిష్కరిస్తాం. ఇక్కడ ఐదుగురు మార్గదర్శులు, 41 బంగారు కుటుంబాలు ఉన్నాయి. ఇంటికి కావాల్సిన అవసరాలు తీర్చే బాధ్యత నాది. గ్రామానికి కావాల్సిన అవసరాలు తీర్చే బాధ్యత నాది. అట్టడుగున ఉన్నవారికి చేయూత అందించే బాధ్యత మార్గదర్శులదే. ఒక నాయకుడు దూరదృష్టితో ఆలోచిస్తే మంచి జరుగుతుంది. ఒక నేత విధ్వంసం వైపు ఆలోచిస్తే చెడు జరుగుతుంది. మంచి చేసే నాయకుడు ఉంటే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. డ్రెయినేజీ సమస్య తీర్చేందుకు ఎన్ని నిధులు కావాలన్నా ఇస్తా. భూగర్భ డ్రెయినేజీ నిర్మాణాలకు ఏర్పాట్లు చేస్తాం." - చంద్రబాబు, ముఖ్యమంత్రి జీవన ప్రమాణాలు పెంచుకోవాలనే మార్గదర్శులను తెచ్చామని చంద్రబాబు వివరించారు. బంగారు కుటుంబాలను గుర్తించి ఆదుకుంటున్నామని చెప్పారు. తెలివితేటలతో పని చేస్తే కష్టపడాల్సిన అవసరం లేదన్నారు. సమాజంలో గుర్తింపు, గౌరవం కావాలని ప్రతిఒక్కరూ ఆశిస్తారని తెలిపారు. సమాజానికి మనం ఉపయోగపడితే గుర్తింపు, గౌరవం దానంతట అదే వస్తుందని అన్నారు. పేదరికంలో ఉన్నవారు బంగారు కుటుంబంలో చేరవచ్చని వారిని మార్గదర్శులు ఆదుకుంటారని పేర్కొన్నారు. బాగా పనిచేసిన మార్గదర్శులను గుర్తించి సన్మానిస్తానని తెలియజేశారు. సమాజానికి ఎంతో కొంత ఇవ్వాల్సిన బాధ్యత సంపన్నులదని చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'పీ-4 కార్యక్రమం ఒక చరిత్ర. ప్రపంచంలో ఎక్కడా ఇలాంటిది జరగలేదు. సమాజంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి వాటిని తగ్గించాలి. అందరూ పేదరికంలోనే పుట్టాం అవకాశాలను అందుకోవడమే ముఖ్యం. డబ్బు వల్ల సమాజంలో గుర్తింపురాదు, మంచిపని చేస్తేనే వస్తుంది. ఎస్సీ వర్గీకరణ జరగాలని 30 ఏళ్ల క్రితమే నిర్ణయించాం. అన్ని గ్రామాల్లో రోడ్లు బాగు చేశాం. ఇది మంచి మార్పు' అని చంద్రబాబు తెలిపారు. వేదాద్రి-కంచల ఎత్తిపోతల పునరుద్ధరణ పనులకు రూ.15 కోట్లు ఇస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. సుబాబుల్ పంటకు మద్దతుధర ఇచ్చే అంశం సమీక్షిస్తున్నామని చెప్పారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను లాభాల బాట పట్టిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా రైల్వే జోన్ సాధించామని గుర్తుచేశారు. పీ-4 ద్వారా మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చంద్రబాబు వెల్లడించారు.

# నాగార్జునసాగర్‌కు రూ.25 కోట్లు మంజూరు

మొదటి పేజీ తరువాయి



ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో పర్యాటక ఆదాయం పూర్తిగా తెలంగాణ ప్రాంతానికే వెళ్లిపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చాక నాగార్జునసాగర్ ప్రాంతానికి పర్యాటక కళ తీసుకొచ్చింది. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.25 కోట్లు మంజూరయ్యేలా చొరవ చూపింది. పైగా ఈ నిధులను సంవత్సరంలోగా వినియోగించి పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా విధించింది. దీంతో పనులు అనుకున్న సమయానికి పూర్తయి పర్యాటకులకు నాగార్జునసాగర్ కనువిందు చేయనుంది.చేయబోయే పనులు ఇవే: బౌద్ధ ఉద్యానాలు, బౌద్ధ చిహ్నాల కట్టడాలు, రెస్టారెంట్లు, బయోటాయ్‌లెట్స్, సీసీ కెమెరాలు, ఆన్‌లైన్ టికెటింగ్ సిస్టం, 3డీ హోలోగ్రామ్ సిస్టమ్, హరిత ఉద్యానాలు, పర్యాటక వర్క్‌షాప్‌లు, ట్రైనింగ్? ఇవ్వనున్నారు. తద్వారా నాగార్జునసాగర్‌లో బౌద్ధ వారసత్వం, సాంస్కృతిక చిహ్నాలను సుసంపన్నం చేస్తూ పర్యాటకంగా ఆదాయం పెంచడాన్ని ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుంది. మాచర్ల పరిసర ప్రాంతాల్లోనే పలు దర్శనీయ ప్రదేశాలు ఉన్నాయి. ఎత్తిపోతల జలపాతం, అనుపు రేవు, నాగార్జునసాగర్ డ్యామ్, నాగార్జునకొండ, మినీ ఎయిర్‌పోర్టు. ఈ ఐదింటిని ఒకరోజులోనే చూసి రావచ్చు. ఉదయం 9 గంటలకు బోటుపై నాగార్జునకొండకు వెళ్లి మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి వచ్చిన తరువాత, అక్కడ నుంచి అనుపు రేవు, ఎత్తిపోతల, మినీ ఎయిర్‌పోర్టు చూడవచ్చు. అనుపు రేవు వద్ద పలు మూవీల షూటింగ్ చేశారు. ఇవన్నీ మాచర్ల పట్టణానికి 20 కిలోమీటర్ల లోపే ఉన్నాయి. అనుపు రేవు వద్ద బౌద్ధ మ్యూజియంతో పాటు అప్పటి ఆనవాళ్లు ఉన్నాయి. ఎత్తిపోతల జలపాతానికి వర్షాకాలంలో పర్యాటకులు వేలసంఖ్యలో వస్తూ ఉంటారు. అయితే అనుపురేవు, ఎత్తిపోతల జలపాతం వద్ద పర్యాటకులు ఒకటిరెండురోజులు ఉండేందుకు సదుపాయాలు లేవు. వారాంతం, సెలవు రోజుల్లో పర్యాటకులు వస్తున్నా, ఉండేందుకు సరైన హోటళ్లు లేవు. మాచర్లకు మహర్దశ: స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద నాగార్జునసాగర్ అభివృద్ధి చెందితే సమీపంలోని మాచర్ల రూపురేఖలు సైతం మారిపోతాయి. ఇప్పటికే మాచర్ల పట్టణంలో బైపాస్ పూర్తి కావస్తోంది. దీనికితోడు సాగర్ అభివృద్ధి చెందితే, మాచర్లలో పర్యాటకుల కోసం కొత్త హోటళ్లు వస్తాయి. దీని ద్వారా స్థానికులకు ఉపాధి లభిస్తుంది. మాచర్ల వాసులంతా ఎక్కువగా హైదరాబాద్, ఇతర ప్రాంతాలకు వెళ్లి పనులు చేస్తుంటారు. పర్యాటకంగా ప్రాంతం అభివృద్ధి చెందితే సొంతూరులోనే ఉంటూ స్థానికంగా ఉపాధి పొందవచ్చు. పర్యాటక కార్పొరేషన్ వారు త్వరగా పనులు పట్టాలెక్కించి, గడువులోగా పూర్తి చేసి పర్యాటకులకు అందుబాటులోకి తెస్తే అటు ప్రభుత్వానికి ఆదాయంతో పాటు ఇటు స్థానికులకు సైతం ఉపాధి లభిస్తుంది.

# మోదీ పాలనకు ఇదే నిదర్శనం.. వక్ఫ్ బిల్లుపై పురంధేశ్వరి కీలక వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి



మధుకర్, షేక్ బాజీ, ఇతర నేతలు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడారు. జగజ్జీవన్ రామ్ బాల్యం నుంచి ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు. పాఠశాల స్థాయిలోనే వివక్షను ఎదుర్కొని అవమానాలకు గురయ్యారని చెప్పారు. కులాల వారీగా సమాజాన్ని విభజించడం సరికాదని బాల్యంలోనే చైతన్యాన్ని నిరూపించుకున్నారని అన్నారు. కళాశాల స్థాయిలో కూడా ఏదోక పోరాటం చేస్తూనే ఉన్నారని తెలిపారు. 40 ఏళ్ల పాటు పార్లమెంటేరియన్‌గా ఉండటం చాలా గొప్ప విషయమని దగ్గుబాటి పురందేశ్వరి చెప్పారు.

### బాబూ జగజ్జీవన్ రామ్ జనతాలో చేరారు..

1977లో కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి జనతాలో చేరారని దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. దేశానికి ఆయన అందించిన సేవలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఎన్డీఏ కూటమి కేంద్రంలో ఎస్సీ కులాల అభ్యున్నతి కోసం చాలా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారని తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద మహిళల పేరుతో ఇళ్లు కేటాయిస్తున్నారని చెప్పారు. చదువుల్లో ముందుకు వెళ్లేలా ఎస్సీ, ఎస్టీ కులాల వారికి స్కాలర్ షిప్‌లు అందిస్తున్నారని అన్నారు. స్టార్ట్ అప్ ఇండియా, స్టాండప్ ఇండియా కార్యక్రమాలను ప్రధానమంత్రి నరంద్ర మోదీ తీసుకు వచ్చారని తెలిపారు. యువతను పారిశ్రామిక వేత్తలకు తీర్చిదిద్ది, పది మందికి ఉపాధి కల్పించేలా చేశారని అన్నారు. డి.ఐ.సి.సి.ఐ (డిక్కీ) అనే పారిశ్రామిక సంస్థను దళితుల అభ్యున్నతి కోసం అమల్లోకి తీసుకు వచ్చారని చెప్పారు. బాబూ జగజ్జీవన్ రామ్ సేవలను ఆదర్శంగా తీసుకుని మోదీ అనేక పథకాలను అమల్లోకి తెచ్చారని దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు.

### అసాధ్యాన్ని సుసాధ్యం చేశాం..

అసాధ్యాన్ని సుసాధ్యాన్ని చేసే నాయకత్వం బీజేపీకి ఉందని ప్రజలకు సగర్వంగా చెబుతున్నానని దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. మన సైనికులను హతమారుస్తున్న సమయంలో పొరుగు దేశంలోకి వెళ్లి ఉగ్రవాద సంస్థలను హతమార్చారని అన్నారు. జమ్ము కాశ్మీర్ భారతదేశంలో అంతర్ భాగం అని చెప్పారని గుర్తుచేశారు. శరణార్థులుగా వచ్చిన వారికి సిటిజన్ షిప్ ఇచ్చి ఆశ్రయం కల్పించారని ఉద్ఘాటించారు. 500 సంవత్సరాల బారతీయుల కల రామమందిరం నిర్మాణాన్ని నిజం చేశారని తెలిపారు. ట్రిపుల్ తలాక్‌ను తొలగించి ముస్లిం మహిళలకు స్వేచ్ఛను ఇచ్చారని చెప్పారు. మోదీ సారథ్యంలో ఎన్డీఏ కూటమి అసాధ్యాలను సుసాధ్యం చేసిందని అన్నారు. వక్ఫ్ సవరణ చట్టం బిల్లును కూడా లోక్ సభ, రాజ్యసభల్లో ఆమోదించారని తెలిపారు. ముస్లింల గురించి అందరూ మాట్లాడటమే తప్ప.. వారి క్షేమం కోసం చేసిన ఘనత మోదీదేదని.. అయితే రాష్ట్రపతి ఈ బిల్లును త్వరలో ఆమోదిస్తారని భావిస్తున్నామని అన్నారు. చట్ట రూపంలో అమల్లోకి వచ్చాక.. ఫలితాలను అందరూ చూస్తారని తెలిపారు. సరైన చర్చ జరగకుండా ఈ చట్టం చేశారని సోనియా తమపై అపవాదు వేశారని దగ్గుబాటి పురందేశ్వరి చెప్పుకొచ్చారు.

సమర్థవతంగా వక్ఫ్ బోర్డు..

ధార్మిక కార్యక్రమాలకు ఎవరైనా భూమి ఇస్తే అది వక్ఫ్ ఆస్తులు అవుతాయని దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేశారు. ఇచ్చిన భూములను ఉద్దేశించిన కార్యక్రమానికి నిర్వహిస్తున్నారా లేదా అని పరిశీలించడానికి వక్ఫ్ బోర్డు వచ్చిందని తెలిపారు. వక్ఫ్ బోర్డు నిర్వహించే బాధ్యతల్లో ఇంకా సమర్థవతంగా చేయడానికి మార్పులు చేశారని అన్నారు. మతపరమైన అంశాల్లో ఎక్కడా మార్పులు చేయలేదు.. తల దూర్చలేదని తేల్చిచెప్పారు. భక్తుల కోసం ఇచ్చిన భూములను సరిగా వినియోగిస్తున్నారా లేదా అనేది సరి చేయడానికి మార్పులు చేశారన్నారు. 2013 సంవత్సరంలో ఎన్నికలకు కొన్ని నెలలు ముందు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం వక్ఫ్ యాక్ట్‌ను సవరణ చేశారని అన్నారు. మైనార్టీ బోర్డును డైల్యూట్ చేసి.. కావాల్సిన వారు బోర్డులు పెట్టుకోవచ్చని మైనార్టీల్లో విభజన తెచ్చారన్నారు. 2013లో యూపీఏ ప్రభుత్వం ఆనాడు ఓటు బ్యాంకు రాజకీయాలు చేసిందని విమర్శించారు. వక్ఫ్ భూమిగా పరిగణిస్తే.. ఇక దానిని ఎవరూ ప్రశ్నించడానికి లేదు.. వక్ఫ్ ఆస్తిగా తీసుకోవడమేనని స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా తొమ్మిదన్నర లక్షల ఎకరాల భూమి వక్ఫ్ కింద ఉందని దగ్గుబాటి పురందేశ్వరి గుర్తుచేశారు.

### సభలో వారు ఉన్నారా..

ఈ చర్చ జరిగినప్పుడు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సభలో ఉన్నారా అని దగ్గుబాటి పురందేశ్వరి ప్రశ్నించారు. అన్ని పార్టీలకు చెందిన నాయకులు అభిప్రాయాలు చెప్పాక పార్లమెంట్‌లో తెల్లవారుజామున మూడు గంటలకు బిల్లు ఆమోదం పొందిందని గుర్తుచేశారు. రాజ్యసభలో మరునాడు తెల్లవారుజామున నాలుగు గంటలకు బిల్లు ఆమోదం పొందిందని తెలిపారు. మరి వారు సభలో లేకుండా వీటిపై అభిప్రాయాలను ఎలా వ్యక్తం చేశారని అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీ ముందుకు పంపాలని అందరూ చెప్పారన్నారు. నెల రోజుల పాటు దేశ వ్యాప్తంగా అన్ని వర్గాల వారి అభిప్రాయలను సేకరించారని తెలిపారు. 25 రాష్ట్రాల నుంచి వక్ఫ్ బోర్డుల నుంచి జాయింట్ పార్లమెంట్ కమిటీకి తమ అభిప్రాయాలను వివరించారని తెలిపారు. వక్ఫ్ సవరణ బిల్లు అందరి ఆమోదంతోనే జరిగిందని.. అయినా కొంతమంది రాజకీయం చేస్తున్నారని దగ్గుబాటి పురందేశ్వరి మండిపడ్డారు.

### ముస్లింల్లో వెనుకబాటు తనం..

ఇండియన్ రైల్వే, డిఫెన్స్ తర్వాత వక్ఫ్ దగ్గరే భూమి ఎక్కువగా ఉందని దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. వక్ఫ్ ఆదాయం మాత్రం రూ. 163 కోట్లు అంటే నవ్వుతారని చెప్పారు. ముస్లింల్లో వెనుకబాటు తనం నిర్ధారించేందుకు రాజేంద్రసచార్ కమిటీ నివేదిక ఇచ్చిందని గుర్తుచేశారు. వక్ఫ్‌కు ఉన్న ఆస్తులను సద్వినియోగం చేసుకోకలిగితే.. ర.16వేల కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని ఆ కమిటీ చెప్పిందన్నారు. నిజంగా వక్ఫ్ భూములను సద్వినియోగం చేస్తే.. మైనార్టీల్లో పేదరికం అనేది ఉండదని చెప్పారు. ప్రశ్నించేవారు లేకపోవడంతో.. ఈ భూములను ఇష్టం వచ్చినట్లుగా ఇచ్చి.. కొంతమంది మాత్రమే బాగుపడుతున్నారని తెలిపారు. నిబద్ధతతో పని చేయడం లేదని స్పష్టత వచ్చాకే వక్ఫ్ సవరణ బిల్లును తీసుకువచ్చారని అన్నారు. వక్ఫ్ బోర్డులో మహిళలకు అసలు ప్రాతినిధ్యం లేదని చెప్పారు. ముస్లిం మైనార్టీలో వెనుకబడిన వారికి వక్ఫ్ బోర్డులో ప్రాతినిధ్యం లేదని దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు.

### ముస్లింలకు బీజేపీ వ్యతిరేకం కాదు...

వీరందరికీ ఇప్పుడు సవరణ బిల్లు ద్వారా ప్రాతినిధ్యం కల్పించాం.. తప్పు ఎలా అవుతుందని దగ్గుబాటి పురందేశ్వరి ప్రశ్నించారు. రాజకీయ లబ్ధికోసం ముస్లింల జీవితాలతో ఆడుకున్న పార్టీలకు మీరే బుద్ధి చెప్పాలని హెచ్చరించారు. బీజేపీ ముస్లింలకు ఎప్పుడూ వ్యతిరేకం కాదు.. మీ సంక్షేమం గురించి ఆలోచించే పార్టీ అని తెలిపారు. అబ్దుల్ కలాంను రాష్ట్రపతిని చేసినా.. మీకోసం పథకాలు అమలు చేసింది బీజేపీనే అని గుర్తుచేశారు. వైసీపీ లోక్‌సభలో సవరణ బిల్లుకు సపోర్టు చేయమని చెప్పి.. రాజ్యసభలో విప్ ఇచ్చి మరీ మద్దతు ఇచ్చారని చెప్పారు. వైసీపీది పూర్తిగా ద్వంద్వ వైఖరి అని విమర్శించారు. బీజేపీ మాత్రం ముస్లింల సంక్షేమానికి, అభ్యున్నతికి కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. ఏప్రిల్ 6 వ తేదీ బీజేపీ ఆవిర్భావ దినోత్సవమని తెలిపారు. రేపు అన్ని ప్రాంతాలలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని ప్రకటించారు. ప్రతి బీజేపీ కార్యకర్త పార్టీ సేవకు, దేశ సేవకు అంకితం అయ్యే రోజుగా పరిగణించాలని దగ్గుబాటి పురంధేశ్వరి పేర్కొన్నారు.

మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

## సంపాదకీయం

# అభివృద్ధే దక్షిణాదికి శాపమైందనుకోవాలా?

ఏ దేశానికైనా రాష్ట్రాల సాధికారత చాలా ముఖ్యం. కేంద్రం కింద నలిగిపోకుండా, రాష్ట్రాల మధ్య సమానతను తెచ్చే వ్యవస్థనే సమాఖ్య అంటాము. సమాఖ్య వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు తగినంత అధికారాలు, నిధులు సమకూర్చాల్సిన బాధ్యతను కలిగి ఉంటుంది. భారతదేశం కేంద్రీకృత సమాఖ్య రూపంతో పుట్టింది. దేశ సమైక్యతను, సమగ్రతను కాపాడడానికి రాష్ట్రాలన్నిటికీ కేంద్రం చేసిన చట్టాలకు లోబడి పనిచేయాల్సిన అవసరం కల్పించారు. కాలక్రమేణా 1980ల తర్వాత జాతీయ పార్టీల మీద అసంతృప్తితో ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి వచ్చాయి. అవి వేగవంతమైన అభివృద్ధి కోసం తమదైన నమూనాలు తెచ్చాయి. దరిమిలా, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో అభివృద్ధి వేగవంతమైంది. అభివృద్ధి పెరిగిన కొద్దీ ప్రభుత్వాల మీద ఇంకా బాధ్యత పెరుగుతుందని జర్మన్ ఆర్థికవేత్త అడాల్ఫ్ వాగ్నర్ చెప్పినట్లు, ప్రభుత్వాల బడ్జెట్లు కూడా పెరిగాయి. ఈ పరిస్థితిలో రాష్ట్రాలకు నిధుల కొరత సమస్యగా మారింది. ప్రధానంగా, సమాఖ్య నిబంధనల ప్రకారం, దక్షిణాది రాష్ట్రాల నుంచి వచ్చిన పన్ను ఆదాయం దేశంలో ఉన్న వెనుకబడిన రాష్ట్రాలకు తరలిపోవడం వివాదాలకు కారణం అయింది. డిలిమిటేషన్ ప్రమాదం కూడా ముందుకు రావడంతో సమాఖ్య వివాదాలు ఇప్పుడు ప్రముఖంగా ముందుకొచ్చాయి. మొదటి యాభై ఏళ్ళు దేశంలోని మొత్తం రాబడిలో కేంద్రానికి 70శాతం, అన్ని రాష్ట్రాలకూ కలిపి కేవలం 30 శాతం నిధులు వెళ్ళే లాగా మొదటి 10 ఆర్థిక సంఘాలు నిర్ణయించాయి. అయితే, రాష్ట్రాలకు వినోదం, ఎక్సయిజ్, ప్రాపర్టీ, రిజిస్ట్రేషన్ పన్నులు లాంటి కొన్ని సొంత పన్నులు విధించుకునే అధికారం ఉండేది. ఇవి కాక కేంద్రానికి వెళ్లిన 70శాతం ఆదాయంలో, ఆర్థిక సంఘం నిర్ణయంతో కొన్ని నిధులూ, కేంద్రం తన ప్లానింగ్ కమిషన్ సూచనల ఆధారంగా కొన్ని నిధులు వెనక్కి వచ్చేవి. 1990ల్లో రాష్ట్రాలు ఈ 30 శాతం చాలట్లేదని పోట్లాడాయి. 25 ఏళ్ళ పోరాటం తర్వాత 14వ ఆర్థిక సంఘం దీన్ని 40 శాతానికి పెంచాలని సిఫార్సు చేసింది. 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ ఇదిగో చేస్తున్నామని చెప్పింది. తీరా చూస్తే, ఆదాయ పన్నుల మీద, పెట్రోలు మీద 10శాతం సెస్సు, సర్‌చార్జి వాసులు చేసి, దాని వాటా మళ్ళీ 70 శాతానికి తెచ్చుకుంది. జీఎస్టీ విధానం వల్ల రాష్ట్రాలు సొంతంగా పన్నులు నిర్ణయించుకునే అధికారాన్ని కోల్పోయాయి. కేంద్రం ఉచ్చులో బిగుసుకున్నాయి. ఇది సమాఖ్య స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధం. దీని మీద 15వ సంఘం చేసిన సిఫార్సులు దక్షిణాది రాష్ట్రాలకు శరాఘాతం అయ్యాయి. ఈ సిఫార్సులు రాష్ట్రాల మధ్య నిధులను పంచే ప్రాతిపదికను మార్చాయి. జనాభా, విస్తీర్ణం, వెనుకబాటుతనం, పన్నుల రాబడి పెంచినందుకు ఇన్సెంటివ్, అటవీ భూమి శాతం దామాషాగా రాబడిని రాష్ట్రాలకు పంచుతారు. ఇందులో జనాభా లెక్కకు ప్రాతిపదికగా ఇదివరలో 1991 జనాభా లెక్కలు ఉండగా, దాన్ని 2021 జనాభా లెక్కలకి మార్చారు. దీనితో జనాభాని కంట్రోల్ చేసుకున్న దక్షిణాది రాష్ట్రాలకు భారీ కోత, జనాభా నియంత్రణని గాలికొదిలేసిన రాజస్థాన్, యూపీ, బీహార్, మధ్యప్రదేశ్ లకు విపరీతంగా నిధుల కేటాయింపు పెరిగింది. ఆయా రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వం ఉండడం వల్ల ఆశ్రిత రాష్ట్రాలకు లాభం చేకూరేలా ఇది చేస్తున్నారని దక్షిణాది రాష్ట్రాల ఆరోపణ. 24 ఉత్తరాది రాష్ట్రాలన్నీ కలిపి 64 శాతం పన్నుల రాబడిని జెనరేట్ చేస్తే, కేవలం 5 దక్షిణాది రాష్ట్రాలు 36 శాతం పన్నులను సేకరిస్తున్నాయి. కానీ కేవలం 18.6 శాతాన్ని మాత్రమే దక్షిణాది రాష్ట్రాలకు తిరిగి ఇస్తున్నారు. యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాలు తాము ఇచ్చేదానికి సుమారుగా రెట్టింపు మొత్తాన్ని వెనక్కు పొందుతున్నాయి. ఇక్కడ పలు ప్రశ్నలు వస్తాయి: బలహీనమైన రాష్ట్రాలకు సహాయం చెయ్యడం బాగానే ఉన్నా, వాళ్ళు ఎన్నటికీ ఇదే బలహీనతను ప్రదర్శిస్తారా? ఈ సహాయం వల్ల వారిలో అలసత్వం పెరిగి అభివృద్ధి మీద దృష్టి పెట్టకుండా ఉంటున్నారా? ఈ సహాయానికి ఒక కాలపరిమితి అంటూ లేకపోతే, దక్షిణాది రాష్ట్రాల వాటా మీద ఆధారపడి బతకడం మనకు ఒక అలవాటు ఐపోదా? దక్షిణాది రాష్ట్రాలు అభివృద్ధి ద్వారా పెంచుకున్న పన్నుల రాబడిని ఉత్తరాది రాష్ట్రాలు తన్నుకుపోతే, ఇక్కడి ఆర్థిక ప్రగతి కుంటుపడదా? సమాఖ్య స్ఫూర్తి కోసం దక్షిణాది రాష్ట్రాలు ఎంత కాలమని ఎంత వరకూ త్యాగం చేయాలి? ఇదిగాక, గ్రాంట్ల కేటాయింపులో కూడా అన్యాయం జరుగుతోందని దక్షిణాది రాష్ట్రాల ఆరోపణ. ఇందులో వాస్తవం లేకపోలేదు. ఉదాహరణకు, ఆయుష్మాన్ భారత్ అనే కేంద్రం నిశ్చయించిన ఆరోగ్య బీమా పథకం కంటే ముందే ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఉన్న బీమా పథకాలు ఎక్కువ కవరేజ్ కలిగి ఉన్నవి. కానీ, మా పాలసీ తీసుకుంటేనే ఈ గ్రాంటు ఇస్తామని కేంద్రం షరతుపెట్టింది. అది చెయ్యని పక్షాన తెలంగాణకి రూ.2 వేల కోట్లు తిరస్కరించారు. అలాగే జాతీయ విద్యా విధానం అమలు చెయ్యని కారణంగా తమిళనాడుకి సర్వశిక్ష అభియాన్ స్కీము కింద రూ.2.6 వేల కోట్లు నిరాకరించారు. షరతులతో కూడిన గ్రాంట్లు ఇవ్వడం, తిరస్కరించడం ద్వారా కేంద్రం సమాఖ్య స్ఫూర్తిని ప్రదర్శించకుండా పెద్దన్నలా అధికారాన్ని రుద్దుతున్నది. అసలు ఈ సెంట్రల్ గ్రాంటులంటూ ఎందుకు, ఈ డబ్బంతా నేరుగా ఇచ్చేయమని రాష్ట్రాలు అడుగుతున్నాయి. ఆ విధంగా రాష్ట్రాల వాటా 50 శాతానికి పైగా పెంచవచ్చు. కానీ కేంద్ర ప్రభుత్వం అధిక రాబడిని చేతిలో పెట్టుకుని రాష్ట్రాల మీద పెత్తనం చెలాయిస్తోంది. సరే, ఇక పెరిగే ఖర్చులకు,


# ఇంతకూ ఆ కరెన్సీ ఎక్కడ?






దేశంలో అవినీతి సర్వాంతర్యామి అని, ఏ వ్యవస్థా అందుకు అతీతం కాదని గ్రహించినవారిని సైతం దిగ్భ్రాంతిపరిచేలా ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో జరిగిన అగ్ని ప్రమాదం ఉదంతం రకరకాల మలుపులు తిరుగుతోంది. ఆ ఘటనలో భారీ మొత్తంలో కాలిన కరెన్సీ నోట్ల కట్టలున్న సంచులు బయటపడ్డాయని గుప్పుమంది. సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో సైతం అందుకు సంబంధించిన వీడియో ఉంది. కానీ నోట్ల కట్టల సంగతి అబద్ధమని, కుట్రపూరితమని అంటున్నారు న్యాయమూర్తి. పైగా తానుంటున్న నివాసానికి విడిగా, అందరూ వచ్చిపోగలిగేలా ఉండే ఆ స్టోర్ రూమ్‌కు తాళం కూడా ఉండదని, అలాంటిచోట అంత డబ్బు ఎవరైనా దాస్తారా అన్నది ఆయన ప్రశ్న. కానీ, సామాన్యుల్లో తలెత్తుతున్న ప్రశ్నలు ఇంకా చాలా ఉన్నాయి. ఆయ నొక్కరే కాదు... బాధ్యతాయుత స్థానాల్లోవున్న చాలామంది సంజాయిషీ ఇవ్వకతప్పని ప్రశ్నలవి. ఈ నెల 14 అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరిగితే 21వ తేదీన మీడియా బయటపెట్టేవరకూ అధికారికంగా ఎందుకు వెల్లడించలేదు? న్యాయవ్యవస్థ, పోలీస్, అగ్నిమాపక విభాగాలు మౌనంగా ఎందుకు ఉండిపోయాయి? న్యాయమూర్తిపై అంతర్గత విచారణ నిర్వహిస్తున్నామని ఈ ఉదంతం వెల్లడైన వెంటనే సుప్రీంకోర్టు తెలిపింది. కానీ ఆయన విధులకు దూరంగా వుంటారని ఆ మర్నాడు ప్రకటించింది. బదిలీ చేశామని తాజాగా చెబుతోంది. మంచిదే. కానీ ఘటన తర్వాత వారంపాటు ఆయన విధులు ఎలా నిర్వర్తించగలిగారు? స్టోర్‌రూమ్‌కు తాళం లేదని జస్టిస్ వర్మ చెబుతున్నారు. ఘటన సంగతి తెలిశాక తానిచ్చిన ఆదేశాలతో అక్కడికెళ్లిన హైకోర్టు రిజిస్ట్రార్ సైతం ఆ మాటే అన్నారని ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీకే ఉపాధ్యాయ అంటున్నారు. మరి తాళంవున్న గదిలోనే మంటలు రేగాయని పోలీసులు ఎలా చెబుతున్నారు? అసలు అగ్నిమాపక విభాగం తనకున్న నిబంధనల మేరకు నిర్వహించాల్సిన పంచనామా పూర్తిచేసిందా? అక్కడ గుర్తించదగిన లేదా సగం కాలిన సరుకు గురించిన వివరాలు నమోదు చేసిందా? ఇద్దరు సాక్షులతో ఆ పంచ నామాపై సంతకం చేయించిందా? మంటలు ఆర్పిన సందర్భంలో తమకు నోట్ల కట్టలున్న సంచు లేమీ కనబడలేదని ఢిల్లీ అగ్నిమాపక విభాగం చీఫ్ అతుల్ గార్గ్ శనివారం చెప్పారు. అలాంటి ప్రకటనేమీ తానీయలేదని ఆ మర్నాడు ఖండించారు. మళ్లీ గొంతు సవరించుకుని కరెన్సీ నోట్లు దొరకలేదని ఇప్పుడంటున్నారు. సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో పెట్టిన వీడియోలో కాలిపోయిన, సగంకాలిన నోట్లు స్పష్టంగా కనబడుతున్నాయి. కానీ ఆశ్చర్యకరంగా ఇప్పుడా నోట్లు మాయమ య్యాయి. పోలీస్ కమిషనర్ సైతం తన ప్రెస్‌నోట్‌లో పనికిరాని స్టేషనరీ సామాను కాలిపోయిందని తెలియజేశారు తప్ప కరెన్సీ నోట్ల సంగతి ప్రస్తావించలేదు. 14వ తేదీ రాత్రి జరిగిన ప్రమాదంలో కాలిబూడిదైన సామానంతా ఆ మర్నాడు ఉదయం అక్కడి నుంచి తొలగించారు. ఈ పనంతా చేసిందెవరన్న ప్రశ్నకు సమాధానం లేదు. న్యాయమూర్తితోపాటు అగ్నిమాపక విభాగం, పోలీసులు కరెన్సీ లేదని చెబుతుండగా, ఆ నివాసానికి సమీపంలోనే పారిశుద్ధ్య సిబ్బందికి ఒకటి రెండు కాలిన నోట్లు కంటబడ్డాయి. అంటే... ఇందులో నిగూఢంగా ఏదో జరుగుతున్నట్టే కదా! ఈ ఉదంతంలో పారదర్శకంగా వ్యవహరించటానికి సర్వోన్నత న్యాయస్థానం ప్రయత్నించటం అసాధారణమైంది, అభినందించదగ్గది కూడా. మంటల్లో బుగ్గి అయిన కరెన్సీ నోట్ల వీడియోనూ, ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఇచ్చిన ప్రాథమిక నివేదికనూ తన వెబ్ సైట్‌లో ఉంచింది. గతంలో న్యాయమూర్తులపై అవినీతి ఆరోపణలు వచ్చిన సందర్భాలున్నా ఎన్నడూ ఇలా జరగ లేదు. అంతేగాక పంజాబ్, హరియాణా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శీల్ నాగూ, హిమా చల్ హైకోర్టు చీఫ్ జస్టిస్ సంధావాలియా, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనూ శివరామ న్‌లతో ఈ వ్యవహారంపై విచారణకు సుప్రీంకోర్టు ఒక కమిటీని కూడా ఏర్పాటుచేసింది. అయితే అంతమాత్రాన అంతా సక్రమంగా సాగుతోందని భావించనక్కరలేదు. కాలిబుగ్గయిన కరెన్సీ నోట్ల సంచులు మాయమవటం, ఎవరూ నోట్ల సంగతి ధ్రువీకరించకపోవటం సందేహాలకు తావిస్తోంది. రాజ్యానికి సంబంధించిన మూడు ప్రధాన అంగాల్లో ఒక్క న్యాయవ్యవస్థకు మాత్రమే ఆ మూడింటి పరిధులనూ నిర్ణయించగల గొప్ప అధికారాన్ని రాజ్యాంగం ఇచ్చింది. కానీ ఆ బరువు బాధ్యతలకు తగ్గట్టుగా న్యాయవ్యవస్థ జవాబుదారీతనంతో ఉంటున్నదా? గత అనుభవాలు గమనిస్తే లేదన్న సమాధానమే వస్తుంది. కొలీజియం వ్యవస్థను మార్చాలని నిశ్చయించుకుని ఎన్డీయే సర్కారు బిల్లు తెచ్చినప్పుడు పార్లమెంటులో అనేకులు న్యాయవ్యవస్థ తీరుతెన్నులపై తీవ్ర విమర్శలు చేశారు. ఒకరిద్దరు న్యాయమూర్తులపై అభిశంసన వరకూ వెళ్లింది. కానీ విధాన సంబంధమైన సంక్లిష్టత వల్ల అవి వీగిపోయాయి. కొందరు రాజీనామా చేశారు. మరికొందరిపై చేసిన దర్యాప్తు అతీగతీ లేదు. న్యాయాన్యాయాలను విశ్లేషించి తీర్పులివ్వాల్సిన స్థానంలో ఉన్నందువల్ల న్యాయమూర్తులకు పటిష్ఠమైన రక్షణ కవచం ఉండాల్సిందే. దురుద్దేశంతో, కుయుక్తులతో వారిపై నీలాపనిందలు వేసే ధోరణులను అడ్డుకోవాల్సిందే. కానీ అది అవినీతి మకిలి అంటినవారికి ఆలంబన కారాదు. ఈ రెండింటి మధ్యా సమతౌల్యం సాధించటానికి ఇంతవరకూ ఎలాంటి ప్రయ త్నమూ జరగకపోవటమే సమస్యకు మూలం. ఇప్పుడున్న కొలీజియం బదులు మరొకటి వస్తే అంతా మారిపోతుందనుకోవటానికి లేదు. స్వయంప్రక్షాళనకు నడుంబిగించి జవాబుదారీతనం పెంపొందించే పకడ్బందీ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయనంతవరకూ ఈ పరిస్థితి మారదు.

# పొట్టలో గడబిడ ఎందుకు



మానసిక ఒత్తిడి, ఆందోళన, కుంగుబాటు లాంటి భావోద్వేగాలు కొందర్లో జీర్ణ వ్యవస్థను ప్రభావితం చేస్తాయి. ఈ సమస్య విరోచనాల రూపంలో ఉండవచ్చు, మలబద్ధకం వేధించవచ్చు. లేదా రెండూ కలిసి ఉండొచ్చు. ఇర్రిటబుల్ బోవెల్ సింగ్రోమ్ (ఐబిఎస)గా పేర్కొనే ఈ సమస్యతో ఎలా వ్యవహరించాలో, ఈ అసౌకర్యం నుంచి ఎలా విముక్తి పొందాలో వైద్యులు వివరిస్తున్నారు.

### ఐబిఎస్

'కొలనోస్కోపీ' ద్వారా పెద్దపేగులో పాలిప్స్, క్యాన్సర్లు కూడా లేవని నిర్ధారించుకుని, ఆ తర్వాతే ఐబిఎస్ ఉన్నట్టు నిర్ధారించాల్సి ఉంటుంది. కొందరు పరీక్షకు లేదా ఇంటర్వ్యూకు ముందు పొట్టలో అసౌకర్యానికి లోనవుతారు. ఇంకొందరు వృత్తి జీవితంలో ఎదుర్కొనే పని ఒత్తిడి వల్ల విరోచనాలతో బాధపడుతూ ఉంటారు. ఇంకొందరు మానసిక కుంగుబాటుకు గురైనప్పుడు డయేరియాతో ఇబ్బంది పడుతూ ఉంటారు. అలాగని ఈ సమస్యలున్న వాళ్లందరికీ ఐబిఎస్ ఉండాలనే నియమమేమీ లేదు. కానీ మానసిక భావోద్వేగాలకూ ఐబిఎసకూ సంబంధం ఉండే వీలుంది. మరీ ముఖ్యంగా కుంగుబాటు, యాంగ్జయిటీ న్యూరోసిసతో బాధపడేవారిలో ఐబిఎస్ తలెత్తే అవకాశాలు ఎక్కువ. అయితే మెదడులో ఆలోచనలు జీర్ణ వ్యవస్థను ప్రభావితం చేయడమన్నది కాస్త విచిత్రంగానే అనిపించవచ్చు. కానీ మెదడుకూ, పేగులకూ దగ్గరి సంబంధం ఉంటుంది. మెదడులో ఒత్తిడి పెరిగినప్పుడు నాడీ వ్యవస్థ, పేగుల్లోని కదలికలను ప్రేరేపిస్తుంది. లేదా పేగుల్లో కదలికలను తగ్గించేస్తుంది. ఫలితంగా విరోచనాలు లేదా మలబద్ధకం వేధిస్తాయి. కొందర్లో పేగుల కదలికలే నొప్పి రూపంలో బయల్పడే అవకాశం కూడా ఉంటుంది. ఇలా ఐబిఎస్... విరోచనాలు, మలబద్ధకం, నొప్పి రూపాల్లో బయటపడుతూ ఉంటుంది. కొందరికి విరోచనాలు, మలబద్ధకం కలిసి ఉండే అవకాశాలు కూడా ఉంటాయి. వీళ్లలో కొన్ని రోజులు వరుసగా విరోచనాలు వేధిస్తే, ఇంకొన్ని రోజులు మలబద్ధకం వేధిస్తుంది. ఇలా ప్రస్తుతం 20% నుంచి 30% పట్టణ జనాభా ఐబిఎస్‌తో బాధపడుతోంది.

### నిర్ధారణ ఇలా...

ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యలూ లేవని నిర్ధారించుకున్న తర్వాతే లక్షణాలను బట్టి ఐబిఎసను నిర్ధారించాలి. కానీ ఐబిఎసతో సంబంధం లేని జీర్ణవ్యవస్థ సమస్యలను ఇదే కోవలోకి తోసేస్తున్న పరిస్థితులు తాజాగా పెరుగుతున్నాయి. మన ఆహారపుటలవాట్ల వల్ల కూడా విరోచనాలు, మలబద్ధకం సమస్యల వేధించవచ్చు. మరీ ముఖ్యంగా నేటి యువతలో బయటి ఆహారం ఎక్కువగా తినడం, తీసుకునే ఆహారంలో మార్పుల వల్ల, సరిపడా పీచు లోపించడంవల్ల మల విసర్జన అసంపూర్తిగా జరుగుతూ పదే పదే కాలకృత్యాలు తీర్చుకునే అవసరం పడుతూ ఉండవచ్చు. లేదా రోజుల తరబడి మలబద్ధకం కూడా వేధిస్తూ ఉండవచ్చు. కొందరికి పొట్టలో ఇన్‌ఫెక్షన్స్ వల్ల విరోచనాలు వేధించవచ్చు. కానీ ఇవేవీ ఐబిఎస్ కోవలోకి రావు. అలాంటప్పుడు ఐబిఎస్ నిర్ధారించడానికి వైద్యులు కొన్ని నియమాలు పాటిస్తారు. అవేంటంటే...

### 45 ఏళ్లు పైబడిన వాళ్లలో:

వీరిలో మొదటిసారి ఈ లక్షణాలు కనిపిస్తే, ఆ సమస్యను ఐబిఎసగా నిర్ధారించడం సరి కాదు. వారంలో మూడు రోజుల పాటు కడుపు నొప్పితో పాటు, వరుసగా విరోచనాలు లేదా మలబద్ధకం వేధించడం లేదా రెండూ కలిసి ఉండడం (కొన్ని రోజులు విరోచనాలు, కొన్ని రోజులు మలబద్ధకం) ఉంటే ఐబిఎసగా అనుమానించాలి. అలాగే మలంలో రక్తం ఉందా? బరువు తగ్గుతున్నారా? థైరాయిడ్, మధుమేహం అదుపు తప్పాయా? అన్నది కూడా గమనించాలి. అన్నీ సరిగానే ఉన్నట్లయితే, 'కొలనోస్కోపీ' ద్వారా పెద్దపేగులో పాలిప్స్, క్యాన్సర్లు కూడా లేవని నిర్ధారించుకుని, ఆ తర్వాతే ఐబిఎస్ ఉన్నట్టు నిర్ధారించాల్సి ఉంటుంది.

### 45 ఏళ్ల లోపు వారిలో:

మధుమేహం, థైరాయిడ్ సమస్యలు లేవని నిర్ధారించుకోవాలి. లక్షణాలు తీవ్రంగా ఉండి, రక్తహీనత, బలహీనతలు వేధిస్తుంటే ఐబిఎసగా నిర్ధారించుకోవచ్చు. వీరికి కొలనోస్కోపీ అవసరం ఉండదు. అయితే ఇప్పటి యువతలో అస్తవ్యస్థ ఆహారపుటలవాట్ల మూలంగా 'ఇన్‌ఫ్లమేటరీ బోవెల్ డిసీజ్' పెరుగుతోంది. పేగులో వాపు లేదా పూత ఉన్నప్పుడు ఫీకల్ కాలప్రొటెక్టిన్ అనే ప్రొటీన్ మలంలో ఎక్కువగా కనిపిస్తుంది. కాబట్టి ఈ పరిస్థితిని నిర్ధారించుకోవడం కోసం మలపరీక్ష చేయవలసి ఉంటుంది. ఈ పరీక్షలో ప్రొటీన్ కనిపించినప్పుడు కొలనోస్కోపీ చేయక తప్పదు. ఇలా ఇతరత్రా కారణాలన్నిటినీ పరిశీలించిన తర్వాతే అంతిమంగా ఐబిఎసగా నిర్ధారించుకోవాలి.

లక్షణాల ఆధారంగానే చికిత్స

ఐబిఎస్‌లో విరోచనాలు, మలబద్ధకం ప్రధాన లక్షణాలు కాబట్టి వాటి మీదే చికిత్సా విధానం ఆధారపడి ఉంటుంది. మానసిక ఒత్తిడి, ఆందోళన, కుంగుబాటు లాంటి మనసుతో ముడిపడిన సమస్యలకు చికిత్స తీసుకుంటూనే, అదనంగా ఐబిఎస్‌కు మందులు వాడుకోవాల్సి ఉంటుంది. మలబద్ధకం ఉన్న వారు ఆహారంలో పీచు పెంచుకోవడం కోసం తాజా పండ్లు, కూరగాయల మోతాదును పెంచాలి. అలాగే అదే తరహా సప్లిమెంట్లు కూడా వాడుకోవాల్సి ఉంటుంది. అలాగే కొందరి పేగులు కొన్ని పిండిపదార్థాలను శోషించుకోలేవు. దాంతో ఆ పదార్థాలు పేగుల్లో కుళ్లిపోతూ కడుపుబ్బరం, ఇతరత్రా జీర్ణసమస్యలను పెంచుతాయి. కాబట్టి ఆ పిండిపదార్థాలు కలిగిన పదార్థాలను మానుకుని, అవి లేని ఆహారాన్ని ఎంచుకోవలసిన అవసరం ఉంటుంది. ఇంకొందరికి లాక్టోజ్ ఇంటాలరెన్స్ వల్ల జీర్ణ సమస్యలు వేధిస్తాయి. కాబట్టి పాల ఉత్పత్తులను మానుకోవడం ద్వారా ఐబిఎస్ లక్షణాలను అదుపు చేసుకోవచ్చు. అలాగే ఒత్తిడి, మానసిక కుంగుబాట్లను తగ్గించుకోవడం కోసం క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ ఉండాలి. అలాగే కడుపు నొప్పి ఉన్నవారికి కొన్ని మందులను కూడా వైద్యులు సూచిస్తారు. అలాగే డయేరియాకు కూడా మందులు వాడుకోవలసి ఉంటుంది. మానసిక సమస్యలు తీవ్రతను బట్టి మానసిక నిపుణులను కూడా సంప్రదించాల్సి ఉంటుంది.

### ఐబిఎస్‌ను నిర్ధారించే... 'రోమ్ 4 ప్రమాణాలు'

ఇరిటబుల్ బోవెల్ సింగ్రోమ్ జీర్ణాశయ సమస్యను కచ్చితంగా నిర్ధారించడం కోసం, యునైటెడ్ స్టేట్స్, నార్త్ కరలైనా, రాలీలో ఉన్న రోమ్ ఫౌండేషన్ అనే సంస్థ, 'రోమ్ 4 ప్రమాణాలను' నిర్దేశించింది. వీటినే ప్రపంచవ్యాప్త వైద్యులందరూ అనుసరిస్తూ ఉంటారు. ఈ సంస్థ సూచించిన మార్గదర్శకాలు ఏవంటే... ఆరు నెలల పాటు పొట్టలో నొప్పితో పాటు, కనీసం మూడు నెలలుగా వారంలో కనీసం ఒక రోజు ఈ క్రింది వాటిలో ఒకటి లేదా రెండు లక్షణాలతో ఆ నొప్పి ముడిపడి ఉండాలి.

# ఎండ నుంచి అండ వేసవి ఆహారం



ఎండ తీవ్రత రోజు రోజుకూ పెరిగిపోతోంది. ఇలాంటి వేడి వాతావరణంలో ఎవరు ఎలాంటి ఆహారం తీసుకోవాలో, ఎండదెబ్బకూ, డీహైడ్రేషన్‌కూ గురి కాకుండా ఉండడం కోసం ఎలాంటి ఆహారనియమాలు పాటించాలో వైద్యులు వివరిస్తున్నారు. వేసవిలో ఎండ వేడి నుంచి ఉపశమనాన్ని అందించే చల్లని పదార్థాల కోసం గాలిస్తూ ఉంటాం. కానీ ఐస్‌క్రీమ్ ఇష్టంగా తింటాం తప్ప అంతకంటే మెరుగ్గా శరీరాన్ని చల్లబరిచే కీరా జోలికి వెళ్లం. దాహార్తిని తీర్చడంతో పాటు లవణాలను భర్తీ చేసే కొబ్బరినీళ్లకు బదులుగా ఫ్రీజర్‌లో చల్లబరిచిన శీతల పానీయాలను ఆబగా తాగేస్తూ ఉంటాం. నిజానికి శరీరంలో నీటి శాతాన్ని భర్తీ చేసి, డీహైడ్రేషన్ నుంచి రక్షణనిచ్చే ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలు కూడా మన చుట్టూరా ఎన్నో ఉన్నాయి. దాహార్తిని తీర్చే మజ్జిగ, రాగి జావ, పండ్ల రసాలు, కొబ్బరినీళ్లతో పాటు చలువ చేసే పెరుగు, కూరగాయలు, ఆకుకూరలు కూడా మనకు అందుబాటులో ఉంటున్నాయి. అయితే వేసవి ఎండకూ, వేడికీ బహిర్గతమయ్యే తీవ్రతలు పరిస్థితులను బట్టి మారుతూ ఉంటాయి. ఇంటిపట్టున ఉండే వారు, బడికెళ్లే పిల్లలు, ఎక్కువగా ప్రయాణాలు చేసేవారు ఈ కాలంలో భిన్నమైన ఆహార నియమాలను పాటించాల్సి ఉంటుంది.

ఇంటిపట్టున ఉంటే...

ఇంటిపట్టున ఉన్నంత మాత్రాన ఎండ ప్రభావం నుంచి తప్పించుకున్నాం అనుకోడానికి వీల్లేదు. ఇంట్లో ఉన్నప్పటికీ సాయంత్రానికి నీరసించిపోతుంటే, నీరు ఎక్కువగా ఉండే పుచ్చ, దోస, తర్బూజ లాంటి పండ్లు తింటూ ఉండాలి. తరచూ నీళ్లు తాగుతూ డీహైడ్రేషన్‌కు గురి కాకుండా చూసుకోవాలి. వంటల్లో కారం, ఉప్పు, మసాలాలు బాగా తగ్గించాలి. సలాడ్స్, కూరగాయలు, ఆకుకూరలు, పెరుగు, తేలికగా అరిగే వీలున్న పదార్థాలు తీసుకోవాలి. మాంసాహారం తగ్గించాలి. నీరు ఎక్కువగా ఉండే బీరకాయలు, సొరకాయలు, పొట్లకాయలు లాంటివి ఎక్కువగా తీసుకుంటూ ఉండాలి. కీరా, క్యారట్, లెట్యూసలతో సలాడ్స్ చేసుకుని తింటూ ఉండాలి. అలాగే కొబ్బరినీళ్లు, పండ్లరసాలు, మజ్జిగ తరచూ తీసుకోవచ్చు. టీ, కాఫీలు తగ్గించి, హెర్బల్ టీ తీసుకోవాలి. ఉదయం అల్పాహారంలో కూడా నూనెలో వేయించిన పూరీలు, వడలకు బదులుగా ఇడ్లీలు, ఓట్స్ పోరిడ్జ్ లాంటివి తీసుకోవాలి. చికెన్, చేపలు తక్కువ మసాలాలతో వండుకుని తీసుకోవచ్చు.

బడికెళ్లే పిల్లల కోసం...

ఈ కాలంలో పిల్లలు కూల్‌డ్రింక్స్, ఐస్‌క్రీమ్స్ తినడానికి ఎక్కువగా ఇష్టపడుతూ ఉంటారు. కానీ వీటి తయారీలో ఉపయోగించే కలుషిత నీళ్లు, పాలపదార్థాలు, కృత్రిమ రంగుల వల్ల పిల్లల్లో టాన్సిల్స్, గొంతు ఇన్‌ఫెక్షన్లు వచ్చే అవకాశాలుంటాయి. కాబట్టి ఇంట్లో తయారుచేసి ఫ్రూట్ సలాడ్స్, కస్టర్డ్, పాయసం లాంటివి ఇవ్వాలి. చక్కెర కలపని పండ్ల రసాలు ఇవ్వాలి. సాధారణంగా పిల్లలు దాహాన్ని నిర్లక్ష్యం చేస్తూ ఉంటారు. డీహైడ్రేషన్‌కు గురైనా దాని గురించి పిల్లలకు అవగాహన లేక నీరసించిపోతూ ఉంటారు. కాబట్టి పెద్దలు అప్రమత్తంగా వ్యవహరిస్తూ, పిల్లలు సరిపడా నీళ్లు తాగేలా చూసుకోవాలి. అలాగే లంచ్ బాక్సుల్లో తప్పనిసరిగా సలాడ్స్, పండ్ల ముక్కలు, పెరుగు పెడుతూ ఉండాలి. ఇంట్లో రస్నా, కృత్రిమ పండ్లరసాలకు బదులుగా నిమ్మరసం, కొబ్బరినీళ్లు, మజ్జిగ, సబ్జా లాంటివి పిల్లలకు అలవాటు చేయాలి. పిల్లలు తరచూ స్నాక్స్‌లో భాగంగా ఉప్పని చిప్స్ తింటూ ఉంటారు. ఇలాంటి వాటి వల్ల శరీరం డీహైడ్రేషన్‌కు గురవుతుంది. కాబట్టి పిల్లలకు వీటిని అందుబాటులో ఉంచకూడదు. ఈ కాలంలో పిల్లలకు జీర్ణసమస్యలు రాకుండా, ఎలక్ట్రొలైట్స్ సంతులనం కోసం మామిడి, పుచ్చ, తర్బూజా లాంటి తాజా పండ్లు, సలాడ్స్ తినిపించాలి.

ఎండకు ఎక్కువగా బహిర్గతమయ్యేవారు...

మార్కెటింగ్ వృత్తిలో ఉన్నవారు, ఎక్కువగా ప్రయాణాలు చేసే వారు తప్పనిసరిగా నీళ్లు, మజ్జిగ, నిమ్మరసం వెంట తీసుకువెళ్లాలి. ఇంటిపట్టున ఉండేవారు రోజుకు 8 నుంచి 10 గ్లాసుల నీళ్లు తీసుకుంటే సరిపోతుంది. కానీ ఎక్కువగా బయట తిరిగేవాళ్లు అంతకంటే ఎక్కువ నీళ్లు తాగాలి. బయటి ఆహారం బాగా తగ్గించి, ఇంటి ఆహారానికే ప్రాధాన్యం ఇవ్వాలి. బయట తిరిగేవాళ్లు ఎప్పుడు డీహైడ్రేషన్‌కు గురవుతారో, ఎప్పుడు ఎండదెబ్బ బారిన పడతారో చెప్పలేం. కాబట్టి బయటకు వెళ్లే ముందు, బయటకు వెళ్లిన ప్రతి గంటకూ నీళ్లు తాగుతూనే ఉండాలి.

# విస్తృతంగా కార్డెన్ సెర్చ్ తనిఖీలు .

- అనుమానితుల ఇళ్ళలో తనిఖీలు.

-అల్లర్లు.. గొడవల జోలికి వెళ్ళకండి.

- చట్టవ్యతిరేక కార్యకలపాలకు దూరంగా ఉండండి.



కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు శాంతిభద్రతల పై కర్నూలు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేసి నేర రహిత జిల్లా గా తీర్చిదిదాలనే లక్ష్యంతో పని చేస్తున్నారు. ఈ సంధర్భంగా శనివారం కర్నూల్ డీఎస్పీ బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు సబ్ డివిజన్ సిఐలు, ఎస్సైలు, స్పెషల్ పార్టీ , ఆర్మ్డు పోలీసులు బృందాలుగా ఏర్పడి కర్నూలు నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. రౌడీషీటర్స్, అనుమానితులు, ట్రబుల్ మాంగర్స్ మొదలగు వారి ఇళ్ళల్లో తనిఖీలు నిర్వహించారు. వీకర్ సెక్షన్ కాలనీ వీధిలలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా ఎరుకలి నరసింహ వద్ద 20 ప్యాకెట్ల స్టోర్ రైస్ లభించగా కేసు నమోదు కోసం స్వాధీనం చేసుకున్నారు. వాహన పత్రాలు సరిగా లేని 10 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. వీకర్ సెక్షన్ కాలనీ సెంటర్ లో ప్రజలతో కర్నూలు డిఎస్పి బాబు ప్రసాద్ సమావేశం నిర్వహించారు. ఎవరూ కూడా చట్ట వ్యతిరేక కార్యక్రమాల జోలికి వెళ్ళకూడదని, నేరాలు చేసే వారి గురించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని స్థానిక పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ తనిఖీలలో కర్నూల్ నాల్గవ పట్టణ సిఐ మదు సుధన్ గౌడ్ , కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్, కోడుమూరు సిఐ తబ్రేజ్ మరియు కర్నూలు సబ్ డివిజన్ ఎస్ఐలు , సిబ్బంది పాల్గొన్నారు.



# ఆలూరులో మెగా వైద్య శిబిరం

# ఉచిత కంటి ఆపరేషన్లు వైద్య శిబిరము

ఆలూరు : ఆలూరు పట్టణం నందు మెగా కంటి ఉచిత ఆపరేషన్లువిశ్వభారతి కంటి ఆస్పత్రి వైశ్య సంఘము ఆలూరు వారి సహకారముతో క్యాంపు . సోమవారం శ్రీ కన్యాక పరమేశ్వరి దేవస్థానము .వాసవి కళ్యాణ మం డపము నందు ఉచిత కంటి ఆపరేషన్ కొరకు వచ్చువారు తమ ఒరిజినల్ ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, పాస్పోర్ట్ సైజు కలర్ ఫోటోలు-2, సెల్ ఫోన్ నెంబర్ తమవెంట తెచ్చుకోవలెను. ఎంప్లాయిస్ హెల్త్ కార్డ్ ద్వారా కంటి ఆపరేషన్స్ ఉచితంగా చేయబడును. ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించిరావలెను. పిల్లలు, పెద్దలు మరియు వృద్ధులకు అందరికి కంటి సంబధిత సమస్యలు వైద్యనిపుణులుచే ఉచితంగా కంటి పరీక్షలు చేయబడును. శిబిరములో కంటి ఆపరేషన్ అర్హులైనవారిని అదే రోజు కర్నూలుకి తీసుకువెళ్ళి విశ్వభారతి కంటి ఆస్పత్రి నందు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయబడును. మరియు వారిని స్వగృహం నందు చేర్చబడును. ఉచిత బస్సు మరియు భోజన సౌకర్యం కల్పించబుడును. ఆపరేషన్లు కొరకు వెళ్ళినవారికి కర్నూలులో భోజనము, వసతి, ఇతర సౌకర్యములు ఉచితముగా కల్పించబడును. కంటి ఆపరేషన్ చేయించుకొని వచ్చినవారు ఖచ్చితముగా వైద్య నిపుణులు ఇచ్చిన తేదినాడు మరలవచ్చి కంటి పరీక్ష చేయుంచుకొనవలెను. వివరములకు సంప్రదించండి: క్యాంపు ఇన్చార్జ్: కురుబ బండయ్య 832 805 3652/9381288458 .

# బాబు జగ్జీవన్ రావ్ 117వ. జయంతి సందర్భంగా.





ఆత్మకూర్ : నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో స్థానిక పాత బస్టాండ్ ఆవరణంలోని అంబేద్కర్ భవనమందు ఎమ్మార్పీఎస్ నాయకులు. మాల మహానాడు నాయకులు బాబు జగజీవన్ రావ్ 117వ. జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆ మహనీయునికినివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు చిలుక రాబిన్ సన్ మాదిగ మాట్లాడుతూ. దళితుల కోసం పోరాడిన యోధుడు జనం కోసమే జీవితాన్ని సంపూర్ణంగా అంకితం చేసిన జగజ్జివన్ రావ్ఆయన జయంతి నేడు . 1908 ఏప్రిల్ 5న బీహార్లో జగజీవన్ రావ్ చాండ్ వార్ లో పుట్టాడు 50 ఏళ్ల రాజకీయ జీవితం పోరాటానికి అంకితం చేశాడు 1919లో ప్రాథమిక విద్య 1920లో పాఠశాల విద్యా పూర్తి చేసి 1926 ప్రథమ స్థానంలో మెట్రిక్యులేషన్ పూర్తి చేశాడు .1931 లో కలకత్తా యూనివర్సిటీ నుంచి బీఎస్సీ పూర్తి చేశాడు సామాజిక ఉద్యమాలు చేశాడు. స్వతంత్ర పోరాటంలో భాగస్వామి అయినాడు 30 ఏళ్ల పాటు కేంద్ర స్థాయిలో ఉన్నత పదవులు పొందినాడు 27 సంవత్సరాల వయసులోనే 1935లో బీహార్ నుంచి ఎమ్మెల్యేగా జగజీవన్ రావ్ గెలుపు పొందినాడు. అప్పటినుంచి ఓటమి ఎరుగని నాయకుడిగా 1986 వరకు 50 ఏళ్ల పాటు ఎంపీగా కొనసాగి ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్నాడు కాంగ్రెస్ నెహ్రూ క్యాబినెట్లో తక్కువ వయసున్న మంత్రి ఆయననే. రక్షణ మంత్రిగా. వ్యవసాయ మంత్రిగా రవాణా మంత్రిగా .కమ్యూనికేషన్లు. రైల్వే. ఫుడ్. వ్యవసాయం రక్షణ శాఖలు ప్రధానిగాను సమర్థవంతంగా పనిచేసిన నాయకుడు బాబు జగజీవన్ రావ్. కాంగ్రెస్లో నెహ్రూ నమ్మినబంటుగా ఉన్న జగజీవన్ రావ్ 1977 నుంచి 1979 వరకు ఉప ప్రధానిగా బాధ్యతలు చేపట్టాడు మొరార్జీ దేశాయ్ హాయములో ఉప ప్రధానిగా చేశాడు ఎస్సీ ల నుంచి మొదటి దళిత ఉప ప్రధానమంత్రిగా ఎన్నికైనాడు గుర్తింపు తెచ్చుకున్నాడు. ఈ కార్యక్రమములో మాల మహానాడు డివిజన్ అధ్యక్షులు మురహరి మల్లయ్య, జిల్లా అధికార ప్రతినిధి, భాషాపోగుల. దరగయ్య మాదిగ, జిల్లా నాయకులు .నాగయ్య, పెద్ద దేవసాహయం, నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి బి .చిన్నవెంకటరమణ, నియోజక వర్గ కార్యదర్శి,ఎస్.రామారావు, మండల అధ్యక్షులు .పుల్లయ్య మాదిగ, మండల కన్వీనర్ ,ఎం.బాలరాజు మాల మహానాడు నాయకులు, ,చింతలయ్య, కిష్టపర్, . రవి,రాఘవేంద్ర, మండల నాయకులు, రంగస్వామి, శ్యామ్, ముంతాన్న,చిన్నపుల్లయ్య, మోహన్, నాగ ప్రసాద్, విజయ్,మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జీవిత

# చరిత్ర ను పాఠ్యాంశాలలో చేర్చాలి



పత్తికొండ :- : దేశాభివృద్ధి కోసం బాబూ జగ్జీవన్ రామ్ చేపట్టిన సంస్కరణలను భవిష్యత్ తరాలు గుర్తుంచుకోనేలా ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాలుగా రూపొందించాలని బాబు జగ్జీవన్ రామ్ కాలనీ వాసులు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలని కోరారు. శనివారం నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ లోని జగ్జీవన్ రామ్ కాలనీలో నిర్వాహకుడు ఆవుల రత్నం ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు , మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవుల రత్నం మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో కీలక పాత్ర పోషించి, స్వతంత్ర భారతదేశానికి రక్షణ, రైల్వే, కార్మిక, వ్యవసాయ శాఖ లతోపాటు పలు శాఖలకు కేంద్రమంత్రిగా పనిచేసి అనేక సంస్కరణలకు నాంది పలికారని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ నేటి తరాలకు ఆదర్శనీయమైన నేత అని కొనియాడారు. నేటితరం పాఠశాల, కళాశాలల విద్యార్థులు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా సెలవు వినియోగించుకోవడం తప్ప ఆయన గురించి ఏమీ తెలియని వారుగా ఉండడం బాధాకరమన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటాలను తప్పనిసరిగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# కే వి బి పురం లో ఘనంగాఉత్తమ పార్లమెంటేరియన్ మాజీ

# ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రాం118 వ జయంతి వేడుకలు..!!

**టిడిపి నేతలు బాబు జగ్జీవన్ రామ్ సేవలు అభివర్ణన..!!**



కే వి బి పురం : ఉత్తమ పార్లమెంటేరియన్ మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 వేడుకలలో సత్యవేడు నియోజకవర్గం కేవీబీ పురం లో శనివారం టిడిపి నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూడా. బాబూ జగ్జీవన్ రాం (ఏప్రిల్ 5, 1908 – జులై 6 1986) పేరొందిన ఉత్తమ పార్లమెంటేరియన్, స్వాతంత్ర్య సమర యోధుడు మరియు సంఘ సంస్కర్త. బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చాడు. అని అన్నారు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా కూడా వ్యవహరించారు. అయన పట్టుదల నిండిన ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తూ తన రాజకీయ జీవితాన్ని ఆదర్శప్రాయంగా కొనసాగించారు. విద్యావేత్తగా, మచ్చలేని నిస్వార్ధ నాయకునిగా, కరవు కోరల్లో చిక్కిన భారతావనిని వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవాన్ని సాకారం చేసి భారత ఆహార గిడ్డంగుల నేర్పరిచిన భారత దార్శనీకునిగా, బ్రిటిష్ కాలం నాటి రైల్వే వ్యవస్థను ఆధునికీకరించే దిశగా అడుగులు వేసిన రైల్వేమంత్రిగా, కయ్యానికి కాలుదువ్విన శత్రువును మట్టికరిపించి భారతదేశానికి విజయాన్ని అందించిన భారత సేనకు మంత్రిగా ధీరోదాత్తతను ప్రదర్శించి యావత్ భారత్ ప్రజానీకం గుండెల్లో నేటికీ సజీవంగా ఉన్నారు. దూరదృష్టితో దీర్ఘకాలిక ప్రణాళికారచనలో ఆయనకు సాటిరారన్న నాటి నాయకుల మాటలు అక్షర సత్యాలు. చివరికంటూ ఉప్పొంగే ఉత్సాహంతో పనిచేసిన బాబూ జగ్జీవన్‌రామ్ బీహార్ రాష్ట్రంలో షాబాద్ జిల్లాలోని చాందా గ్రామంలో శిబిరాం, బసంతీదేవి పుణ్య దంపతులకు 1908 ఏప్రిల్ 05న జన్మించారు. వీరిది దళిత కుటుంబం కావడంతో నాటి కుల సమాజపు అవమానాల్ని చవిచూశారు. నాటి అంటరాని తనమే జగ్జీవన్ రామ్‌ను సమతావాదిగా మార్చింది. నిరంతరం చైతన్యపూరిత ప్రసంగాలను వినడం, గాంధీజీ నాయకత్వంలో జరిగిన సంపూర్ణ స్వరాజ్య ఉద్యమాలన్ని నిశితంగా గమనించారు. విద్యార్థి దశ నుండే గాంధీజీ (మార్గానికి) అహింసా వాదానికి ఆకర్షితులై 1930లో జరిగిన సత్యాగ్రహోద్యమంలో పాల్గొని లాఠీ దెబ్బలు తిన్నారు. ఒకవైపు "కులం' అణిచివేతను అధిగమిస్తూనే భారత స్వాతంత్ర్య పోరాటంలో మొక్కవోని ధైర్యాన్ని ప్రదర్శించి నాటి జాతీయ నాయకుల్ని సైతం సంభ్రమాశ్చర్యాలకు గురి చేశారు. ఊరికి దూరంగా నెట్టివేయబడ్డ వాడల నుండి ఆత్మవిశ్వాసమనే ఆయుధంతో "కులం' పొరల్ని ఛేదించుకుంటూ రాజకీయాలలో అంచలంచలుగా ఎదిగారు. 1935లో బ్రిటిష్ ప్రభుత్వం కల్పించిన పాలనాధికార అవకాశాన్ని, అందిపుచ్చుకొని 27 ఏళ్ల వయసులోనే బీహార్ శాసనమండలి సభ్యునిగా తన రాజకీయ జీవితాన్ని ఆరంభించి శాసనమండలి సభ్యునిగా, కేంద్రంలో వ్యవసాయ శాఖామంత్రిగా ఆహార శాఖామంత్రిగా, కార్మిక శాఖామంత్రిగా, ఉపాధి పునరావాస మంత్రిగా, రవాణా మంత్రిగా, తంతితపాలా, రైల్వే శాఖా మంత్రిగా ఇంకా కేబినెట్ హోదాల్లో పలు పదవులు అలంకరించి ఆ పదవులకే వన్నెతెచ్చిన జగ్జీవన్ రామ్ అఖండ భారతదేశానికి తొలి దళిత ఉపప్రధానిగా నిజాయితీ, అంకితభావ సేవా తత్పరతలే కవచాలుగా చేసుకొని ఆదర్శప్రాయుడయ్యారు అని తెలిపారు. అందుకే నాటి దేశనాయకులచే ""దేశభక్తుల తరానికి చెందిన మహనీయుడన్న" బిరుదు పొందిన జగ్జీవన్ రామ్ ది క్రమశిక్షణతో (కూడిన) మెలిగిన జీవితం. అర్ధశతాబ్దం పైగా క్యాబినెట్ హోదాలో పలు పదవులు అలంకరించి మచ్చలేని నాయకుడుగా పేరొందిన ఆయన నేటి రాజకీయ నాయకులకు ఆదర్శం కావాలి. బాధ్యతల్ని చిత్తశుద్ధితో, నిబద్ధతగా నిర్వర్తించడమే కాకుండా ప్రశంసార్హంగా మెలగడంలో జగ్జీవన్ రామ్ నేటి యువతకు ఆదర్శం అయ్యారు. ఇది నేటి యువతకు ఉత్తేజాన్నిస్తుంది. ఘనమైన స్వాతంత్ర్య పోరాట చరిత్రలో



చిరస్థాయిగా నిలిచే మహనీయుల సరసన చేరిన జగ్జీవన్ రామ్ దార్శనీకత నేటి పాలకులకు లేకపోవడం దురదృష్టకరం. ఆయన ఆదర్శాలను, నిస్వార్ధ రాజకీయ సేవను అమలు చేయడంలోప్రతి ఒక్క ప్రజాప్రతినిధి ఒక అడుగు ముందుకేయడమే జీవితాన్ని దేశ సేవకే అంకితం చేసి నవ భారత నిర్మాణానికి పునాదులు వేసిన బాబూ జగ్జీవన్‌రామ్ ఆలోచనలు, ఆదర్శవంతమైన జీవితం చిరస్మరణీయమైనది. అతి పిన్న వయస్సులోనే నెహ్రూ తాత్కాలిక మంత్రివర్గంలో (1946) చేరి "బేబి మినిస్టర్'గా పిలవబడ్డ జగ్జీవన్ రాం అనతికాలంలోనే తన పరిపాలనా దక్షత, ప్రజలపట్ల ఎనలేని ప్రేమ, నిస్వార్థ సేవతో అసమాన ప్రతిభ కనబరిచి ఎన్నో ఘన విజయాలు సాధించి తిరుగులేని దేశ నాయకునిగా గుర్తింపుపొందారు. అందుకే ఆయన జీవితం ఓ మహా కావ్యం. ""ఆలోచనల్లో దార్శనీకత, మాటల్లో సూటిదనం, నిర్ణయాల్లో పరిపక్వత, కష్టాల్లో మొక్కవోని ధైర్యం, చర్చల్లో మేధావితనం వంటి లక్షణాలే జగ్జీవన్‌రాంను విలక్షణ నాయకుణ్ణి చేశాయి. ప్రత్యర్థులతో సైతం ఔరా అనిపించుకో గలిగిన రాజనీతజ్ఞత, తర్కం, విషయ పరిజ్ఞానం ఆయన సొంతం. చట్టసభలకు మూడుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికైన బాబూ జగ్జీవన్‌రామ్ మౌనం కూడా ఒక్కోసారి ఎదుటివారిని ఆలోచింపచేసింది. అనర్గళ వాక్పటిమతో, అంబేద్కర్ సమకాలికుడుగా (16 సంవత్సరాల తేడాతో) దళిత హక్కుల పరిరక్షణలో భుజం కలిపి తనదైన కోణంలో దళితోద్ధారకుడుగా పేరొందిన జగ్జీవన్‌రాం ఏనాడూ ఎవ్వరికీ తలవంచని వ్యక్తిత్వంతో చివరికంటా నిలిచాడు. ఇందిరాగాంధీకీ, కాంగ్రెస్‌కు విధేయుడైనప్పటికీ ఏనాడు తలవంచలేదు. తన పదునైన విమర్శలను ఇందిరాగాంధీపై సైతం ఎక్కుపెట్టిన జగ్జీవన్‌రామ్ ఆనాడే "ఆత్మగౌరవం'తో తిరుగులేని ధిక్కారాన్ని ప్రదర్శించారు. వ్యంగ్యంతో కూడిన చమత్కారం ఆయన ప్రసంగాలకు రత్నాలద్దినట్టు ఉంటాయన్న నెహ్రూ మాటలు అక్షర సత్యం. నాటి రాష్ట్రపతి , అనంతపురం జిల్లా వాసి నీలంసంజీవరెడ్డి కి జగ్జీవన్ రామ్ నాకు కాశ్మీర్ నుండి కన్యాకుమారి దాకా ఎంపీలు , అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇస్తున్నారు. నేను పార్లమెంట్ లో సభా నాయకుడిగా బల నిరూపణ చూపిస్తాను. నాకు భారత దేశ ప్రధాని మంత్రి గా అవకాశం ఇవ్వండి అని చెప్పడం జరిగింది. కాని నాటి రాష్ట్రపతి, నాటి కాంగ్రెస్ పార్టీ ప్రతి పక్ష నేత శ్ ఇందరాగాంధీ మాటలు విని. డా.బాబూ జగ్జీవన్ రామ్ కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు కు అవకాశం ఇవ్వకుండా కుట్రతో నాడు పార్లమెంట్ రద్దు చేసాడు చరిత్ర హీనుడు సంజీవ రెడ్డి. దళితులు జనజీవన స్రవంతికి దూరం కావడానికి ఇష్టపడని జగ్జీవన్‌రామ్ సమానత్వం కోసం చివరికంటా పోరాడిన యోధుడుగా చరిత్రలో నిలిచిపోయారు. ప్రజలమధ్య, ప్రజల కొరకు సేవ చేసిన ఆయన "1986 జూలై 6'న ప్రజలకు శాశ్వతంగా దూరమయ్యారు. ఇప్పుడు ఆయన లేకపోవచ్చు కానీ ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు సజీవంగానే ఉన్నాయి. జాతీయవాదిగా, అవిశ్రాంత కృషిసల్పిన దేశ నాయకునిగా మన గుండెల్లో పదిలంగా ఉన్నారన్నది సత్యం. 78 యేళ్ళ ఆయన జీవితంలో 52 ఏళ్ళ రాజకీయ జీవితం ఎంతో విశిష్టమైంది, విలువైంది నేటి తరాలకు ఆదర్శవంతమైనది నేతలు కొనియాడారు. రాజకీయ నాయకుల సైతం బాబు జగ్జీవన్ రామ్ అడుగుజాడల్లో నడవవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నియోజకవర్గ నేత పాలగిరి మల్లికార్జున రెడ్డి తొట్టంబేడు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ నాయుడు మాజీ సర్పంచ్ చె గ రెడ్డి దశ నాయుడు కేశవులు నాయుడు మాజీ సర్పంచ్ మనోహర్ మాజీ జెడ్పిటిసి శ్రీహరి యాదవ్ మాజీ ఎంపీపీ సుబ్రహ్మణ్యం రాయిపేడు సర్పంచ్ బాలాజీ ఆరే సర్పంచ్ దాము ఎస్ ఎల్ పురం బూత్ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సురేష్ బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బాబు యాదవ్ టిడిపి మండల పార్టీ యువత ప్రధాన కార్యదర్శి అయ్యప్ప శేషాద్రి పరంధామరెడ్డి మఠం రమేష్ పెరిందేశం టిడిపి యువత

# ప్రజాక్షేత్రంలో రెండవసారి ఎంఎల్ఏగా గెలిచిన ఆదిమూలంపై ఆరోపణలు చేస్తే సహించం..!!

**ఎమ్మెల్యే ఆదిమూలం మంచితనాన్ని చేతగానితనంగా**

**లెక్కించే వారికి గుణపాఠం తప్పదు..!!**

**దళితులు తిరుగుబాటు చేస్తే**

**ఎలా ఉంటుందో చూపిస్తాం..!!**

**ఎమ్మెల్యే ఆదిమూలం కోసం ప్రాణాలర్పిస్తాం...!!**

**సత్యవేడు నియోజకవర్గంలో పార్టీని భ్రష్టు పట్టిస్తున్న**

**వారిని అధిష్టానం గుర్తించి చర్యలు చేపట్టాలి...!!**

**త్వరలో అధిష్టానం ఎదుట చెరుకు చిట్టా మొత్తం**

**ఆధారాలతో బయటపెడతాం.**



కెవిబిపురం : తిరుపతి జిల్లా సత్యవేడు ఎస్సీ రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గంలో 2024 టిడిపి ఉమ్మడి పార్టీ ఎంఎల్ఏ గా ప్రజాక్షేత్రంలో సత్తా చాటిన కోనేటి ఆదిమూలం పై ఆరోపణలు చేయడం వైసిపికి పనులు కల్పిస్తున్నారని ఫిర్యాదులు చేయడం మానుకోకుంటే ఎన్నికల్లో చెరుకు గుర్తుకు పనిచేసిన చిట్టా మొత్తం అధిష్టానం వద్ద తగు ఆధారాలతో బయటపడతామని టిడిపి నేతలు తీవ్రస్థాయిలో ఆరోపించారు. శనివారం కే వి బి పురం మండల కేంద్రంలో ప్రత్యేక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సత్యవేడు నియోజకవర్గం టిడిపి నేత పాలగిరి మల్లికార్జున రెడ్డి నేతృత్వంలో జరిగిన విలేకరుల సమావేశంలో టిడిపి నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మంచితనాన్ని చేతగానితనంగా భావించి ఎన్నికల్లో ఎంఎల్ఏ ఆదిమూలం లో ఓడించుటకు కంకణం కట్టుకొని ప్రయత్నించినప్పటికీ ప్రజాక్షేత్రంలో జరిగిన ఎన్నికల్లో కోనేటి ఆదిమూలం రెండవసారి ఎంఎల్ఏ గా విజయ ఢంక మోగించడంతో యాతాటి రమేష్ (చెరుకు గుర్తు) కు పని చేసిన వారందరూ తలదించుకున్నారని తీవ్రంగా ఆరోపించారు. 2024 ఎన్నికల్లో వారికి అనుకూలంగా అభ్యర్థికి టికెట్ దక్కకపోవడంతో ప్రస్తుతం ప్రజాక్షేత్రంలో గెలిచిన ఎం.ఎల్.ఎ ఆదిమూలం వైసీపీ నేతలకు పనులు కల్పిస్తున్నారని అధిష్టానానికి ఫిర్యాదు చేసిన వారి చిట్టా మొత్తం అధిష్టానం వద్ద నిప్పుతామని నిప్పులు చెరిగారు. ఒక దశలో ఎంఎల్ఏ ఆదిమూలం కు వ్యతిరేకంగా ఉన్న వారి ఇళ్లను సైతం ముట్టడిస్తామని తెలుగుదేశం పార్టీ దళిత నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సత్యవేడు నియోజకవర్గంలో పార్టీని భ్రష్టు పట్టిస్తున్న వారి ఆట కట్టించాలని అధిష్టానాన్ని వారు కోరారు. వారు అనుకున్న అభ్యర్థికి పార్టీ టికెట్ కేటాయించకపోవడంతో ఇండిపెండెంట్ అభ్యర్థితో చేతులు కలిపి పార్టీని భ్రష్టు పట్టించిన వారే తిరిగి మాజీ ఎమ్మెల్యే హేమలత కు ఇన్చార్జి కోసం ప్రయత్నించడం సిగ్గుచేటని వారు తీవ్రంగా ఆరోపించారు. ఎమ్మెల్యే ఆదిమూలం మెజార్టీతో గెలిచిన తర్వాత హనీ ట్రాప్ లో ఇరికించడం దాన్ని సాకుగా చూపుతూ లేనిపోని ఆరోపణలు చేయడం అధిష్టానానికి ఫిర్యాదులు చేయడం వాట్సాప్ లో యూట్యూబ్ లో పోస్ట్ చేసుకొని పైసాచిక ఆనందం పొందడం తప్ప పార్టీ పరువును కాపాడేవారు ఇలాంటి పనికిమాలిన కార్యక్రమాలకు తెర లేపరని తీవ్రస్థాయిలో ఆరోపించారు. చెరుకు పార్టీకి పనిచేసిన వారు ఎన్ని రకాలుగా అదేపనిగా ఆదిమూలంపై విమర్శలు చేస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం మాత్రం ఏనాడు వారి గురించి పత్రికా సమావేశంలో గానీ అధిష్టానం వద్ద గాని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వద్ద గాని విద్యాశాఖ మంత్రి లోకేష్ వద్ద గాని చెప్పలేదని అలాంటి నీతి నిజాయితీ సేవా దృక్పథం కలిగిన నేతపై (దళిత ఎమ్మెల్యే పై) అది పనిగా ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. దళితులు తిరుగుబాటు చేస్తే ఎలా ఉంటుందో త్వరలో రుచి చూపిస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సర్పంచిగా రాజకీయ జీవితం ప్రారంభించి దళిత బడుగు బలహీన వర్గాల ప్రతినిధిగా పుత్తూరు అంబేద్కర్ సంఘం చైర్మన్ గా అదే విధంగా వైస్ ఎంపీపీగా జడ్పిటిసి గా ఖాదీ, రైల్వే బోర్డు మెంబర్గా శాసన సభ్యులుగా ( రెండుసార్లు) పనిచేస్తున్న అలుపెరగని పోరాట యోధుడు నీతి నిజాయితీతో అన్ని వర్గాల వారి అభివృద్ధి కోసం కృషి చేస్తూ వారి పక్షాన నిలబడుతూ అటు ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ ప్రైవేట్ కార్యక్రమాల్లోనూ 7 మండలాల్లో నిరంతరము పనిచేస్తూ ప్రజల మనిషిగా ఉన్న ఆదిమూలంపై ఓర్వ లేకుండా ఎదురుగా ఏమి చేయలేకుండా ఏదైనా తప్పు ఉంటే ఆధారాలు బయట పెట్టలేని దద్దమ్మల్లాగా ఫిర్యాదులు చేస్తూ పైశాచిక ఆనందాలు పొందుతూ దళిత నియోజకవర్గం లో పెత్తందారి వ్యవస్థలో తీసుకురావడానికి ఇన్చార్జి రూపంలో ప్రయత్నాలు చేస్తే నియోజకవర్గంలోని దళితులు చూస్తూ ఊరుకోమని దళిత నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎమ్మెల్యే ఆదిమూలం సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎక్కడ కూడా మార్చులేకుండా రాజకీయం చేస్తున్నారని ఎలాంటి అవినీతి ఆరోపణలు లేకుండా స్వచ్ఛమైన నేతగా ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో పనిచేస్తున్న విషయం కూడా పార్టీ అధిష్టానానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు విద్యా శాఖ మంత్రి లోకేష్ కు స్పష్టంగా తెలుసు కాబట్టి సస్పెన్స్ ఉన్నప్పటికీ అన్ని కార్యక్రమాల్లో పాల్గొనుటకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని చెరుకు తమ్ముళ్లు గుర్తించాలని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా పనిచేసినప్పటికీ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని సైతం పరిశీలించిన నేపథ్యంలో గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలిచి టిక్కెట్ ఇచ్చి సత్య వేడులో ప్రచారం సైతం ముఖ్యమంత్రి నిర్వహించారని అలాంటి ఎమ్మెల్యే ఆదిమూలంపై పనిగట్టుకొని విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. సత్యవేడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నిరంతరం ప్రజల్లో ఉంటూ ఎలాంటి మచ్చ లేకుండా రాజకీయం చేస్తున్న నేతపై పార్టీ అధిష్టానం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి లోకేష్ పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ తదితరులు ప్రత్యేక దృష్టి పెట్టి ఎమ్మెల్యే పై ఉన్న సస్పెన్షన్ వేటు ఎత్తి, అదేవిధంగా ఫిర్యాదులు చేసే చెరుకు పార్టీ నేతలకు తగిన గుణపాఠం చెప్పాలని వారు కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రైవేట్ కార్యక్రమాల్లో ఎలా హుందాతనంగా అలుపెరగని పోరాట యోధుడు లాగా పర్యటిస్తున్నారో మీరే చూడాలని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో తొట్టంబేడు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ నాయుడు కేశవుల నాయుడు దశనాయుడు చెంగారెడ్డి మాజీ జడ్పిటిసి శ్రీహరి యాదవ్ మాజీ సర్పంచి మనోహర్ మాజీ ఎంపీపీ సుబ్రహ్మణ్యం సర్పంచులు బాలాజీ దాము, కే వి బి పురం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సురేష్ బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బాబు సోషల్ వింగ్ టిడిపి అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్ ఎస్ ఎల్ పురం బూత్ ఇన్చార్జి పి వెంకటేశ్వర్లు జయప్రకాష్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి అయ్యప్ప శేషాద్రి పరంధాంరెడ్డి మఠం రమేష్ పేరుందేశం టిడిపి యువ నేతలు అజిత్

# నాడు గ్రామాల అభివృద్ధి.. నేడు పీ4తో పేదలకు అండ

సమాజం మనకు ఎంత ఇచ్చిందో మనం కూడా సమాజానికి అంత అందించాలి. ఎంత శక్తి ఉంటే ఆ మేరకు మనస్ఫూర్తిగా సాయం చేసేందుకు ముందుకు రావాలి. నేను చేపట్టిన ఈ యజ్ఞానికి (పీ4 కార్యక్రమం) సహకరించే వారందరికీ కూటమి ప్రభుత్వం, సమాజం రుణపడి ఉంటుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడ/చందర్లపాడు, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): ఆర్థికంగా ఎదిగిన ప్ర ఒక్కరూ పేదరిక నిర్మూలనకు చేయూతనందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. గతంలో తాను జన్మభూమి కార్యక్రమం నిర్వహించి విజయం సాధించానని, తన పిలుపుతో పెద్దఎత్తున పారిశ్రామిక వేత్తలు, ప్రముఖులు గ్రామాలను అభివృద్ధి చేశారని అన్నారు. ఎప్పటికప్పుడు నూతన ఆలోచనలతో తాను ముందుకు సాగుతానని, ఈ క్రమంలోనే పీ4 కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. సమాజంలో ఎదిగిన ప్రతి ఒక్కరూ వారి వారి స్థాయిలను బట్టి ఈ కార్యక్రమం ద్వారా బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని, భవిష్యత్‌లో వారు సొంత కాళ్లపై నిలబడేలా సాయం చేయాలని అన్నారు. శనివారం ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్ల గ్రామంలో పీ4 కార్యక్రమం కింద ఎంపికైన కుటుంబాలు, పారిశ్రామిక వేత్తలతో చంద్రబాబు సమావేశం నిర్వహించారు. గ్రామంలో మొత్తం 41 బంగారు కుటుంబాలను ప్రభుత్వం గుర్తించి అభివృద్ధి చేసే బాధ్యతను ఐదుగురు మార్గదర్శులకు అప్పగించే కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా బంగారు కుటుంబ సభ్యులతో చంద్రబాబు మాట్లాడించారు. తమ సమస్యలను ఏకరువు పెట్టి, సాయం చేయాలని కోరారు. అనంతరం చంద్రబాబు మార్గదర్శులతో మాట్లాడించారు. క్రక్స్ బయోటెక్ అధినేత రవిచంద్ర మాట్లాడుతూ.. ఇటువంటి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడం గర్వంగా ఉందన్నారు. వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న తాను తృప్తిగా ఉన్నానని, బంగారు కుటుంబాలకు సాయం చేస్తే మరింత తృప్తి చెందుతానన్నారు. గ్రీన్‌వే గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత తోటకూర శ్రీనివాసరావు, అంబా కోచ్ బిల్డర్ అధినేత రామకృష్ణ, కేసీపీ, సెంథినీ ప్రతినిధులు సీఎం చంద్రబాబు ఆలోచనలను కొనియాడారు. బంగారు కుటుంబాలకు సాయం అందిస్తామని ప్రకటించారు. కంపెనీల ప్రతినిధులు కొందరికి సాయం అందించేందుకు అంగీకరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు స్పందించారు. సమాజం మనకు ఎంత ఇచ్చిందో మనం కూడా సమాజానికి అంత అందించాలని, మొక్కుబడిగా ఎవరూ సాయం చేయాల్సిన అవసరం లేదన్నారు. అనంతరం మార్గదర్శులను సీఎం సత్కరించారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని పెద్దఎత్తున పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని కోరారు. నా భర్త కూలి పనులు, నేను కుట్టు పనులు చేసుకుంటున్నాం. మాకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కష్టపడి వారిని చదివించుకుంటున్నాం. సొంత ఇల్లు, ఇంటి స్థలం కూడా లేవు.

## అంజూరు లో పశువుల త్రాగునీరు
# తొట్టెల నిర్మాణాలకు భూమి పూజ



కే వి బి పురం మండలంలోని అంజూరు పంచాయతీలో శనివారం ఉపాధి హామీ పథకంలో భాగంగా పశువుల త్రాగునీరు తొట్టెల నిర్మాణానికి నేతలు అధికారులు భూమి పూజలు నిర్వహించారు. వేసవికాలం దృష్ట్యా ప్రభుత్వం పశువులకు గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీరు తొట్టెలు నిర్మాణానికి నిధులు ఉపాధి హామీ ద్వారా మంజూరు చేసిన నేపథ్యంలో శనివారం అంజూరు పంచాయతీలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మండల పార్టీ అధ్యక్షులు రామాంజుల నాయుడు తిరుపతి పార్లమెంట్ రైతు విభాగం అధ్యక్షులు కనపర్తి గోపీనాథ్ రెడ్డి అంజూరు గ్రామ కమిటీ అధ్యక్షులు గోపి రెడ్డి ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో భాస్కరయ్య జేఈ భాస్కరరావు కే వి బి పురం మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు పావని, మాజీ సర్పంచ్ ముఖేష్ అంజూరు పాలెం గ్రామ కమిటీ అధ్యక్షులు సుధా బూత్ ఇన్చార్జి వెంకటరత్నం టిడిపి నేత జనార్ధన్ బుల్లయ్య రమేష్ పాండు తదితరులు పాల్గొన్నారు



## నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ సోము వీర్రాజు గారిని
# మర్యాదపూర్వకంగా కలిసిన డి.వి.రమణ



తిరుపతి: : మూడు రోజులు పర్యటనలో భాగంగా తిరుపతికి విచ్చేసిన భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి భారతీయ జనతా పార్టీ తరపున ఎన్నికైనటువంటి సోము వీర్రాజు గారిని చంద్రగిరి భారతీయ జనతా పార్టీ నాయకులు డి.వి.రమణ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ గారితో కలిసి సోము వీర్రాజులు గారిని దుశ్యాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా సోము వీర్రాజు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమ కర్ణాటక మద్యం పట్టివేత



ఆలూరు: ఆలూరు నియోజకవర్గంహొళగుంద మండలం జిల్లా అధికారుల ఆదేశం మేరకు ఎస్ఐ దిలీప్ కుమార్ తన సిబ్బందితో గ్రామంలో రైడ్ చేశారు. గజ్జిహళ్లి గ్రామానికి చెందిన వడ్డే కాడ సిద్ధ అనే వ్యక్తిని అదుపులో తీసుకొని అతని వద్ద 65 కర్ణాటక మద్యం 90 ఎం.ఎల్ ఒరిజినల్ ఛాయిస్ విస్కీ టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై దిలీప్ కుమార్ తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ హొలగుంద మండల పరిధిలోని చుట్టూ గ్రామాల్లో ఎక్కడైనా కానీ అక్రమంగా కర్ణాటక మద్యం అమ్మిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని అలాగే అసాంఘిక కార్యకాలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు .

# రోడ్డు భద్రత పై అవగాహన
## కలిగి ఉండాలి :- ఎస్ఐ మల్లికార్జున

తుగ్గలి :- ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పై అవగాహన కలిగి ఉండాలని జొన్నగిరి ఎస్ఐ మల్లికార్జున తెలిపారు. శనివారం తుగ్గలి మండలం జొన్నగిరి గ్రామంలోని ఆటో డ్రైవర్లకు, ద్విచక్ర వాహన దారులకి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెల్మెట్ పెట్టుకొని బైక్ నడపాలని, మద్యం తాగి వాహనాలు నడపరాదని, లైసెన్స్ మరియు ఇన్సూరెన్స్ కల్గి ఉండాలని తెలిపారు. ఆటోలలో పరిమితకి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని, వాహనదారులు నిర్ణీత వేగం లో నడపాలని ఆయన తెలిపారు. పాదాచారులు రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏయస్ఐ భాస్కర్, పోలీసులు జగన్, జనార్దన్ లు ఆటో డ్రైవర్లు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఉరవకొండలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. సభ్యుడు గోపాల్ మాట్లాడుతూ.. దళితులు, అణచివేతకు గురైన వర్గాల వారికి అండగా ఉంటూ వారి హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. కమిటీ సభ్యులు భాస్కర్, మీనుగ భాస్కర్, మధు ప్రసాద్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరవకొండ: రైతుల ఖాతాల్లో నగదు జమ






ఉరవకొండ పరిధిలోని చిన్న ముష్టూరు గ్రామంలో హంద్రీనీవా పిల్ల కాలువ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు రెండో విడత నష్ట పరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని టీడీపీ సీనియర్ నాయకుడు నెట్టెం రాంబాబు తెలిపారు. గ్రామంలోని 28 మంది రైతులకు ప్రభుత్వం నుంచి రూ.1.50 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని చెప్పారు. ఆ మొత్తాన్ని నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారని వివరించారు.

# దళిత విలేకరి పై జెసిబి యజమాని హత్యా యత్నం..

అక్రమ మట్టి తవ్వకాలు చేస్తున్న జె సి బి యజమానులు
ఫోటోలు తీసిన విలేకరిపై హత్యా యత్నం
భయం తో పారిపోయి ప్రాణాలు
కాపాడుకున్నా విలేకరి భీమలింగడు
మాదిగ నా కొడకా ఇప్పుడు తప్పించుకున్నావ్ రిక్కివేసి
చంపేస్తా..అని వార్నింగ్ ఇచ్చిన జె సి బి యజమాని
అక్రమాలను సెల్ ఫోన్ లో తీసినందుకు
పలుమార్లు ఇదే విలేఖరి పై దాడి..
ప్రభుత్వ భూములు, కొండలు, గుట్టలు తవ్వేస్తా నువ్వు
ఎవరు ఫోటోలు తీయడానికి వచ్చావో తెలుసా
అని జెసిబి యజమాని బెదిరింపులు..





దేవనకొండ: చేస్తున్న అక్రమాన్ని సెల్ ఫోన్ లో తీసినందుకు దళిత విలేఖరి భీమన్న పై రక్తం కారేలా జెసిబి యజమాని కన్నప్ప (రిటైర్మెంట్ ఆర్మీ) దాడి చేశారు. ఈ ఘటన దేవనకొండ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. కరిడికొండ గుట్ట, కొండ నుంచి ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఎర్రమట్టి ని ఫ్లాట్ లలోకి తరలిస్తున్న విషయం తెలుసుకున్న (పల్లె సాక్షి) దళిత విలేఖరి శనివారం అక్కడికి వెళ్లి జరుగుతున్న అక్రమ తవ్వకాలను సెల్ ఫోన్ లో చిత్రీకరించాడు. ఇలా చిత్రీకరించినందుకు జెసిబి యజమాని కన్నప్ప దళిత విలేకరిపై రక్తం కారేలా దాడి చేసి చంపడానికి కూడా ప్రయత్నించాడు. మాదిగ నా కొడకా ఇప్పుడు తప్పించుకున్నావ్ మరోసారి రిక్కీ వేసి నిన్ను చంపేస్తా ఎవడికి చెప్పుకుంటావో చెప్పుకోపో. ఊరు వదిలిపోయేటట్లు చేస్తా నిన్ను. ఇలా జెసిబి యజమాని అనడం న్యాయం కాదని స్థానికులు తెలిపారు. విలేఖరి పై జెసిబి యజమాని దాడి చేసిన వీడియోలు, బెదిరించిన వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లుకొడుతున్న విషయం అందరికి తెలిసిందే. వార్త కవరేజ్ కోసం వెళ్లిన విలేకరని చూడకుండా బండరాళ్లతో దాడి చేయడం చర్చనీయాంశంగా మారింది. ఇలా పలుమార్లు ఎర్ర మట్టి, ఇసుక అక్రమంగా తరలిస్తున్న సంఘటనపై పేపర్లో రాస్తే ఇదే విలేఖరి పై దాడి చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. నిత్యం ఎర్ర మట్టి అక్రమ రవాణా జరుగుతుందని, ఈ అక్రమ రావాణా కారణంగా భూగర్భ జలాలు ఇంకి పోయి గ్రామ ప్రజలు ఇబ్బంది పడతారని గ్రహించిన పల్లె సాక్షి రిపోర్టర్ అక్కడికి వెళ్లి అక్రమాలను సెల్ ఫోన్లు బంధించినందుకు రక్తం కారేలా దాడి చేసినట్లు గమనించిన స్థానికులు వివరించారు. ప్రభుత్వ ధనాన్ని దోచుకుపోతున్న ఉన్నతాధికారులు ఈ వైపు కన్నెత్తి చూడకపోవడంపై పలు ప్రశ్నలకు తావిస్తోంది. ఈ అక్రమ రవాణా సంఘటనపై ఆర్డీఓ, ఎమ్మార్వో, ఇరిగేషన్ శాఖ కు పలుమార్లు సమాచారం ఇచ్చిన పట్టించుకోకపోవడం అన్యాయమని జర్నలిస్టు సంఘాలు తెలిపాయి.ఇలా విలేకరిని చూడకుండా దాడి చేయడం పట్ల జర్నలిస్టు సంఘాలు మండిపడ్డాయి. దాడి చేసిన జెసిబి యజమానిపై వీడియోలు, ఫోటోలు ఆధారలతో సహా కలెక్టర్ ను కలిసి వివరిస్తామని జర్నలిస్టు సంఘాలు తెలిపాయి.

## నాటు సారా నిర్మూలనకై నవోదయ
# 2.0 కార్యక్రమాన్ని నిర్వహించుట.





ఆత్మకూరు : గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారు నాటు సారాయి నిర్మూలనకై నవోదయం 2.0 కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా నాటు సారాయి పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు మరియు నాటు సారాయి వల్ల కలిగే అనారోగ్య సమస్యలను ప్రతి గ్రామం నందు ప్రజలకి ప్రచార రథం ద్వారా అవగాహన కల్పించుట అలానే గ్రామ మరియు గ్రామ పరిసర ప్రాంతాలలో ఎవరైనా నాటు సారాయిని తయారు చేసిన చేసిన నిల్వచేసిన మరి అమ్మకాలు జరిపిన సమాచారం కొరకు టోల్ ఫ్రీ నెంబర్. 14405 సమాచారం ఇవ్వవలసిందిగా కోరడమైనది. ఎవరైనా అటువంటి నాటుసారైనా అమ్మడం గాని చేయడం గాని రవాణా చేయడం గాని చేసిన యెడల వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయి.

## జిల్లా ప్రజాపరిషత్ కో అప్టెడ్ మెంబర్గా ఏకగ్రీవంగా ఎన్నికైన
## మదరాన్ ఇలియాజ్ ఖాన్.




ఆత్మకూరు : నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గంఆత్మకూరు పట్టణంలోని స్థానికవైఎస్ఆర్సిపి కార్యాలయం నందు జిల్లా ప్రజా పరిషత్ కో ఆప్టెడ్ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మదరా?న్ ఇలియాజ్ ఖాన్ మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శిల్పా భువనేశ్వర్ రెడ్డి. మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐ వి ఆర్ ఎస్ కాల్స్ పై పారిశుధ్య
# కార్మికులు అప్రమత్తంగా ఉండండి..!!

ప్రభుత్వం చే సెలెక్ట్ అయిన పంచాయతీల్లో పరిశుభ్రమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయండి..!!

ఆదివారం, రాగిగుంట లో పారిశుద్ధ్య నిర్వహణను తనిఖీ చేసిన డి ఎల్ పి ఓ ప్రభు రెడ్డి





కెవిబిపురం : ప్రభుత్వం నుంచి వచ్చే ఐ వి ఆర్ ఎస్ కాల్స్ పై అప్రమత్తంగా ఉండాలని అదే విధంగా ఐవిఆర్ఎస్ కాల్స్ పై కె వి బి పురం మండలంలోని రాగిగుంట ఆదవరం పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు సిబ్బందికి డిఎల్ పి ఓ ప్రభు రెడ్డి అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పారిశుద్ధ్య నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిన నేపథ్యంలో ఎంపీడీవో రాధా రాణి నేతృత్వంలో ఈవోపీఆర్డి వల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి అంజూరు రాగిగుంట ఆదవరం పంచాయతీలను సెలెక్ట్ చేసి జిల్లా అధికారులకు నివేదికలు సమర్పించిన నేపథ్యంలో నాలుగు పంచాయతీల్లో పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడంలో భాగంగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిన నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణ ఎలా జరుగుతుందో అధికారుల పర్యవేక్షణతో పాటు ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ సైతం వస్తాయని అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎల్ పి ఓ ప్రభు రెడ్డి వల్లి పంచాయతీల్లో జరుగుతున్న పరిశుద్ధ నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికులకు తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా వేయుటకు ప్రభుత్వం అందించిన చెత్తబుట్టలను అందించారు ఈ సందర్భంగా తడి చెత్త పొడి చెత్త వలన కలిగే ప్రయోజనాలను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పించారు

## 30 రకాల (పి ఎం డి ఎస్) విత్తనాలు తో
# మనభూమి మన ఆరోగ్యం కాపాడుకుందాం








కే వి బి పురం శ్రీ కాళహస్తి డివిజన్ కే వి బి పురం మండలం తిమ్మసముద్రం యూనిట్ తిమ్మసముద్రంలో గ్రామ సమైక్య వారి సహకారంతో పిఎండిఎస్ కిట్లను తయారుచేసి ఉపయోగాలను మాస్టర్ ట్రైనర్ ఎం వెంకటాచలం తెలపడం జరిగింది గ్రామంలో ఉన్న ప్రతి సంఘ సభ్యురాల భూమిలో పిఎండిఎస్ 30 రకాలు విత్తనాల ను చల్లించి మొక్కల వేరు వ్యవస్థ ద్వారా భూమికి పోషకాలను మరియు గాలిలోని కార్బన్ డయాక్సైడ్ ను భూమిలోకి పంపే ప్రక్రియ జరుగుతుందని తద్వారా హ్యూమస్ తయారవుతుందని తెలపడం అయినది గ్రామ సర్పంచ్ ఎర్రం దొరబాబు నాయుడు రైతులతో అందరూ కలిసి ప్రకృతి వ్యవసాయం చేయాలని మాట్లాడడం రైతులకి కిట్లు పంపిణీ చేయడం జరిగింది యూనిట్ ఇంచార్జ్ కే గీత ఐ సి ఆర్ పి టి లోకేష్ వసంతరావు సంఘమిత్ర కె రమేష్ తదితరులు పాల్గొన్నారు

## తితిదే ఆధ్వర్యంలో నాలుగు
# కేంద్రాల్లో శ్రీరామ నవమి వేడుకలు



ఏప్రిల్ 05, కర్నూలు :- తిరుమల తిరుపతి దేవస్థానములు వారి ఆర్థిక సహకారంతో ఎస్సీ, ఎస్టీ మత్స్యకారుల ప్రాంతాలలో నిర్మాణమైన శ్రీ రామాలయం మరియు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానాలలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో నాలుగు కేంద్రాలలో శ్రీరామనవమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొలిమిగుండ్ల మండలం, నందిపాడు గ్రామంలోని శ్రీరామాలయం, కొలిమిగుండ్ల మండలం, బెలుం సింగవరం గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం, ఆళ్లగడ్డ మండలం, బత్తలూరు గ్రామంలోని శ్రీ కోదండ రామాలయం, కొత్తపల్లి గ్రామం మరియు మండలం, శ్రీభ్రమరాంబ చెంచుగూడెంలోని శ్రీ రామాలయాలలో ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తిరుమల నుండి వచ్చిన రక్షాకంకణాలు, గోవింద నామాలు కార్డులు, కుంకుమ ప్రసాదంతోపాటు వడపప్పు, పానకం, భజన, అలంకరణ తదితరాలకోసం 3000-00 రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విశ్రాంత వైద్య అధికారి డాక్టర్ పూజారి మోక్షేశ్వరుడు, కొత్తపల్లి శ్రీ రామాలయం కమిటీ అధ్యక్షుడు హనుమంత రెడ్డి, ఆయా ఆలయాల అర్చకులు శ్రీనివాసులు, ప్రతాప్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం.

యువత ఆదర్శంగా తీసుకోవాలి.

బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.



కర్నూలు క్రైమ్ :: భారత తొలి దళిత ఉప ప్రధాన మంత్రి, సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సంధర్భంగా శనివారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పోలీసు అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్ , అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా , ఎ ఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ లు హాజరై మాట్లాడారు. దేశంలో వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించి, హరితవిప్లవానికి సహాయ సహకారాలు అందించారని , అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమ కోసం అలుపెరుగని కృషిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐలు జావేద్, నారాయణ, సోమశేఖర్ నాయక్ , ఆర్ ఎస్సైలు , ఎఆర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## మహిళల్లో నిద్రాణమై ఉన్న
# దేశభక్తిని తిరిగి జాగృతం చేయాలి

కర్నూలు : రాష్ట్ర సేవికాసమితి ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది ఉత్సవం కర్నూలు నగరంలోని విద్యానగర్ మాంటెస్సోరి పాఠశాల నందు నిర్వహించడమైనది. రాష్ట్ర సేవికా సమితి ప్రారంభమై 90 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నగర వీధుల గుండా పథ సంచలన కార్యక్రమం విద్యానగర్ మాంటిస్సోరి స్కూల్ నుంచి ప్రారంభమై రాజవిహార్ సర్కిల్, మౌర్య ఎన్ కూడలి, ఫైరోట్ జంక్షన్, ఎస్సీ కాంప్లెక్స్ మీదుగా గాంధీనగర్ నుండి మాంటిసోరి స్కూలు వరకు సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన సమితి ప్రాంత సహకార్యవాహిక ఉజ్వల మాట్లాడుతూ భారతీయ మహిళల్లో నిద్రాణమై ఉన్న దేశభక్తిని తిరిగి జాగృతం చేసే పనిని సమితి స్వీకరించిందని ఈ కార్యంలో 90 సంవత్సరాలుగా నిరంతరం పనిచేస్తున్నదని తెలియజేశారు శ్రీరాముడు నిర్వహించిన ధర్మ రక్షణ కార్యక్రమానికి వెన్నుదన్నుగా కౌసల్య సీత అందించిన సహకారమే మూలమని పాండవుల ధర్మపోరాటానికి ద్రౌపది అండగా నిలిచిందని పురుషుడు యొక్క విజయానికి స్త్రీ యొక్క అండదండలు అవసరమని దానికి తగినట్లుగా మహిళలు శారీరకంగా మానసికంగా దృఢంగా తయారవ్వాలని పిలుపునిచ్చారు ప్రస్తుత సమాజంలో స్త్రీలు గృహ విధులను సమర్ధంగా నిర్వహించుకుంటూ నే సమాజ రక్షణ దేశ రక్షణ స్వీయ రక్షణతో పాటు నేటి పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేలా తయారవ్వాలని అందుకు రాష్ట్ర సేవిక సమితి మహిళలకు శిక్షణతో పాటు శారీరక మానసిక వికాసానికి తగిన శిక్షణ అందిస్తూ గత 90 సంవత్సరాలుగా కృషి చేస్తున్నదని తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీమతి స్వర్ణలత మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో హిందూ కుటుంబాలలో ముఖ్యంగా పిల్లలు తమ సంస్కృతి సంప్రదాయాలను విస్మరించారని కట్టుబొట్టు అన్ని మర్చిపోయారని వీటిని సంస్కరించాలంటే అది కేవలం తల్లి వల్లనే సాధ్యం అని చెప్పారు కాబట్టి తల్లులు ఈ బాధ్యతను స్వీకరించాలని తమ పిల్లలను సంస్కారవంతులుగా సంస్కృతి సాంప్రదాయ ధర్మ రక్షకులుగా తయారు చేయాలని రాష్ట్ర సేవికాసమితి ఇలాంటి సంస్కారాలను ఇవ్వడం చాలా సంతోషదాయకమని చెప్పారు. కార్యక్రమం నందు కర్నూలు నంద్యాల జిల్లాల నుండి పూర్ణ గణవేష్ ధారి సేవికలు 215 మంది పాల్గొన్నారు. ఇతర అతిథులు 250 మంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సే వికాసమితి కర్నూలు విభాగ కార్యవాహిక మాననీయ జి.ఎన్ విశాలాక్షమ్మ రాష్ట్ర సేవిక సమితి కర్నూల్ జిల్లా కార్యవాహిక మా అన్నయ్య జి వసంత లక్ష్మి పాల్గొన్నారు.






## నాలుగవ వార్డు 81వ బూతు ఏబీఎన్ పాలెం నందు టిడిపిసభ్యత్వం కార్డులుపంచుట.



ఆత్మకూరు : గౌరవనీయులైన శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అదేశాల మేరకు ఆత్మకూరు పట్టణం నందు 4వ వార్డు, 81 బూత్, ఎబియమ్ పాలెం నందు టిడిపి సభ్యత కార్డు పంచడం జరిగింది.. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు బూత్ ఇంచార్జి ఎ. రమేష్, ఎ. అశోక్, ఎం. దాసు,కే. మధు,ఎ. హరీష్ కుమార్ పాల్గొన్నారు.

## మేరునగధీరుడు బాబు జగ్జీవన్ రామ్



కర్నూలు సిటీ : మేరునగధీరుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ని కర్నూలు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని గారు కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ బీహార్ రాష్ట్రం చాంద్వా జిల్లాలో జన్మించారని ఆయన స్వాతంత్ర్య సమరయోధుడు మరియు సంఘ సంస్కర్త భారత పార్లమెంటులో సుమారు 40 ఏళ్ళ పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించారని మరియు ఉప ప్రధానిగా వ్యవహరించారని జిలాని భాష అభిప్రాయ పడ్డారు. విద్యార్థి దశ నుండి గాంధీజీ అహింసా వాదానికి ఆకర్షితులై 1930 లో జరిగిన సత్యాగ్రహోద్యమంలో పాల్గొని లాఠీ దెబ్బలు తిన్నారని జగ్జీవన్ రామ్ గారు అనతి కాలంలోనే తన పరిపాలనా దక్షత ప్రజల పట్ల ఎనలేని ప్రేమ నిస్వార్థ సేవతో అసమాన ప్రతిభ కనబరిచి ఎన్నో ఘన విజయాలు సాధించి తిరుగులేని నాయకునిగా గుర్తింపు పొందారని చట్టసభలకు మూడుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికై సంచలనం సృష్టించారని శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రసంగించారు. నాయకులు కార్యకర్తలు ముందుగా ఐదు రోడ్ల సర్కిల్ నందలి జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం నందలి జగ్జీవన్ రామ్ చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర బాబు, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, కోడుమూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎస్సీ బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, కేకేసి జిల్లా చైర్మన్ ఎజాస్ అహ్మద్, జిల్లా మహిళా కాంగ్రెస్ ఎస్ ప్రమీల, కాంగ్రెస్ నాయకులు ఖాద్రి పాషా, జి వెంకటస్వామి, ఈ లాజరస్, సయ్యద్ నవీద్, డబ్ల్యూ సత్యరాజు, బి సుబ్రహ్మణ్యం, ఎన్ సుంకన్న, అబ్దుల్ హై ఆర్ ప్రతాప్, వసీం, దూద్ పిరా, రంగస్వామి కేశవరెడ్డి, అభి నాయుడు, అన్వర్ మొదలగువారు పాల్గొన్నారు.

## వసతి గృహాన్ని విజిట్ చేసినా యస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి



: కర్నూలు : పంచలింగాల గ్రామంలో ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్ గురుకుల మైనారిటీ బాలికల వసతి గృహాన్ని సందర్శించిన యస్సీ యస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి మరియు జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధ వసతి గృహాన్ని విజిట్ చేసి అక్కడ ఉన్న బాలికలతో మాట్లాడి వారి




సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగినది. అలాగే అక్కడ ఉన్నటువంటి వర్కర్స్ టీచర్స్ లతో మాట్లాడటం జరిగింది .వారి మెనూను పరిశీలించడం జరిగింది వారితో కలిసి దళిత వీర మహిళ ఝాన్సీ రాజ్య మహిళా సైన్యాధికారి ఝల్కారి బాయి కోరి 167 వ వర్ధంతి కార్యక్రమాన్ని విద్యార్థినిలతో జరుపుకోవడం జరిగింది.

## సిఎంఆర్ ఎఫ్? 75,440 చెక్కును పంపిణీ చేసిన ఆర్థిక శాఖ మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్ గారు!!



ఉరవకొండ నియోజకవర్గం : వజ్రకరూరు మండలం చాబాల గ్రామం చెందిననక్కుల కొమ్మే కేశన్నకు?75,440.00 శనివారం నాడు మంత్రిగారి క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ ( సీఎం రిలీఫ్ ఫండ్) ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ గారు చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ గారు మాట్లాడుతూ ప్రభుత్వం కష్టాల్లో ఉన్న వారికి వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మెరుగైన చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థిక సాయం అందించి ఆదుకుంటుందన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మంత్రి గారికి సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సి. ఎర్రి స్వామి గారు, చాబాల గ్రామ కమిటీ అధ్యక్షుడు జే. లింగమూర్తి గారు, ఎన్ మహేష్, కే.వన్నర్జన మరియు తదితరులు పాల్గొన్నారు... ????

## ఇనాం భూముల నుండి రైతులకు విముక్తి కల్గించండి.



కర్నూలు : : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లో పూర్వం కులావృతుల పేరుతో భూములు కేటాయించినరు. సాగులో కొన్ని ఏళ్ల నుండి పొలం సాగులోఉన్నారు, పట్టాదారు పాస్ బుక్కులు వున్నప్పటికి, బ్యాంకు రుణాలు తీసుకోని రైతులు సాగు చేస్తున్నారు. ప్రస్తుతం ఇనాం భూములు పేరోతో ఎంట్రీ చేయడం వలన రైతులు, రుణాలు రాక, అప్పులు చేసుకొని, ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు. కూటమి ప్రభుత్యం వెంటనే ఇనాం భూములను తొలగించి, రైతుల పేర్లు ఎంట్రీ చేయాలనీ ప్రజా పరిరక్షణ సమితి అధ్యక్షులు కె. బలరాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని జిల్లాలో, మండల తాసిల్దార్ వారు, ఇనాం లేని భూములను, ఉన్నట్లు తంబు వేసి మార్చున్నారు. అవినీతికి అంతు లేకుండా తాసిల్దార్ కార్యలయం లో అవినీతి కంపులో కురుకపోయినది. కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలంలో తహసీల్దార్ ఆఫీసులపై ఏసీబీ దాడులు జరిపించి, రైతులను ఆదుకోవాలి అని ప్రజా పరిరక్షణ సమితి ద్వారా డిమాండ్ చేస్తున్నాం. వెంటనే రైతులను వేధించే మండల తహసీల్దార్ పై, ఏసీబీ దాడులు, తప్పు చేసిన అధికారులను సస్పెండ్ చేయాలి. నందికొట్కూరు తాలూకా మీడుతూర్ మండల కార్యాలయం,జలకనూరు గ్రామం లోని ప్రభుత్వ భూములకు పట్టాలు ఇస్తాం అని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు, వీటిపై విజిలెన్స్ ఏక్వయిరీ వేసి, వారి చర్యలు తీసుకోవాలి అని ప్రజా పరిరక్షణ సమితి ద్వారా ప్రభుత్వాన్ని కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యార్థి పోరాట సమితి అధ్యక్షులు కె రవికుమార్, ప్రజా పరిరక్షణ సమితి నాయకులు, చాపే కృష్ణ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# నవభారత నిర్మాణ సారధి డాక్టర్ బాబుజగజీవన్ రామ్



కర్నూలు : కర్నూలు నగరంలో ఆర్ ఎస్ రోడ్ ఐదు రోడ్ల కూడలి నందు డాక్టర్ బాబుజగజీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలలో కోడుమూరు అసెంబ్లీ యం యల్ ఎ బొగ్గులదస్తగిరి వేల్పులగోపాల్ మాట్లాడుతూ ఈభారత వానిలో ఎందరో జన్మిస్తున్నారు గతిస్తూన్నారు కాని కొందరు మాత్రమే కార్య సిద్ధికోసం జన్మించి ఆకార్యాన్ని పూర్తిచేసి బౌతికంగా ఈలోకానికి దూరమైన ప్రజల హృదయాలలో నిత్యము జీవించే వారినే కారణ జన్ములు అంటారు ఆకోవకు చెందిన మహానుభావుడే భరతమాత ముద్దుబిడ్డ నవ భారత నిర్మాణ సారధి డాక్టర్ బాబు జగజీవన రామ్ ఆది జాంబవ వంశంలో జాంబవ అంశతో జన్మించి సర్వజనులను సమాన దృష్టితో చూసిన బ్రహ్మజ్ఞాని పరిపాలనలో దిట్ట సుక్షత్రియ చక్రవర్తి బాబుజీ స్వాతంత్ర్య భారతదేశ మొదటి కార్మికశాఖ మంత్రిగా కార్మికుల కోసం ఎన్నో రకాల భద్రతా సౌకర్యాలు కల్పించి ఉద్యోగులను ప్రభుత్వ బిడ్డలుగా చూసుకున్న గొప్ప మానవతా మూర్తి బాబుజి తపాలాశాఖ మంత్రిగా అప్పటివరకు నలభై వేలు గా ఉన్న పోస్ట్ ఆఫీస్ లను రెండు లక్షల ఇరవై రెండు వేలకు పైగా పెంచి ప్రతి ఆఫీస్ లో పోస్ట్ మాస్టర్ తపాల ఉద్యోగి నియమించి ఉద్యోగికి సైకిల్ యూనిఫామ్ గొడుగు సౌకర్యం కలిపించిన మహనీయ మంత్రి బాబుజి విమానయానశాఖ మంత్రిగా పద్దెనిమిది ప్రైవేట్ విమాన సంస్థలను ఒక్క సంతకంతో ఎయిర్ ఇండియాగ జాతీయ కరణం చేసిన గొప్ప సామజిక సామ్యవాది బాబుజి రైల్వేశాఖ మంత్రిగా గిరిజనులను గిరికే పరిమితం కాకుండ అడవులలో దొరికే ఉత్పత్తులను రైల్ ప్రయాణికులకు అమ్ముకునే విధముగా వారికి ఉచిత పాస్ లు ఇచ్చి సభ్యసమాజంలో కలిసిపోయే విధముగా సహరించటం జరిగింది అదే విధముగా రైల్వే సంస్థలలో గిరిజనులకే క్యాంటిన్ ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వటం జరిగింది రిజర్వేషన్స్ చక్కగా అమలు కావాలంటే నియామక కమిటీలలో ఆయావర్గాల ప్రతినిధులు ఉండేలాగ చేసిన గొప్ప సామజిక విప్లవవాది బాబుజి వ్యవసాయశాఖ మంత్రిగా హరిత విప్లవానికి నాంది పలికిన పితామహుడు శాస్త్రవేత్తలతో మీపరిశోధన ఫలితాలు రైతులకు మార్గదర్శికంగా ఉండాలని నిర్దేశించిన గొప్ప పరిపాలన శాస్త్రవేత్త భారత దేశంలో కొన్ని ప్రాంతాలలోనే పంట పండేది అక్కడ రైతుల నుండి పంటను ప్రభుత్వమే సేకరించి గోదాములలో దాచిపెట్టి ఆహారం కోసం అలమటిస్తుండే ప్రాంతాలలో ప్రజా పంపిణి వ్యవస్థ ద్వార కుటుంబానికి సరిపడు ఆహార పదార్థాలను తక్కువ రేటుకు ప్రభుత్వమే పంపిణి చేసేవారు ఆ విధముగా ప్రజలను కరువు కాటకాల నుండి కాపాడిన అన్నదాత మన బాబుజి పునరావాస శాఖ మంత్రిగా రాజుల మాన్యలు రాజభరణాలు రద్దుచేయించి భూమి లేని నిరుపేదలకు భూములు పంచిపెట్టిన భూదాత మన బాబుజి ఆభూములకు వ్యవసాయ అవసరాలకు బ్యాంకులు రుణాలు ఇవ్వటానికి ముందుకు రాకపోతే బ్యాంకులను జాతీయం చేయించి రైతులకు రుణాలు ఇప్పించిన ధీరశాలి బాబుజి రక్షణ మంత్రిగా భారతదేశం ఎల్లవేళలా గొప్పగా చెప్పుకునే విజయం పాకిస్తాన్ తో యుద్ధం అంబెద్కర్ ను డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ చేసిన ఘనుడు బాబుజి ఈవిషయాన్ని అంబెద్కర్ చెప్పుకోక పోవటం ఏపాటి నైతికమో ఆయనకే వదిలేద్దాం దామోదర్ సంజీవయ్యను ముఖ్యమంత్రిని చేసిన మొనగాడు మన బాబుజి ఈవిషయాన్ని ఆయన సామాజిక వర్గం చెప్పకపోవటం ఏపాటి నైతికమో వాళ్ళకే వదిలేద్దాం కాకగా ప్రచారం చేసుకునే కె.వెంకటస్వామికి రాజకీయ బిక్ష పెట్టిన గొప్ప నేత మన బాబుజి కనీసం కాక కుమారులైన బాబుజి గురించి చెప్పకపోవటం వారి విగ్నితకే వదిలేద్దాం వర్గాల ప్రజల రక్షణ కవచముగా %ూతీవజవత్‌అశీఅ శీట ూౌతీశీఔ్‌ఱవం ూాష్‌% అందించిన మహా మేధావి డాక్టర్ బాబు జగజీవన్ రామ్ మరి ఆయా వర్గాల ప్రజలు బాబుజి ని గౌరవిస్తున్నార మతాలు మారితే రిజర్వేషన్స్ పొందలేరు కనుక జన్మతః ఈభారత దేశంలో పుట్టిన నాప్రజలు సనాతన ధర్మానికి వారసులు పిరికి వాళ్ళలాగ విదేశీ మతాలు ఆచరించవద్దు అని మార్గదర్శకం చేసిన గొప్ప గురువు మన గురుజీ ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు, సమసమాజ స్థాపనకు కృషి చేద్దాం

- జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య

కర్నూలు : డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు, సమసమాజ స్థాపనకు ప్రతి ఒక్కరం కృషి చేద్దామని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య తెలిపారు. శనివారం నగరంలోని 5 రోడ్డు జంక్షన్ వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి, ఎస్సీ , ఎస్టీ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వేదిక వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఎస్సీ , ఎస్టీ సంఘాల నాయకులతో కలిసి జాయింట్ కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యే, కోడుమూరు ఎమ్మెల్యే లు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గారి 118 వ జయంతిని పురస్కరించుకుని మనమందరం ఈరోజు నివాళు లర్పించామన్నారు... బాబు జగ్జీవన్ రామ్ గారు ఒక మహా నాయకుడు అని, స్వాతంత్ర సమరయోధుడు అని అన్నారు... ఆయన బీహార్ రాష్ట్రంలో అతి సాధారణ కుటుంబంలో జన్మించారని, పేదరికంలో కూడా ఉన్నత విద్యని అభ్యసించారన్నారు. నేటి విద్యార్థులు అందరూ కూడా బాబు జగ్జీవన్ రామ్ ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.. పేదరికం అనేది మనిషి వృద్ధిలోకి రావడానికి అడ్డంకి కాదు అని ఆయన మనందరికీ కూడా నిరూపించారన్నారు... వారు పేదరికానీ అధిగమించి బనారస్ హిందూ విశ్వవిద్యాలయం లో నుండి పట్టభద్రులు అయ్యారన్నారు.. అలాగే విద్యార్థి దశలోనే ఆయన సంఘంలో సమాజంలో ఉన్న అసమానతలు గ్రహించి, వాటికి ఎదురుగా ఆయన పోరాడటం అనేది స్ఫూర్తిదాయకం అన్నారు....మన కళ్ళ ముందర ఒక అన్యాయం జరుగుతుందంటే మౌనంగా ఉండకూడదు అనేది ఆయనకి ఎవరూ చెప్పలేదనీ, స్వతహాగా ఆయనకు వచ్చిన లక్షణమని, ఆ లక్షణం వల్లే

ఆయన ఒక మహా నాయకుడుగా ఎదగలిగారన్నారు... విద్యార్థి దశలోనే రెండు కుండల సిస్టంను వ్యతిరేకించి అందరూ ఒకటే సమాజంలో అసమానతలు అనేది ఉండకూడదని ఆయన గట్టిగా నమ్మారన్నారు..జీవితాంతం కూడా ఆయన సిద్ధాంతాల్ని అందరికీ అర్థమయ్యే విధంగా ఆయన జీవితాన్ని నడిపారన్నారు.. అందుకే ఆయన జీవితమే ఒక సందేశమని, మై లైఫ్ ఈజ్ మై మెసేజ్ అని మహాత్మా గాంధీ అన్నట్టు ఆయన వేరేగా ఏమి సందేశం ఇవ్వక్కర్లేదు, ఆయన జీవితమే ఒక సందేశంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో



నడిస్తే దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు... అసమానతలు అనేవి ఏవీ కూడా రానున్న కాలంలో ఉండకుండా ఒక మంచి సమాజాన్ని మన సాధించుకోగలుగుతామన్నారు...ఆయన అతి చిన్న వయసులోనే పార్లమెంటేరియన్ అయ్యారన్నారు.. తర్వాత సుదీర్ఘకాలం మినిస్ట్రీగా చేశారన్నారు.. ఉప ప్రధానిగా చేశారన్నారు.. దేశ రాజకీయాల్లో ఆయనకి ఒక చెదరని ముద్ర వేసుకున్నారన్నారు... అలాగే స్వాతంత్ర సమరయోధులుగా కూడా ఆయన చరిత్రలో నిలిచిపోయారన్నారు...రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆయన జీవిత చరిత్ర అందరికీ తెలియాలి ముఖ్యంగా విద్యార్థులకు తెలియాలన్న ఉద్దేశంతో మెమో ఇచ్చారన్నారు.. అందులో స్కూల్స్, హాస్టల్స్ విద్యార్థులందరూ కూడా ఆయన జీవిత చరిత్రను తెలుసుకోవాలనేది ఒక సూచనగా మనకందరికీ ఇవ్వడం జరిగిందన్నారు.. కాబట్టి ఈ సంవత్సరం బీ క్యాంప్ లో సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో కూడా ఒక కార్యక్రమం ఏర్పాటు చేసి అలాగే మిగిలిన హాస్టల్, స్కూల్స్ లో కూడా ఆయన జీవిత చరిత్రని ఒక పాఠంగా చెప్పాలి దాన్నుంచి స్ఫూర్తి పొంది రానున్న జనరేషన్స్ ఆయన అడుగుజాడల్లో నడిచి ఇంకా దేశం మరింత ముందుకు వెళ్లాలి అనేది ఒక సంకల్పంగా స్టేట్ గవర్నమెంట్ కూడా అన్ని స్కూల్స్ కాలేజెస్లో ఆయన జీవిత చరిత్ర అని అలాగే ఆయన జయంతిని కూడా నిర్వహించుకోవాలని సూచించడం జరిగిందన్నారు..

పాణ్యం ఎంఎల్ఏ మాట్లాడుతూ .బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంఘసంస్కర్త, గొప్ప రాజకీయ వ్యక్తి అణగారిన వర్గాల వారికి స్ఫూర్తి దాత నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికీ మంచి విద్యావంతుడై దేశానికి ఎంతో సేవ చేశాడన్నారు. అంతేకాకుండా ఆయన ఒక వర్గానికి ఒక కులానికి కాకుండా దేశ సంపదకి తోడ్పడిన వారని వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. బీహార్ రాష్ట్రంలో నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికీ కూడా అస్పృశ్యత నివారణ పై అతడు చేసిన ప్రసంగానికి ముగ్ధుడై ఆయనను మదన్ మోహన్ మాలవ్య గారు బనారస్ యూనివర్సిటీకి తీసుకొని వెళ్లి విద్యను అభ్యసించేలా చేయడం జరిగిందన్నారు.. విద్య ఉండడం వల్లనే ఆయన ఉన్నత స్థాయికి ఎదిగి మనకు స్ఫూర్తిదాయకంగా ఉండగలిగాడన్నారు.. అటువంటి మహానుభావుని అడుగుజాడల్లో మనం నడవవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆయన మన దేశ ఉప ప్రధానిగా నే కాకుండా ఎన్నో శాఖలలో కేంద్ర మంత్రి గా కూడా బాధ్యతలు నిర్వహించాలన్నారు.. అంతే కాకుండా 40 సంవత్సరాలు ఓటమి ఎరగని నాయకుడిగా ఉన్నారన్నారు.. ఒకప్పుడు ఆహార సంక్షోభం వచ్చిన సమయంలో ఆయనకు అదనపు శాఖను అప్పగించిన కూడా దానిని కూడా తీసుకొని సమర్థవంతంగా నిర్వర్తించాడన్నారు. కార్మికుల కొరకు ఎన్నో చట్టాలను తీసుకొని వచ్చిన మహనీయుడు అన్నారు.. ఇండో పాక్ యుద్ధం ఏర్పడినప్పుడు రక్షణ శాఖ మంత్రిగా ఉండి ఎంతో దక్షణగా వ్యవహరించాడన్నారు. వారి కుమార్తె మీరా కుమారి కూడ లోకసభ స్పీకర్ గా ఉండి ఎంతో ప్రతిభ గా నడిపించిన ఘనత కూడా ఆ కుటుంబానికే దక్కుతుందన్నారు... మన ప్రభుత్వం వచ్చిన తర్వాత అందరికీ అన్ని ఫలాలు అందాలనే ఉద్దేశంతోనే ఎన్నో కార్యక్రమాలు చేస్తుందన్నారు. రాబోయే కాలంలో కూడా అటువంటి మహానుభావులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ శ్రీ.బాబు జగ్జీవన్ రామ్ 1908 వ సంవత్సరము ఏప్రిల్ 5వ తేదీన బీహార్ రాష్ట్రంలోని చాంద్వాలో ఒక నిరుపేద కుటుంబంలో వసంతీదేవి, శోభి రామ్ దంపతులకు జన్మించాడని అన్నారు, దళితులను అంటరాని వారిగా చూస్తున్నారని అలా కాకుండా అందరితో సమానంగా చూడాలని పోరాడిన దళిత ముద్దుబిడ్డ అన్నారు.1937 వ సంవత్సరంలో చిన్న వయసులోనే బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారని అన్నారు.1946 లో కార్మిక శాఖ మంత్రి గా కూడా పనిచేశారన్నారు.. దళిత సంఘాలలో దళితుల కొరకు పోరాడిన డా.బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, ఇలాంటి వారిలో బాబు జగ్జీవన్ రామ్ కూడ ఒకరు అని అన్నారు. వీరు పార్లమెంటు సభ్యులుగా దాదాపు 50 సంవత్సరాలు కొనసాగారన్నారు. ఇందులో 30 సంవత్సరాలు కేంద్ర మంత్రిగా ఉన్నారు, దేశ ఉప ప్రధానిగా కూడా ఉన్నారని శాసనసభ్యులు ఆయనను కొనియాడారన్నారు..

కార్యక్రమంలో మాజీ మంత్రి మారెప్ప, మాజీ ఎంఎల్సి సుధాకర్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, సాంఘిక సంక్షేమ అంబటి సతీష్ పాల్గొన్నారు.

## నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్ కు అభినందనలు తెలిపిన పరిటాల శ్రీరామ్, పరిటాల సునీత, చిలకం మధుసూదన్ రెడ్డి.






ధర్మవరం. ధర్మవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ గా భాజపా సీనియర్ నాయకురాలు అంబటి అరుణశ్రీను, ఉపాధ్యక్షులుగా ముళ్ళగూరి అయ్యప్పతో పాటు 13 మంది సభ్యుల పేర్లను ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఈ సందర్భంగా అంబటి అరుణశ్రీ ముళ్ళ గురి అయ్యప్ప లు రాప్తాడు ఎమ్మెల్యేపరిటాల సునీత గృహములో పరిటాల సునితను, పరిటాల శ్రీరామ్ ను, అదేవిధంగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి వారి స్వగృహంలో కూడా ఇరువురు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్, చిలక మధుసూదన్ రెడ్డి లు అంబటి అరుణశ్రీకు ముళ్లగూరి అయ్యప్పకు, డైరెక్టర్లకు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. మీ నూతన కమిటీలో వ్యవసాయ మార్కెట్ మరింత అభివృద్ధి బాటలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, జాతీయ కౌన్సిల్ సభ్యులు

## భారత్‌పై బంగ్లా కుతంత్రం

బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్ చైనా పంచన చేరిపోవాలని తెగ ఉబలాటపడుతున్నారు. గత నెలలో బీజింగ్‌ను సందర్శించిన ఆయన విస్మయకర ప్రకటన చేశారు. భారత్‌లోని ఏడు ఈశాన్య రాష్ట్రాలకు అసలు సముద్ర తీరమే లేదని, అక్కడి నుంచి బంగ్లాదేశ్ మీదుగానే సముద్రానికి చేరాల్సి ఉంటుందని అసందర్భంగా వ్యాఖ్యానించారు. యూనస్ వైఖరిని మన రాజకీయ పార్టీలన్నీ ముక్తకంఠంతో ఖండించాయి. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్ చైనా పంచన చేరిపోవాలని తెగ ఉబలాటపడుతున్నారు. గత నెలలో బీజింగ్‌ను సందర్శించిన ఆయన విస్మయకర ప్రకటన చేశారు. భారత్‌లోని ఏడు ఈశాన్య రాష్ట్రాలకు అసలు సముద్ర తీరమే లేదని, అక్కడి నుంచి బంగ్లాదేశ్ మీదుగానే సముద్రానికి చేరాల్సి ఉంటుందని అసందర్భంగా వ్యాఖ్యానించారు. యూనస్ వైఖరిని మన రాజకీయ పార్టీలన్నీ ముక్తకంఠంతో ఖండించాయి. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా నిరుడు ఉద్యమకారుల ధాటికి దేశం విడిచి భారత్‌లో ఆశ్రయం పొందారు. ఆ తరవాత మహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వ సారథిగా పగ్గాలు చేపట్టారు. అప్పటి నుంచి భారత్-బంగ్లా సంబంధాలు వేగంగా క్షీణిస్తూ వచ్చాయి. హసీనా భారత్, చైనాలతో సమతౌల్య సంబంధాలను కొనసాగించారు. ఆమె ప్రభుత్వం చైనా నుంచి ఆర్థిక సాయం పొందుతూనే భారతదేశ భద్రతా ప్రయోజనాలకు భంగం కలగకుండా నడుచుకుంది. హసీనా హయాంలో భారత్-బంగ్లా మధ్య నాలుగు వేల కిలోమీటర్ల పొడవైన సరిహద్దు వెంబడి బందోబస్తు చక్కగా జరిగింది. ఉభయ దేశాల మధ్య రైలు, రోడ్డు, జలమార్గాల అనుసంధాన ప్రాజెక్టులు చేపట్టారు. చైనాతో దోస్తీ కోసం ఇండియాతో మైత్రిని పణంగా పెట్టబోమని హసీనా స్పష్టీకరించారు. తాను భారతదేశానికి నమ్మకస్తురాలైన నేస్తాన్నని నిరూపించుకున్నారు. దీనికి భిన్నంగా యూనస్ డ్రాగన్‌కు వత్తాసు పలుకుతున్నారు.

చైనా పట్టించుకుంటుందా?

యూనస్ తన చైనా పర్యటన సందర్భంగా భారతదేశ ఈశాన్య రాష్ట్రాల ప్రస్తావన తీసుకురావడం ఎందుకనే ప్రశ్న తలెత్తుతోంది. వాటికి సముద్ర తీరం లేదనడమే కాకుండా- ఇది చైనాకు మహదావకాశమని, బంగ్లాలో పెట్టుబడులు పెట్టి ఉత్పత్తి సాగించవచ్చని ఆయన అన్నారు. చైనా వస్తువులను బంగ్లా మీదుగా విదేశాలకు ఎగుమతి చేయవచ్చనీ, విదేశాల నుంచి దిగుమతయ్యే సరకులను చైనాకు తీసుకెళ్లవచ్చనీ యూనస్ చెప్పుకొచ్చారు. అంతేకాకుండా, తమ దేశంలో వైమానిక స్థావరాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా చైనాను ఆయన ఆహ్వానించినట్లు వార్తలు వచ్చాయి. యూనస్ ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాధినేతేమీ కాదు. బంగ్లాలో ఎన్నికలు జరిగి కొత్త ప్రభుత్వం ఏర్పడితే ఆయన దిగిపోవాల్సిందే. అలాంటి వ్యక్తి ప్రతిపాదనలను చైనా పెద్దగా పట్టించుకోవడం అనుమానమే. అదీకాకుండా ట్రంప్ అధ్యక్షుడైన తరవాత చైనాకు అమెరికా నుంచి ఒత్తిళ్లు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో, ఇండియాతో సంబంధాలను పటిష్ఠం చేసుకోవాలని డ్రాగన్ ఆరాటపడుతోంది. భారత్-చైనా దౌత్య సంబంధాలు చిగురించి 75 ఏళ్లు అయిన సందర్భంగా రాష్ట్రపతి ముర్ముకు పంపిన అభినందన సందేశంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ తన అభిమతాన్ని బలంగా వ్యక్తీకరించారు. డ్రాగన్(చైనా), ఏనుగు(భారత్)ల మధ్య టాంగో నృత్యం(ఇద్దరి నర్తనం) ద్వైపాక్షిక సంబంధాల వృద్ధికి, బహుళ ధ్రువ ప్రపంచ సాధనకు అవసరమని ఆయన ఉద్ఘాటించారు. ఇలాంటి సానుకూల వాతావరణాన్ని చెడగొట్టడానికీ, భారత్, చైనాల మధ్య విభేధాలు పెంచడానికి యూనస్ ప్రయత్నిస్తున్నారు. ఆయన వ్యవహారంపై భారత ప్రభుత్వం వ్యూహాత్మక మౌనం పాటిస్తోంది. యూనస్ చైనాతోపాటు పాకిస్థాన్‌నూ భారత్ పైకి ఉసిగొల్పాలని తాపత్రయపడుతున్నారు. హసీనా పాలనలో బంగ్లా, పాక్‌ల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేది. యూనస్ వచ్చిన తరవాత ఆ పరిస్థితి మారిపోయింది. ఏప్రిల్ 17న ఢాకాలో బంగ్లా-పాక్

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రాం దళిత సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



గోరంట్ల : అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవణ్ రామ్ అంటూ దళిత సంఘం పేర్కొన్నారు జగ్జీవణ్ రామ్ జయంతిని పురస్కరించుకుని దళిత ఎంఆర్పీఎస్ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఎస్సి సెల్ నాయకుడు ఎంఆర్పీఎస్ మాజీ .మండల అధ్యక్షుడు బూదిలి ఎట్టి లక్ష్మీపతి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ మాదిగ జాతి ముద్దుబిడ్డ అణగారిన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేసిన మహనీయులు భారత దేశ ఉప ప్రధాని స్వాతంత్ర సమరయోధుడు అయిన దళిత జాతి ఆణిముత్యం బాబు జగ్జీవన్ రామ్ 117 జయంతి సందర్భంగా గోరంట్ల పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన వివిధ దళిత సంఘాలు నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి ఉప ప్రధానిగా సేవలందించిన బాబు జగ్జీవన్ రావు మాదిగ జాతి కులంలో పుట్టడం మన అదృష్టమని మన కులంలో పుట్టినటువంటి వ్యక్తి దేశంలో ఎన్నో సేవలు అందించడంతో పాటు అనేక కీలక చట్టాల రూపకల్పనలో కీలక పాత్ర పోషించారని వారు కొనియాడారు అంతేకాకుండా ఈ దేశంలోని వెనుకబాటుతనానికి కారణమైనటువంటి ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేసి వాటి పరిష్కారం కొరకు తీవ్రమైన కృషి చేయడం జరిగిందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గోరంట్ల ఎమ్మార్పీఎస్ కన్వీనర్ పెద్దింటి రమేష్ బాబు మాజీ గోరంట్ల ఎమ్మార్పీస్ కన్వీనర్ బూదిలి లక్ష్మీపతి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నారాయణ కేఎన్ బాబు పూజారి ఓబుల్ కుమార్ ఈశ్వరప్ప విజయ్ కుమార్ రమణ కొంగల మునీంద్ర నరసింహప్ప బిజెపి నరసింహులు నర్సింమూర్తి తిప్పయ్య ఏజి ధనుంజయ తదితరులు పాల్గొన్నారు

## నేడు గోరంట్లలో మంత్రి సవితమ్మ పర్యటన



గోరంట్ల : రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ నేడు మండలంలో వివిధ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నిమ్మల శ్రీధర తెలిపారు శ్రీరామనవమి పండుగ సందర్భంగా గోరంట్ల మరవ ఆంజనేయ స్వామి దేవాలయం నిమ్మల శ్రీధర్ సారధ్యంలో నిర్వహిస్తున్న ఎద్దులు పోటీలు రాతి దూలాల్లు లాగే పందెం కార్యక్రమాన్ని మంత్రి సవితమ్మ చేతులమీదుగా ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు అనంతరం రాతి దులల్లు పందెంలో గెలుపొందిన వారికి నగదు బాహుబలి అందజేస్తామని నిమ్మల శ్రీధర్ తెలిపారు అనంతరం మధ్యాహ్నం 03:00 గంటలకు కరావుల పల్లి దగ్గర గల శివాంజనేయ స్వామి దేవాలయం వద్ద ఏటా శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించే ఎద్దుల బండి పోటీ కార్యక్రమంలో మంత్రి సవితమ్మ పాల్గొంటారు కనుక మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని టిడిపి బిజెపి జనసేన శ్రేణులకు నిమ్మల శ్రీధర్ విజ్ఞప్తి చేశారు

## సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్





పుట్టపర్తి, : చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి కనపరచాలని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పిలుపునిచ్చారు. పుట్టపర్తి మండలంలోని ఎనుములపల్లిలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర సంక్షేమ వసతి గృహాన్ని, జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. సంక్షేమ వసతి గృహాన్ని అంతా కలియదిరిగారు. వంటశాల, భోజనశాలలో పరిశుభ్రతను పరిశీలించారు. కోడిగుడ్లు, బియ్యం, కూరగాయలు, సరుకుల నాణ్యతను పరిశీలించారు. భోజనం రుచిగా, నాణ్యతతో అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందిస్తున్నారా అని అడిగారు. అనంతరం డార్మెటరీని పరిశీలించారు. నాణ్యతగా మరమత్తు పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. మురుగునీరు పోయి ఉండే విధంగా పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ వసతి గృహానికి 5 రోజుల్లోపు పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి, శివరంగప్రసాద్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ బాలాజీ, సంక్షేమ వసతి గృహ అధికారి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జమిలి నిర్వహిస్తే లక్షల కోట్ల రూపాయలు ఆదా అవుతాయన్న కేంద్ర మంత్రి

### జమిలిపై కొన్ని పార్టీలు అసత్య ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం

పార్లమెంటు, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే దేశ జీడీపీలో 1.5 శాతం వృద్ధి కనిపిస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి జమిలి ఎన్నికలు ఉంటాయన్న ప్రచారంపై ఆమె స్పందించారు. చెన్నైలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి జమిలి ఎన్నికలు నిర్వహించే ఆలోచన లేదని స్పష్టం చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో దాదాపు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేశారని, జమిలి ఎన్నికలు నిర్వహిస్తే ఈ మొత్తం ఆదా అవుతుందని నిర్మలా సీతారామన్ తెలిపారు. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే దేశ ఆర్థిక వ్యవస్థకు రూ. 4.5 లక్షల కోట్లు అందుతాయని అన్నారు. జమిలి ఎన్నికల వల్ల కలిగే ప్రయోజనానికి ఇది ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. కొన్ని పార్టీలు ఈ అంశంపై అసత్య ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. 2034 తర్వాతే జమిలి ఎన్నికలు ఉంటాయని, ప్రస్తుతం వాటికి పునాది మాత్రమే పడిందని నిర్మలా సీతారామన్ అన్నారు. జమిలి ఎన్నికలపై ఎన్నోసార్లు చర్చలు జరిగాయని గుర్తు చేశారు. నరేంద్ర మోదీ మాత్రమే ఈ అంశాన్ని తెరపైకి తీసుకురాలేదని, 1960 నుంచి ఈ అంశంపై చర్చ జరుగుతోందని స్పష్టం చేశారు. జమిలిని గుడ్డిగా వ్యతిరేకించేవారు, దాని ప్రయోజనాలు తెలుసుకొని మద్దతిస్తే దేశానికి మేలు జరుగుతుందని నిర్మలా అన్నారు. గతంలో దివంగత కరుణానిధి జమిలి ఎన్నికలకు మద్దతు ఇచ్చారని, ఆయన కుమారుడు స్టాలిన్ మాత్రం వ్యతిరేకిస్తున్నారని ఆమె విమర్శించారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ జిల్లా కలెక్టర్



పుట్టపర్తి : సమాజంలో సమానత్వం, అణగారిన వర్గాల శ్రేయస్సు కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు స్వర్గీయ శ్రీ బాబూ జగ్జీవన్ రామ్ జిల్లాలో సాంఘిక సంక్షేమ హాస్టల్లో మరమ్మతుల కోసం దాదాపు 5.61కోట్ల రూపాయల నిధులతో పనులు చేపడుతున్నాము సమాజంలో అభివృద్ధి చెందాలంటే విద్య దిక్సూచిగా పనిచేస్తుంది జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ గొప్ప నాయకులను నేటి తరం యువత స్మరించుకోవాలి జిల్లా ఎస్పీ వి రత్న సమాజంలో సమానత్వం, అణగారిన వర్గాల శ్రేయస్సు కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు స్వర్గీయ శ్రీ బాబూ జగ్జీవన్ రామ్ అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. శనివారం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోస్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవనరామ్ 118 జయంతి సందర్భంగా పుట్టపర్తి లోని సాయి ఆరామం నందు జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, ఎస్పీ వి రత్న, సర్పంచ్ పంచరత్నమ్మ, ఆర్టీవో సువర్ణ, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బి గంగాధర్, వివిధ కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

### స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవనరామ్

సుదీర్ఘ కాలం కేంద్ర మంత్రివర్గంలో వివిధ శాఖల్లో పని చేయడం



ఆయన దక్షతకు నిదర్శనం తెలిపారుకార్మిక, వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మక, ఆధునిక సంస్కరణలు తెచ్చారుదేశ ప్రగతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయం తెలిపారు.సమాజంలో అభివృద్ధి చెందాలంటే విద్య దిక్సూచిగా పనిచేస్తుంది తెలిపారు. ప్రతి ఒక్కరూ చదువుకొని ప్రభుత్వం కల్పించే ప్రోత్సాహాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. సూర్య ఘర్ పథకం అమలులోవ్యక్తిగతంగా సోలార్ రూఫ్ టాప్ సెటప్ ప్రోగ్రామ్ ప్రజల కోసం, గ్రామాల్లో 3 నుండి 5 ఎకరాల భూమిని, మండల స్థాయి 5 నుండి 10 ఎకరాల భూమిని, గుర్తించడానికి చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇటీవల అసంపూర్తిగా ఉన్న ఎస్సీ, ఎస్టీ గృహాలు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 50 వేల రూపాయలు ఎస్సీ ఎస్టీ ప్రజలకు ఒక ఇంటికి గృహ నిర్మాణాల పనుల కోసం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో సాంఘిక సంక్షేమ హాస్టల్ మరమ్మత్తుల కోసం ప్రభుత్వం 5.61 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.

### సమాజంలో అభివృద్ధి చెందాలంటే విద్య, చదువు దిక్సూచిగా పనిచేస్తుందని తెలిపారు

అనంతరం ఎస్పీ మాట్లాడుతూ గొప్ప సంఘసంస్కర్తలు, వారు చేసిన సేవలు ఎదుగుదల గొప్ప వ్యక్తుల గురించి స్మరించుకోవాలని తెలిపారు భారత స్వాతంత్ర రెండు విభాగాలుగా విభజించవచ్చునని తెలిపారు 1885-1905,1905-1947 స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవనరామ్ హతవాది యుగం చెందినవారు, కేంద్ర మంత్రివర్గంలో ఆయన చేసిన సేవలు ఏనలేనివని పేర్కొన్నారు. కార్మికులకు, అణగారిన వర్గాలకు, రైతులకు అనేక సంస్కరణలు చేపట్టిన మహనీయుడని తెలిపారు, అనంతరం ఉమ్మడి జిల్లా కార్పొరేషన్ డైరెక్టర్ మాట్లాడుతూ చిన్న వయసులోనే రాజకీయాల్లోకి వచ్చి సుదీర్ఘకాలం పాటు పార్లమెంట్లో వివిధ మంత్రిత్వ శాఖలో సేవలందించారన్నారు. జాతీయ భద్రత, ఆహార భద్రత నెలకొల్పడంలో ఆయన పాత్ర వెలకట్టలేని దన్నారు.పట్టుదల, ఆశయ సాధనకు నిలువెత్తు నిదర్శనం.. డా. బాబు జగ్జీవన్ రామ్ అని అభివర్ణించారు. విలువలతో కూడిన ఆయన జీవితం మన అందరికీ ఆదర్శనీయమని.. ఆయన అడుగు జాడల్లో నేటి యువత నడవాలని కోరారు. స్వాతంత్యం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం.. జిల్లా కలెక్టర్,అధికారులు,వివిధ సంఘాల నేతలతో కలసి డా.బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లాకు చెందిన పలువురు దళిత సంఘాల నేతలు.. బాబు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బుక్కపట్నం మహిళా యశోద, సామ కోటి ఆదినారాయణ, పైడిపల్లి నరసింహులు, డి ఆర్ డి ఏ పి డి నరసయ్య, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్ తదితరులు

# భారత్‌పై బంగ్లా కుతంత్రం



బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్ చైనా పంచన చేరిపోవాలని తెగ ఉబలాటపడుతున్నారు. గత నెలలో బీజింగ్‌ను సందర్శించిన ఆయన విస్మయకర ప్రకటన చేశారు. భారత్‌లోని ఏడు ఈశాన్య రాష్ట్రాలకు అసలు సముద్ర తీరమే లేదని, అక్కడి నుంచి బంగ్లాదేశ్ మీదుగానే సముద్రానికి చేరాల్సి ఉంటుందని అసందర్భంగా వ్యాఖ్యానించారు. యూనస్ వైఖరిని మన రాజకీయ పార్టీలన్నీ ముక్తకంఠంతో ఖండించాయి. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్ చైనా పంచన చేరిపోవాలని తెగ ఉబలాటపడుతున్నారు. గత నెలలో బీజింగ్‌ను సందర్శించిన ఆయన విస్మయకర ప్రకటన చేశారు. భారత్‌లోని ఏడు ఈశాన్య రాష్ట్రాలకు అసలు సముద్ర తీరమే లేదని, అక్కడి నుంచి బంగ్లాదేశ్ మీదుగానే సముద్రానికి చేరాల్సి ఉంటుందని అసందర్భంగా వ్యాఖ్యానించారు. యూనస్ వైఖరిని మన రాజకీయ పార్టీలన్నీ ముక్తకంఠంతో ఖండించాయి. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా నిరుడు ఉద్యమకారుల ధాటికి దేశం విడిచి భారత్‌లో ఆశ్రయం పొందారు. ఆ తరవాత మహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వ సారథిగా పగ్గాలు చేపట్టారు. అప్పటి నుంచి భారత్-బంగ్లా సంబంధాలు వేగంగా క్షీణిస్తూ వచ్చాయి. హసీనా భారత్, చైనాలతో సమతౌల్య సంబంధాలను కొనసాగించారు. ఆమె ప్రభుత్వం చైనా నుంచి ఆర్థిక సాయం పొందుతూనే భారతదేశ భద్రతా ప్రయోజనాలకు భంగం కలగకుండా నడుచుకుంది. హసీనా హయాంలో భారత్-బంగ్లా మధ్య నాలుగు వేల కిలోమీటర్ల పొడవైన సరిహద్దు వెంబడి బందోబస్తు చక్కగా జరిగింది. ఉభయ దేశాల మధ్య రైలు, రోడ్డు, జలమార్గాల అనుసంధాన ప్రాజెక్టులు చేపట్టారు. చైనాతో దోస్తీ కోసం ఇండియాతో మైత్రిని పణంగా పెట్టబోమని హసీనా స్పష్టీకరించారు. తాను భారతదేశానికి నమ్మకస్తురాలైన నేస్తాన్నని నిరూపించుకున్నారు. దీనికి భిన్నంగా యూనస్ డ్రాగన్‌కు వత్తాసు పలుకుతున్నారు.

### చైనా పట్టించుకుంటుందా?

యూనస్ తన చైనా పర్యటన సందర్భంగా భారతదేశ ఈశాన్య రాష్ట్రాల ప్రస్తావన తీసుకురావడం ఎందుకనే ప్రశ్న తలెత్తుతోంది. వాటికి సముద్ర తీరం లేదనడమే కాకుండా- ఇది చైనాకు మహదావకాశమని, బంగ్లాలో పెట్టుబడులు పెట్టి ఉత్పత్తి సాగించవచ్చని ఆయన అన్నారు. చైనా వస్తువులను బంగ్లా మీదుగా విదేశాలకు ఎగుమతి చేయవచ్చనీ, విదేశాల నుంచి దిగుమతయ్యే సరకులను చైనాకు తీసుకెళ్లవచ్చనీ యూనస్ చెప్పుకొచ్చారు. అంతేకాకుండా, తమ దేశంలో వైమానిక స్థావరాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా చైనాను ఆయన ఆహ్వానించినట్లు వార్తలు వచ్చాయి. యూనస్ ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాధినేతేమీ కాదు. బంగ్లాలో ఎన్నికలు జరిగి కొత్త ప్రభుత్వం ఏర్పడితే ఆయన దిగిపోవాల్సిందే. అలాంటి వ్యక్తి ప్రతిపాదనలను చైనా పెద్దగా పట్టించుకోవడం అనుమానమే. అదీకాకుండా ట్రంప్ అధ్యక్షుడైన తరవాత చైనాకు అమెరికా నుంచి ఒత్తిళ్లు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో, ఇండియాతో సంబంధాలను పటిష్ఠం చేసుకోవాలని డ్రాగన్ ఆరాటపడుతోంది. భారత్-చైనా దౌత్య సంబంధాలు చిగురించి 75 ఏళ్లు అయిన సందర్భంగా రాష్ట్రపతి ముర్ముకు పంపిన అభినందన సందేశంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ తన అభిమతాన్ని బలంగా వ్యక్తీకరించారు. డ్రాగన్(చైనా), ఏనుగు(భారత్)ల మధ్య టాంగో నృత్యం(ఇద్దరి నర్తనం) ద్వైపాక్షిక సంబంధాల వృద్ధికి, బహుళ ధ్రువ ప్రపంచ సాధనకు అవసరమని ఆయన ఉద్ఘాటించారు. ఇలాంటి సానుకూల వాతావరణాన్ని చెడగొట్టడానికీ, భారత్, చైనాల మధ్య విబేధాలు పెంచడానికి యూనస్ ప్రయత్నిస్తున్నారు. ఆయన వ్యవహారంపై భారత ప్రభుత్వం వ్యూహాత్మక మౌనం పాటిస్తోంది.

### ప్రత్యామ్నాయం ముఖ్యం

యూనస్ చైనాతోపాటు పాకిస్థాన్‌నూ భారత్ పైకి ఉసిగొల్పాలని తాపత్రయపడుతున్నారు. హసీనా పాలనలో బంగ్లా, పాక్‌ల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేది. యూనస్ వచ్చిన తరవాత ఆ పరిస్థితి మారిపోయింది. ఏప్రిల్ 17న ఢాకాలో బంగ్లా-పాక్ విదేశాంగ కార్యదర్శుల సమావేశం జరగనుంది. రెండు దేశాల మధ్య తక్కువ ఖర్చుతో విమాన ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడానికి 'ఫ్లై జిన్నా' అనే పాక్ సంస్థకు బంగ్లా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కాబట్టి, భవిష్యత్తులో ఎలాంటి అవాంతరం వచ్చినా ఎదుర్కోవడానికీ, ఈశాన్య భారతానికి మిగతా దేశంతో రవాణా అనుసంధానాన్ని పెంచడానికి కేంద్రం తక్షణమే చర్యలు తీసుకోవాలి. ఈశాన్యానికి రాకపోకలు కేవలం 20 కిలోమీటర్ల వెడల్పైన సిలిగురి కారిడార్ (చికెన్స్ నెక్) గుండా సాగుతున్నాయి. మయన్మార్, భూటాన్, బంగ్లాదేశ్‌లకు సైతం ఈ సన్నని దారి గుండానే వెళ్లి రావాలి. రేపు పొరుగుదేశాలతో యుద్ధం సంభవిస్తే మన సైనికులు, ట్యాంకులు, ఫిరంగులను ఈ ఇరుకు మార్గంలోనే పంపాల్సి ఉంటుంది. ప్రత్యర్థులు దాన్ని దిగ్బంధిస్తే ఈశాన్యంతో, మిగతా భారత భూభాగానికి లంకె తెగిపోతుంది. కాబట్టి, సిలిగురి కారిడార్ మీద ఆధారపడాల్సిన దుస్థితి నుంచి భారత్ బయటపడాలి. భారీ పెట్టుబడులు, సాంకేతికతను వాడి ప్రత్యామ్నాయ రవాణా మార్గాలను ఏర్పరచుకోవాలి.

## వైసిపి శవరాజకీయులు జగన్ పై మంత్రి సవిత ధ్వజం.




గోరంట్ల :రాష్ట్రంలో ఉనికి కోసం వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి శవరాజకీయలు చేస్తున్నారని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ జగన్ తీరుపై ధ్వజమెత్తారు జగన్ ముందు నువ్వు పరామర్శించాల్సిందీ నీ తల్లిని నీ చెల్లిని పరామర్శించండి అంటూ మంత్రి సవితమ్మ ఘాటుగా వ్యాఖ్యలు చేశారు రాష్ట్రంలో ప్రజల ఆదరణ లేక ఉనికి కోల్పోతున్న వైసిపి పార్టీని జగన్ గుర్తు చేయడానికే శవ రాజకీయాలు చేయడానికి జగన్ అనంత లు వస్తున్నట్లు .మంత్రి విమర్శించారు ఇప్పటికే రాష్ట్రంలో జగన్ చీటి చినిగిపోయిందని: మంత్రి సవిత ఎద్దేవాచేశారు రాష్ట్రంలో జగన్ పని అయిపోయిందని పార్టీ ఉనికి కోసమే శవ రాజకీయాలు చేస్తున్నారని పులివెందుల ఎమ్మెల్యే జగన్ పై ఫైర్ అయ్యారు మంత్రి సవిత . సోమందేపల్లి మండల కేంద్రంలోని చెరువు సమీపంలో హంద్రీ-నీవా కాలువ తెగిపోవడంతో కాలువ మరమ్మత్తు పనులు పర్యవేక్షణ పూర్తి అయిన సందర్భంగా శనివారం కాలువను పరిశీలించిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత .,రైతులకు ఇబ్బందులు కలగకుండా,వారి పంటలకు నీరు అందించండి అని నీటి పారుదల శాఖా అధికారులకు ఆదేశాలిచ్చారు,అనంతరం విలేకరులతో మంత్రి సవితమ్మ మాట్లాడుతు రాష్ట్రంలో వైసిపి హయంలోనే ఫ్యాక్షన్ రాజ్యం జరిగిందని,తన అక్కను ఇబ్బంది పెడుతుంటే అడ్డుకున్న ఓ చిన్నారిని పెట్రోల్ పోసి చంపిన ఘనత మీది కాదా,డాక్టర్ సుధాకర్ ని పిచ్చోడిని చేసింది మీరు కాదా,కారు డ్రైవర్ ను చంపి డోర్ డెలివరి చేసింది మీరు కాదా,మహిళళ పై మాన భంగాలు,హత్యలు చేసింది మీరు కాదా అంటు వైసిపి మీద నిప్పులు చెరిగారు,జగన్ అనంతకు పరామర్శ పేరుతో రావడం ఓ నాటకమని,జగన్ కు త్త శుద్ధి ఉంటే ముందు తన తల్లిని,చెల్లి షర్మిలను పరామర్శించాలని ,వైసిపి హయంలో హత్యలకు గురి అయిన వారి కుటుంబాలను పరామర్శించాలని, తమ మాన ప్రాణాలు కోల్పోయిన మహిళళ కుటుంబాలను ఓదార్చాలని,తన సొతం బాబాయి హత్యకు కారణమైన వారు ఎవరో తెలుసుకోవాలన్నారు,రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక రామ రాజ్యం వచ్చిందని,జగనాసురుడి కథ ముగిసిందన్నారు,జగన్ ఎన్ని జిమ్మిక్కులు చేసిన,ఎన్ని నాటకాలు ఆడిన వైసిపి పని ఐపోయిందని,ప్రజలు జగన్ చీటిని చింపేశారని మంత్రి సవితమ్మ అన్నారు ఈ కార్యక్రమంలో గోరంట్ల టిడిపి నాయకులు పచ్చా అశోక్ హరి వృషభ పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు



## యూఎస్ విద్యార్థి వీసా తిరస్కరణలు.. సగానికి పైగా తెలుగు రాష్ట్రాల నుంచే!

అమెరికా విద్యార్థి వీసాల తిరస్కరణలో తెలుగు రాష్ట్రాలే ముందు వరుసలో ఉన్నాయి. సగానికిపైగా అప్లికేషన్లు ఇక్కడివేనని తెలుస్తోంది. అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసించాలనేది చాలా మంది కల. భారత్ నుంచి, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల నుంచి అగ్రరాజ్యానికి వెళ్లే వారి సంఖ్య చాలా ఎక్కువ. అయితే, గత కొంతకాలంగా విద్యార్థి వీసాల సంఖ్యకు అమెరికా సర్కారు భారీగా కత్తెర వేస్తోంది. కొత్తగా వచ్చే దరఖాస్తులను భారీగా తిరస్కరిస్తోంది. ఇందులో ఏపీ, తెలంగాణకు చెందిన దరఖాస్తులే దాదాపు సగానికి పైగా ఉంటాయని హైదరాబాద్‌కు చెందిన ఓ కన్సల్టెన్సీ సంస్థ పేర్కొంది. గడిచిన రెండు దశాబ్దాల్లో ఈ స్థాయిలో వీసాల తిరస్కరణ ఎన్నడూ చూడలేదని పేర్కొంది. అక్కడి వర్సిటీల్లో అడ్మిషన్లు లభించినా.. వీసాలు తిరస్కరిస్తుండడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఎఫ్-1 వీసా అనేది నాన్-ఇమిగ్రెంట్ వీసా. ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు అమెరికాలో పూర్తి స్థాయిలో విద్యను అభ్యసించేందుకు ఈ వీసా అనుమతినిస్తుంది. సాధారణంగా అగ్రరాజ్యంలోని విద్యా సంస్థలు ఏటా రెండుసార్లు ప్రవేశాలను అనుమతిస్తాయి. ఆగస్టు- డిసెంబర్ సెమిస్టర్ సమయంలోనే మన విద్యార్థులు అధికంగా వెళ్తుంటారు. అయితే, గత ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 41 శాతం వీసా దరఖాస్తులను అమెరికా తిరస్కరించింది. తిరస్కరణకు గల కారణాలను మాత్రం వెల్లడించడం లేదని కన్సల్టెన్సీ సంస్థలు పేర్కొంటున్నాయి. వ్యక్తిగత వివరాలు, చదువు, అవసరమైన డాక్యుమెంట్లలో ఏ చిన్న పొరపాటు ఉన్నా వదలడం లేదని చెబుతున్నారు. గతంలో ముఖ్యమైన డాక్యుమెంట్లు సరిగా ఉంటే చిన్న చిన్న పొరపాట్లను చూసీ చూడనట్లు వదిలేసేవారని పేర్కొంటున్నారు.

### మావోయిస్టులు ఆయుధాలు వీడండి.. బస్తర్‌లో అమిత్ షా




అమెరికా విదేశాంగ శాఖ గణాంకాల ప్రకారం.. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఎఫ్-1 వీసాల కోసం 6.79 లక్షల దరఖాస్తులు రాగా.. ఇందులో 2.79 లక్షల (దాదాపు 41శాతం) దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు. అంతకుముందు 2022-23 ఆర్థిక సంవత్సరంలో 6.99 లక్షల దరఖాస్తుల్లో 2.53 లక్షల (36 శాతం) అప్లికేషన్లను నిరాకరించారు. అయితే, వీసా గడువు ముగిసినా చాలామంది విద్యార్థులు అమెరికాలోనే ఉండిపోవడం వంటి కారణాల రీత్యా భారత్ నుంచి వచ్చే కొత్త దరఖాస్తులను ఆమోదించడం లేదని నిపుణులు చెబుతున్నారు. మరోవైపు వీసాలు తిరస్కరణకు గురవ్వడంతో విదేశాల్లో చదువుకోవాలనుకునే విద్యార్థులు యూకే, జర్మనీ వంటి ఇతర దేశాల వైపు మొగ్గు చూపుతున్నారని కన్సల్టెన్సీ సంస్థల ప్రతినిధులు పేర్కొంటున్నారు.

## 340సి జాతీయ రహదారి

# నిర్మాణ పనులను పూర్తి చేస్తాం

### (జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా)



నంద్యాల : ఎన్‌హెచ్ఏఐ చేపడుతున్న 340-సి జాతీయ రహదారుల నిర్మాణంలో తలెత్తిన భూ సేకరణ, ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించి పెండింగ్ లో ఉన్న రహదారి నిర్మాణ పనులు పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం పాములపాడు మండలం రుద్రవరం, జూటూరు గ్రామాల మీదుగా వెళ్లే 340సి జాతీయ రహదారుల పనులలో తలెత్తిన అడ్డంకులపై జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ లతో కలిసి రహదారి నిర్మాణ పనులు పూర్తయ్యేందుకు అడ్డంకిగా ఉన్న స్ట్రక్చర్లను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి సంబంధిత అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలిసిన మీడియా విలేకరులతో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ కర్నూలు నుండి ఆత్మకూరు 340-సి జాతీయ రహదారి నిర్మాణ పనులు వచ్చిన అడ్డంకులను తొలగించి రహదారి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేస్తామన్నారు. పాములపాడు మండలం చెలిమెల్ల గ్రామ సమీపంలో రహదారి నిర్మాణ పనులకు అడ్డంకిగా ఉన్న 600 మీటర్ల పరిధిలో వున్న నిర్మాణాలు, ఇతర భూ సేకరణ సమస్యలను వెంటనే పరిష్కరించి రహదారి నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.



జాతీయ రహదారుల పనులు పూర్తయితే ప్రధానంగా ప్రయాణికులకు, ఎగుమతి దిగుమతులకు సంబంధించి మార్కెటింగ్ రవాణా ఏర్పడి జిల్లా అభివృద్ధికి దోహదం పడుతుందన్నారు. రెండవ విడతలో ప్రారంభమయ్యే ఆత్మకూరు నుండి దోర్నాల వరకు చేపట్టే రహదారి పనులకు స్టేక్ హోల్డర్లతో సమావేశం నిర్వహించి సంబంధిత డిపిఆర్ లను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందన్నారు. ప్రతిపాదనలు మంజూరు అయ్యేలోగా మొదటి విడత జాతీయ రహదారి నిర్మాణ పనులు పూర్తి కావాలన్నారు. రహదారి నిర్మాణ పనులకు వేగవంతంగా పూర్తి అయ్యేందుకు భూ యజమానులు సహకరించారని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

## రీ సర్వేకు భూములు కలిగిన రైతులందరూ సహకరించండి




వజ్రకరూరు మండలం : చాబాల బుధవారం తహశీల్దార్ నయాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూమి రీ సర్వే కార్యక్రమం కోసం గ్రామసభ నిర్వహించారు. మండల సర్వేయర్ మంజుల మాట్లాడుతూ.గ్రామంలో ఫేజ్ -2 కింద జరిగే రీ సర్వేకు భూములు కలిగిన రైతులందరూ సహకరించాలని కోరారు.భూములు కలిగిన రైతులందరికీ నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, నోటీసులు అందుకున్న వారు ఆయా తేదీలలో హాజరై తమ భూములను సర్వే అధికారులకు చూపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాపాల గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ ధర్మపురి సర్పంచ్ రెడ్డి డిప్యూటీ తహసిల్దారు కేశవరెడ్డి వీఆర్వో సురేంద్ర విలేజ్ సర్వే భాను ప్రసాద్, టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ కేదార్నాథ్ లింగమూర్తి గ్రామ పెద్దలు మరియు గ్రామ రైతులు ప్రజలు పాల్గొన్నారు


## జనసేన నాయకులు కోర్టుకు హాజరు




:వరదయ్యపాలెం మార్చి 2: జనసేన నాయకులు బుధవారం సత్యవేడు కోర్టు హాజరు 2023 జూలై 11న వైసీపీ నాయకులు, వాలంటీర్లు పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగనం చేయడంతో నిరసనగా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి తడ, శ్రీనివాసులు, ఆధ్వర్యంలో అదే రోజున పవన్ కళ్యాణ్ చిత్రపటానికి బస్టాండ్ ఆవరణలో పాలాభిషేకం చేయడం జరిగింది దీనితో వైసిపి నాయకులు జనసేన కార్యకర్తలపై కక్ష పూర్వకంగా ఎనిమిది మంది జనసేన కార్యకర్తలపై క్రిమినల్ కేసు నమో చేయడం జరిగింది ఈ కేసులో బుధవారం కోర్టుకు హాజరైన వారు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి తడ, శ్రీనివాసులు, శ్రీధర్, సాగర్, శేఖర్, జయకుమార్, జనార్ధన్, రాజేష్, యోగేష్, హాజరయ్యా,

## విద్యార్థులు స్వీయ రక్షణ సాధన అవసరం.





విడపనకల్లు మండలం : మాలాపురం గ్రామంలో కస్తూరి గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం స్వీయ రక్షణ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడానికి కరాటే మాస్టర్ బి.గోపాల్ విద్యార్థులకు శ్రియ రక్షణ పద్ధతుల గురించి నేర్పించారు ఈ శిక్షణా సమయంలో బలమైన ఆత్మవిశ్వాసాన్ని ఎలా పెంపొందించుకోవాలి వంటి అంశాలపై అవగాహన కల్పించారు అలాగే విద్యార్థులకు ప్రాక్టికల్ ట్రైనింగ్ కొన్ని నేర్పించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి. తులసి పాఠశాల పిటి రుద్రమ్మ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు





## జాతీయ రైతు సదస్సును జయప్రదం చేయండి

కృష్ణగిరి మండలం : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 4వ తేదీన కర్నూల్ లో జరుగు జాతీయ రైతు సదస్సును జయప్రదం చేయండి అని క్రిష్ణగిరి మండలం ఎస్ హెచ్ ఎర్రగుడి గ్రామంలో రైతు సంఘం నాయకుడు పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ భారతదేశ జై కిసాన్ జై జీవన్ జీవన విధానంతో భారతదేశంలో ప్రధాన వనరులైన వ్యవసాయం మీద ఆధారపడి నోటికి 65% మంది జీవనం చేస్తున్నారు ఈ దేశానికి రక్షణ దళమైన జవాన్ దేశ సుభిక్షంగా కంటి నిండా నిద్ర పోతున్నామంటే జవాన్లు రాత్రి పగలు దేశ బార్డర్లో రక్షణ కవచంగా నిలబడి కాపాడుతున్నారు అదేవిధంగా ఈ దేశానికి ఆహార అన్న వస్త్రాలు అందించే రైతులు ఈ దేశ సంపదకు పిల్లర్స్ లాంటివారు పూర్వం తాత తాతలు వారి నుండి వ్యవసాయమే వృత్తిగా ఒకరి

# ప్రజలు నమ్మి ఓట్లు వేశారు... వారి సమస్యలపై దృష్టి పెట్టండి.

-పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది.

-అధికారంలో ఉన్నప్పుడు మనపై ఇంకా ఎక్కువ బాధ్యత ఉంటుంది.

-పార్టీ శ్రేణులకు పరిటాల శ్రీరామ్ దిశా నిర్దేశం.

-ధర్మవరంలో ప్రజా దర్బార్ కార్యకర్తలు ప్రజల సమస్యల పరిష్కార వేదిక.

-రూ.7.68 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన పరిటాల శ్రీరామ్.





ధర్మవరం : ప్రజలు మా కంటే ఎక్కువగా స్థానిక నాయకులైన మిమ్మల్ని నమ్మి ఓట్లు వేశారని.. వారి సమస్యలు తీర్చే బాధ్యత కూడా మనపై ఉంటుందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. ధర్మవరం టిడిపి కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్-కార్యకర్తలు, ప్రజల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ కాలనీలకు చెందిన ప్రజలు కార్యకర్తలు తమ ప్రాంతాల్లో ఉన్న సమస్యల గురించి శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. వీటన్నింటినీ కచ్చితంగా పరిష్కరించే విధంగా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ...... అధికారంలోకి వచ్చి 9నెలలు గడిచిందని... ఇక నుంచి మనం క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికంటే అధికారంలో ఉన్నప్పుడే మనపై బాధ్యత ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రజలు మీపై నమ్మకంతో ఓట్లు వేశారని... ఏదైనా సమస్య వస్తే పరిష్కరిస్తారనే నమ్మకం వారికి ఉంటుందని... ఆ



నమ్మకాన్ని వమ్ము చేయకుండా మనం పని చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు. పార్టీలో పదవులు ఇతర పనులు జరగడం లేదన్న ఆవేదన కొంతమందికి ఉందన్నారు. అయితే అధికార పార్టీలో ఉన్నప్పుడు మనకు కొన్ని పరిమితులు ఉంటాయని కార్యకర్తలు వాటిని అర్థం చేసుకోవాలన్నారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, ఇంకా నాలుగేళ్ల సమయం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. నియోజకవర్గంలో ఎక్కువమందికి పదవులు వస్తే... అది ప్రజలకు మంచి చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. ఇకనుంచి ప్రతి ఒక్కరు తమ వార్డు, గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లాలన్నారు. వారి సమస్యలను సచివాలయ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడాలని పరిటాల శ్రీరామ్ దిశా నిర్దేశం చేశారు.

### 12 మందికి రూ.7.68 సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన శ్రీరామ్:-

ధర్మవరం నియోజకవర్గంలో వివిధ కారణాలతో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న 12మందికి 7లక్షల 68వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ధర్మవరం పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు ఈ చెక్కులను అందించగా.. వారు శ్రీరామ్ తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ముదిగబ్బ మండలంలో ముగ్గురికి, ధర్మవరం పట్టణంలోని 5మందికి, ధర్మవరం మండలంలోని నలుగురికి ఈ సాయం అందింది. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ..... ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల ఆరోగ్యం విషయంలో ఖర్చులు

# రామగిరి మండలంలో ఇప్పటివరకు ఫ్యాక్షన్ హత్యలు లేవు



అనుకోకుండా జరిగిన సంఘటనను ఫ్యాక్షన్ గా చిత్రీకరిస్తున్నారు

తోపుదుర్తిపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం

అనంతపురంలో ప్రజా దర్బార్-కార్యకర్తలు, ప్రజల సమస్యల పరిష్కార వేదిక

ప్రజా సమస్యల పరిష్కారంలో నాయకులు చొరవ చూపాలి

అధ్యక్షుడు అంజనప్ప నుంచి సభ్యత్వ కార్డును స్వీకరించిన ఎమ్మెల్యే సునీత






రాప్తాడు : రామగిరి మండలంలో ఇప్పటివరకు ఎక్కడా ఫ్యాక్షన్ హత్యలు జరగలేదని.. కానీ అనుకోకుండా జరిగిన ఒక సంఘటనను ఫ్యాక్షన్ హత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారంటూ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో ఇవాళ ప్రజా దర్బార్-కార్యకర్తలు, ప్రజల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 40 అర్జీలు రాగా వాటి పరిష్కారానికి చొరవ తీసుకోవాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. ఇందులో ముఖ్యంగా భూ సమస్యలు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, ఉద్యోగుల సమస్యలు, ఫించన్లు, రోడ్డు సౌకర్యం, మన్నీల ఎస్సీ కాలనీలో త్రాగునీటి కోసం బోరు వంటి అంశాల గురించి అర్జీలు వచ్చాయి. వీటన్నింటినీ త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సునీత హామీ ఇచ్చారు. గ్రామంలో నాయకులు ప్రజా సమస్యలకు పరిష్కారం చూపడంలో చొరవ తీసుకోవాలన్నారు. మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే కచ్చితంగా వాటిని పరిష్కరిస్తామన్నారు. ప్రజల ఇబ్బందులను ఎప్పటికప్పుడు అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే విధంగా చూడాలన్నారు. అలాగే కుటుంబ సాధికార సారధిలో ప్రతి ఒక్కరు ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో 83 వేలకు పైగా సభ్యత్వాలు నమోదు చేసి.. జిల్లాలో రెండవ స్థానంలో నిలిచినట్టు చెప్పారు. ఇప్పటికే 73 వేల సభ్యత్వాల కార్డులు వచ్చాయని.. వాటిని శ్రీరామనవమి లోపుగా అందరికీ అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు అంజనప్ప నుంచి ఎమ్మెల్యే సునీత సభ్యత్వం కార్డును తీసుకున్నారు. ఇప్పటివరకు ఎనిమిది మంది మరణించగా వారికి ఇన్సూరెన్స్ వచ్చిందని తెలియజేశారు. త్వరలో కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు వస్తాయని... గత వైసిపి ప్రభుత్వం తొలగించిన వాటిని పునరుద్ధరిస్తామని ఆమె స్పష్టం చేశారు. మరోవైపు ఎనిమిది మంది ఎంపీటీసీలు ఉండి కూడా ఎంపీపీ గెలుచుకోలేని దద్దమ్మ ప్రకాష్ రెడ్డి అంటూ ఎమ్మెల్యే సునీత ఫైర్ అయ్యారు. మీ పార్టీ వారు మీ వైపు ఉంటే ఎందుకు వారిని క్యాంపులకు తరలించారో చెప్పాలన్నారు. రాప్తాడు నియోజకవర్గం వైసీపీలోకి మరో నేత వచ్చాడు అన్న కంగారుతో జగన్ రెడ్డి దృష్టిలో పడాలనే ఉద్దేశంతో లేనిపోని రచ్చ చేస్తున్నాడంటూ ప్రకాష్ రెడ్డిపై మండిపడ్డారు. మాకు ఎంపీపీ గెలవాలన్న ఉద్దేశం ఉండి ఉంటే నువ్వు ఆపలేవన్నారు. ఎన్నికల సమయంలోనే తమను పోటీ చేయవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని.. లేని పక్షంలో 6మండలాల్లో ఎంపీపీలు మా పార్టీ వారే ఉండేవారని సునీత స్పష్టం చేశారు. పాపిరెడ్డిపల్లిలో జరిగిన సంఘటన అనుకోకుండా జరిగిందని.. అయితే అది ఫ్యాక్షన్ హత్యగా చిత్రీకరిస్తున్నారని మండిపడ్డారు. అసలు రామగిరి మండలంలో ఫ్రాక్షన్ అన్నదే లేదన్నారు. లింగమయ్య ఇంటి పేరును మార్చి కురుబ లింగమయ్య అంటూ కులాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు మాపై ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించారని.. వారి సమస్యల పరిష్కారంలో తాము బిజీగా ఉన్నామన్నారు. మేము అనుకుంటే నియోజకవర్గంలోనే

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు జిజిహెచ్ ద్వారా అందించాలి

వైద్యులందరూ నిర్ణీత సమయంలో తమ విధులకు హాజరుకావాలి.

జి జి హెచ్ లో రోగులకుపెట్టే భోజన నాణ్యతను స్వయంగా తిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురం,

: జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు అనంతపురం జీఎంసి మరియు జిజిహెచ్ వైద్యులందరూ నిర్ణీత సమయంలో తమ విధులకు హాజరుకావాలని మరియు పనివేళల్లో అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మరియు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అన్ని విభాగాల అధిపతులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వైద్యులందరూ తమవృత్తి ధర్మాన్ని విస్మరించరాదన్నారు.అంతేకాక జీఎంసి మరియు జిజిహెచ్ వైద్యులందరూ నిర్ణీత సమయంలో తమ విధులకు హాజరుకావాలని మరియు పనివేళల్లో అందుబాటులో ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని అన్నారు. వైద్య కళాశాల ప్రిన్సిపాల్ అకడమిక్ యాక్టివిటీకి పూర్తి బాధ్యత వహిస్తారన్నారు.రోగి సంరక్షణకు సంబంధించి మొత్తం బాధ్యతలను సూపరింటెండెంట్ నిర్వహిస్తారన్నారు. హెచ్ఓడి లందరూ తమ సహకారాన్ని అడ్మినిస్ట్రేటర్‌కు అందించే విధంగా సమన్వయంతో పనిచేయాలని అందరూ కలిసి ఒక టీం వర్క్ గా ప్రజల కోసం కోసంపనిచేయాలన్నారు. జిఎంసి, జిజిహెచ్ మరియు ఎస్ ఎస్ హెచ్ యొక్క అన్ని హెచ్ఓడిలు తమ తమ విభాగాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి పరిచేందుకు కృషి చేయాలన్నారు. జిఎంసి,ప్రిన్సిపల్ మంజూరైన అన్ని పీజీ సీట్లు మరియు సీనియర్ రెసిడెన్స్ పోస్టులను భర్తీ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హెచ్ ఓడిలందరూ తమ డిపార్ట్మెంట్ అభివృద్ధి కోసం వారికి కావాల్సిన పరికరాలు, సిబ్బంది తదితర వివరాలను త్వరితగతిన అడ్మినిస్ట్రేటర్ అధికారికి అందజేయాలన్నారు. జిజిహెచ్ నందు ప్రతి విభాగంలో సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, వాటికి సంబంధించిన నివేదికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. వైద్య శాఖలో ఉన్నటువంటి ప్రతి విభాగంలో ఖాళీగా ఉన్న పోస్టులను గుర్తించి వాటిని భర్తీ చేయుటకు కావలసిన నివేదికలను తయారు చేయాలన్నారు.ప్రజలకు సేవలు అందించడంలోఎంతో ముఖ్యమైన స్థానం జిజిహెచ్ కు ఉన్నదని , గౌరవ ఆరోగ్య శాఖ మంత్రివర్యులు ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారని, ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని ఇంకా చొరవ తీసుకొని పనిచేయాల్సి ఉంటుందన్నారు.వైద్య శాఖలోని వివిధ విభాగాలలోని శాఖధిపతులతో సమన్వయం చేసుకొని జిజిహెచ్ అభివృద్ధికి కృషి చేసిఅనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు.అభివృద్ధిలో భాగంగా వివిధ రకాల సమస్యలు, అడ్డంకులుఎదురైనా వాటిని అధిగమించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.అధికారులు తామువనిచేస్తున్న సమయంలో ఆసుపత్రుల్లోఎలాంటి మార్పులు తీసుకురావాలి, ఎలాంటి పరికరాలు తేవాలి అని ఒక నిర్ణయానికి వచ్చి వివిధ మార్పులను చేపట్టాలని తద్వారా ప్రజలకు వివిధ రకాల సేవలు అందుబాటులు తెచ్చే విధంగా ప్రయత్నం చేయాలని, మంచి నాయకత్వ లక్షణాలతో అందర్నీ సమన్వయం చేసుకొని లక్ష్యాలు చేరుకునే దిశగా అడుగులు వేయాలన్నారు. వివిధ విభాగాలలో ఉన్నటువంటి హెచ్ఓడి లను గౌరవించి వారి సలహాలు,సూచనలు తెలుసుకుని వాటిని కార్యాచరణలో పెట్టే విధంగా చూడాలని మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్, జి జి హెచ్ సూపరింటెండెంట్, అడ్మినిస్ట్రేటివ్ అధికారులకు తెలిపారు.సమావేశానికి ముందుగా జిల్లా కలెక్టర్ జిజిహెచ్ లో రోగులకు పెడుతున్న ఆహారాన్ని స్వయంగా తిని పరిశీలించారు.అలాగే జననీ శిశు సురక్ష కార్యక్రమం ద్వారా అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి, భోజనం తయారీ కాంట్రాక్టర్ వీరికి అందిస్తున్న భోజనం కు సంబంధించిన బియ్యం, కూరగాయలు ఎక్కడినుంచి తెస్తున్నారని, రోగులు భోజనం చేసిన తర్వాత వారిఅభిప్రాయాలను తెలుసుకుంటున్నారా, ప్రతిరోజు భోజన నాణ్యతను పరిశీలిస్తున్నారా, తదితర వివరాలను డైటీషియన్ రాజేశ్వరిని అడిగి తెలుసుకున్నారు.బియ్యం కాంట్రాక్టర్ స్వయంగా పండిస్తున్నారని, కూరగాయలు మార్కెట్ నుండి తీసుకొని వస్తున్నారని,ప్రతి వార్డు నందు డైట్ ఒపీనియన్ చార్ట్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. కాంట్రాక్టర్ ఎన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నారని అడిగారు. జూన్ తో రెండు సంవత్సరాలు పూర్తి అవుతుందని వారి కాంట్రాక్ట్ ముగుస్తుందని అధికారులు తెలిపారు.మద్దికేర మండలం కు చెందిన రామాంజనేయులును భోజనంచేశారా.. ఏ విధంగా ఉంది, మీకు వంట చేయడం వచ్చా, మీ ఇంట్లో వండిన భోజనం బాగుందా లేక ఇక్కడ పెట్టుకున్నా భోజనం బాగుందా అని అడిగారు. ఇక్కడే భోజనం బాగుందని చెప్పారు.ఎన్ని రోజుల నుండి ఉన్నారని అడగగా నాలుగు రోజులుగా ఉన్నావని ఏ వంట నచ్చిందని అడిగారు. అటువంటిదేమీ లేదని అన్ని బాగున్నాయని తెలిపారు. మీరు ఉన్న వార్డులో వెళదాం అని ఎం ఎం వార్డ్ లోని వారి కుమారుడైన వెంకటేష్ నుకలిసి ఎలా ఉందని మందులు ఇక్కడ ఇచ్చారా బయట తెచ్చుకున్నారా అని అడిగారు. ఆసుపత్రిలోనే ఇచ్చారని బాగా చూస్తున్నారని సమాధానం ఇచ్చారు. ఎం ఎం వార్డులోని మౌలిక సదుపాయాలను, మరుగుదొడ్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపరిండెంట్ వెంకటేశ్వరరావు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ మాణిక్యాలరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మల్లికార్జున రెడ్డి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మరియు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అన్ని

# పాఠశాలల పునర్వ్యవస్థీకరణ హేతుబద్ధంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురం, : పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ విద్యార్థుల తల్లిదండ్రుల అభీష్టం మేరకు హేతుబద్ధంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డిఈఓ, సమగ్ర శిక్ష ఏపిసి, కళ్యాణదుర్గం నియోజకవర్గం మండల విద్యాశాఖ అధికారులతో పాఠశాలల పునర్వ్యవస్థీకరణపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీల ఆమోదంతో పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలన్నారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ, హెడ్మాస్టర్లు, గ్రామస్తులతో మాట్లాడి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా పాఠశాలల పునర్వ్యవస్థీకరణకు తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. ఎక్కడ కూడా ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా ఈ ప్రక్రియను పూర్తి చేయరాదని, విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తిని, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సశాస్త్రీయంగా ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా పూర్తి అవగాహనతో, అప్రమత్తతతో ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గానికి సంబంధించి ఐదు మండలాల పరిధిలో 16 సమస్యలు ఉండగా, వాటిని జాగ్రత్తగా పరిష్కరించాలన్నారు. జిల్లాలోని పలు చోట్ల పలువురు ప్రిన్సిపల్స్, వార్డెన్ల ప్రవర్తన బాగుండడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మహిళలు, పిల్లల పట్ల ప్రవర్తన సరిగా లేకపోతే చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో ఎక్కడ ఎలాంటి సమస్య రాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కేజీబీవీలలో నెలకు ఒకసారి బాలికల మెడికల్ హెల్త్ చెకప్ చేయాలని, ఇందుకోసం ఎస్ఓపి తయారు చేయాలన్నారు.ఈ సమీక్షలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు, సమగ్ర శిక్ష ఏపీసి శైలజ, పీఎంయు మెంబర్లు నాగరాజు, మదన్మోహన్, గురు మునికృష్ణ, కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని మండలాల ఎంఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com